ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నిజామాబాద్ fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 96 పేజీలు: 10+4 వెల: 6.50

నేను కూడా స్కూలులో బెత్తం దెబ్బలు తిన్నా: సిజెఐ 5లో

నిద్రపోయిన స్టేషన్ మాస్టర్.. నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్



ఆదివారం నాగర్‌కర్నూలు సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ



ఆదివారం నాగర్‌కర్నూల్ సభకు భారీగా హాజరయిన ప్రజలు

# రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

రాజ్యాంగాన్ని నలిపేస్తున్న మోడీ ప్రభుత్వం


ఓ 22 కుటుంబాలకు 16 లక్షల కోట్ల రుణమాఫీ చేసిన మోడీ

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి జనజాతర సభలో రాహుల్ గాంధీ

కాంగ్రెస్ సర్కార్‌ను పడగొట్టాలని విపక్షాల కుట్ర: సిఎం రేవంత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఇటిక్యాల, మే 5 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాణంలో డా.బిఆర్ అంబేద్కర్, నెహ్రూ, గాంధీ పాత్ర ఉందని, అలాంటి రాజ్యాంగాన్ని నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. శనివారం సాయంత్రం జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనజాతర సభకు కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ నరేంద్రమోడీ దేశంలోనే 22 కుటుంబాలకు అండగా ఉండి 16 లక్షలకోట్ల >>2

పేదకుటుంబాలకు యేటా లక్ష సాయం: నిర్మల్‌లో రాహుల్ 8లో



ఆదివారం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగసభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన సభకు హాజరైన జనం

# రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్

నాపై కేసు బుక్ చేశారు.. కానీ రేవంత్‌లా ఏడవడం లేదు

ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లను బిజెపి కాపాడుతుంది

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే5:** కమలం పార్టీ అధికారంలోకి మళ్లీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందనే ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ సర్క్యులేట్ చేసిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు,., ఈ ఫేక్ వీడియోను సిఎం రేవంత్‌రెడ్డి కూడా ఫార్వర్డ్ చేశారంటూ షా తప్పుబట్టారు. ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్‌షా పాల్గొని మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మోడీ సర్కార్ రిజర్వేషన్లను తొలగిస్తుందని, నేను మాట్లాడినట్లు కాంగ్రెస్ ఫేక్ వీడియో సృష్టించారని పేర్కొన్నారు. షేక్ వీడియోలను >>2

రేవంత్ చేసేది ఫేక్ ప్రచారం: కాగజ్‌నగర్‌లో అమిత్‌షా 8లో

## 4న బిజెపి ప్రభంజనం కనిపిస్తుంది

సిఎం హోదాలో ఉండి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న రేవంత్: మీడియాతో కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త:** నా కంఠంలో ప్రాణం ఉండగా రిజర్వేషన్‌లు తీసే ప్రసక్తి లేదని ప్రధాని నరే ంద్రమోదీ ప్రకటించినా ఇంకా దుష్ప్రచారం చేస్తారా ? రాజకీయాల్లో ఉంటే బాధ్యతతో ఉండాలని, ఎ.రేవంత్‌రెడ్డి ముఖ్య మంత్రి హోదాలో ఉండి కూడా నోటికొచ్చి నట్లు మాట్లాడతారా? అని కేంద్ర పర్యా >>2



ఆదివారం జగిత్యాల రోడ్‌షోలో మాట్లాడుతున్న మాజీ సిఎం కెసిఆర్

## నా గుండెనిండా తెలంగాణ

పదేళ్లు కేంద్రంలో బిజెపి దుర్మార్గ పాలన

ప్రధాని మోడీది గ్యాస్ పురాణం

జగిత్యాల కార్నర్ మీటింగ్‌లో మాజీ సిఎం కెసిఆర్

**జగిత్యాల బ్యూరో,మే 5, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ మాట్లాడే మాటలు గ్యాస్ పురాణమని, కేంద్రంలో పదేళ్లు బిజెపి దుర్మార్గపు పాలన చేసిందని తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నిజాంబాద్ టిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా మాజీ సిఎం కెసిఆర్ జగిత్యాలలో రోడ్డుషో నిర్వహించి పాత బస్టాండ్‌లో ప్రసంగించారు. కరీంనగర్ నుండి బస్సు యాత్రలో >>2

## ముసిరిన వాన మబ్బులు

నడి వేసవిలో కురిసిన వర్షం

పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే5:** సూర్యుడి భగభగల నుంచి ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్ న్యూస్. వాతావరణం మారింది. తెలంగాణలో శనివారం వరకు ఎండలు మండిపోగా, ఆదివారం కాస్త చినుకులు కురిశాయి. ద్రోణి ప్రభావంతో ఈనెల 7న ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ సంస్థ పేర్కొంది. ఎపిలో ఇప్పటికే పలు చోట్ల వర్షాలు పడుతున్నాయి. సోమవారం కూడా పలు చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే సమయంలో తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు,మెరుపులతో పాటు ఈదురుగాలులతో >>2





ఆదివారం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బిజెపి సభలో అమిత్‌షా, కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటల తదితరులు

# రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్

>> సర్క్యూలేట్ చేస్తే ఢిల్లీ పోలీసులు రాకుండా ఎలా ఉంటారంటూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి అదే గతి పడుతుందని ఆయన వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డి నాపై కేసు బుక్ చేశారు, రేవంత్‌లా నేను ఏడవను, హైకోర్టుకు వెళ్లి కొట్లేయిస్తానని వ్యాఖ్యలు చేశారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేసే ప్రసక్తే లేదంటూ అమిత్‌షా స్పష్టం చేశారు. ప్రజలారా మీరే చెప్పండి, రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న ముస్లిం రిజర్వేషన్లను ఉంచాలా? తొలగించాలా? తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కొమ్ముకాస్తోందన్నారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్ రద్దు చేసి ఒబిసి,ఎస్సీ,ఎస్టీలకు కల్పిస్తామన్నారు. ఖర్గే, రాహుల్ ఓటు బ్యాంక్, ఓవైసీ ఓటు బ్యాంకు ఒకటే అంటూ అమిత్‌షా విమర్శించారు. దేశ వ్యాప్తంగా నక్సలిజాన్ని అంతం చేస్తామన్నారు. చత్తీస్‌గఢ్‌లో కొద్ది ప్రాంతం మినహా అంతటా తుద ముట్టించామని అమిత్‌షా పేర్కొన్నారు. మన్మోహన్ సమయంలో ముస్లింల ఓట్ల కోసం ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఎఐఎం అంటే అసదుద్దీన్ ఒవైసీ, బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలేనని వ్యాఖ్యానించారు. ముస్లిం ఓట్ల కోసం రామనవమి యాత్ర చేయలేదని దుయ్యబట్టారు. ఆర్టికల్ 370ని రద్దు చేయకూడదని రాహుల్‌గాంధీ లోక్‌సభలో అడ్డుకున్నారన్న అమిత్‌షా.... మోడీ కృషితో ఇప్పుడు కశ్మీర్‌లో భారత జెండా సగర్వంగా ఎగురుతోందని గుర్తు చేశారు.పాకిస్తాన్ ఇంట్లోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రైక్ ద్వారా తీవ్రవాదులను మట్టు బెట్టామని పేర్కొన్నారు. పండుగలను కూడా సైనికుల మధ్య జరుపుకునే మోడీ ఓవైపు, సెలవుల కోసం బ్యాంకాక్ టూర్లు వేసే రాహుల్ బాబా మరోవైపు ఉన్నారని, ఎవరు కావాలో ప్రజలే తేల్చుకోవాలని సూచించారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పాలని కాంగ్రెస్ నాయ కులకు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఆర్ (రాహుల్,రేవంత్) టాక్స్ విధిస్తుందని అమిత్‌షా ఆరోపించారు. రాష్ట్రం నుంచి కోట్ల రూపాయల టాక్స్‌లు వసూలు చేసి ఢిల్లీకిపంపుతున్నారని వ్యాఖ్యానించారు.

**నిజామాబాద్ ప్రజలకు కేంద్ర మంత్రి అమిత్‌షా బంపర్ ఆఫర్**

నిజామాబాద్ ప్రజలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా బంపర్ ఆఫర్ ఇచ్చారు. ధర్మపురి అర్వింద్‌ను రెండోసారి ఎంపీగా గెలిపించాలని ఓటర్లను కోరుతూ నిజామాబాద్‌లోనే పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం పెడతామని,. బీడీ కార్మికులకు ఆసుపత్రి కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం నిజామాబాద్‌లో అమిత్‌షా ప్రచారం చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని మూయించిందే కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. అర్వింద్‌ను ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్‌లో చక్కెర పరిశ్రమలను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంలా మార్చుకుందని, రాహుల్,రేవంత్‌రెడ్డి పేరుతో ఆర్ఆర్ టాక్స్ వసూల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అంటే రాహుల్ బాబా పార్టీ అని ఎద్దేవా చేశారు.ఓటు బ్యాంక్ రాజకీయాలకు భయపడి రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి సోనియగాంధీ,రాహుల్‌గాంధీ రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

>> రుణమాఫీ చేశారని అలాగే అంబాని ఇతర ధనవంతులు ఉన్నారని కాని దేశంలోని రైతులకు రుణమాఫీ చేయడం లేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసి ఉన్నత చదువులు చదువుకున్న వారికి ఉద్యోగాలు కల్పిస్తామని, మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల సహాయాన్ని బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తామని కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. ఇప్పుడు జరిగే ఎన్నికలు ఇండియా కూటమికి ఎన్డీఏ కూటమికి జరిగే ఎన్నికలని దేశంలో అన్ని వర్గాల వారికి రాజ్యాంగం వల్లే న్యాయం జరుగుతుందని భారతదేశం స్వాతంత్రం తరువాత ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఉపాధి ఉద్యోగాలు రాజ్యాంగం వల్లే లభిస్తున్నాయన్నారు. ఇటువంటి రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం నిలిపివేసి రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసినప్పుడు లక్షలాది మంది నిరుద్యోగులు తాము ఎంతో కష్టపడి చదివిన నరేంద్రమోడీ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని తన దృష్టికి తేవడం జరిగిందన్నారు.వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వివరించారు. దేశంలో దారిద్ర రేఖకు దిగువ ఉన్న కుటుంబాలను గుర్తించి జాతీయ జనగణన ద్వారా వారి అర్హతల ఆధారంగా పేద కుటుంబాల మహిళల పేరుతో ప్రతినెల రూ. 8500 చొప్పున సంవత్సరానికి లక్ష రూపాయలను బ్యాంకు అకౌంట్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రపంచంలో ఏ ప్రభుత్వాలు అమలు చేయలేదని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల మధ్య మతాల చిచ్చు పెడుతుందని ఇలాంటి పరిస్థితులను అధిగమించి దేశ ప్రజల మనసులు గెలిచేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాహుల్‌గాంధీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 9లోగా రైతులకు రైతుభరోసా నిధులు విడుదల చేస్తామని ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటికే ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేశామని కెసిఆర్ హరీష్‌రావు గ్యారంటీ పథకాలపై అవాస్తవాలు చెబుతున్నారని కెసిఆర్ చీర కట్టుకుని హైదరాబాద్ నుండి బస్సులో వచ్చి జోగులాంబ అమ్మవారిని దర్శించుకుంటే గ్యారంటీ పథకం అమలు అవుతుందా లేదా తెలుస్తుందని అలాగే హరీష్‌రావు రైతు రుణమాఫీపై మాట్లాడుతున్నారని ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీని మాఫీ చేస్తామని సవాల్ విసిరారు. కారు రిపేరులో ఉన్నదని ఆ కారును తూకానికి అమ్ముకోవాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇచ్చి ఎంపిలను గెలిపించాలని డిసెంబర్‌లో సెమి ఫైనల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడించామని పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ఫైనల్లో మోడీని ఓడించబోతున్నట్లు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా, బయ్యారం ఉక్కు కర్మాగారం ప్రధానిని అడిగితే ఏవి ఇయ్యకుండా గాడిదగుడ్డు ఇచ్చారని విమర్శించారు. తాను పాలమూరు జిల్లా బిడ్డగా ప్రజలు నాకు ముఖ్యమంత్రిగా జోగులాంబలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుండి ఎంపి అభ్యర్థులను లక్షల మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆబ్కారీ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి, కార్యదర్శి రోహిత్‌చౌదరి, రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు ఎస్సీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ పాల్గొన్నారు.



ఆదివారం నిర్మల్‌లో జరిగిన సభలో రాహుల్ ఆశీర్వాదం అందుకుంటున్న ఆదిలాబాద్ లోక్‌సభ అభ్యర్థి ఆత్రం సుగుణ

# ఎపి డిజిపిపై ఇసి కొరడా

**అమరావతి,మే 5 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ బాస్ కె.వి. రాజేంద్ర నాథరెడ్డి మీద కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది.ఎన్నికల విధులను ఆయన సక్ర మంగా నిర్వ హించడం లేదని,ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఎన్ని కల సంఘం తీవ్రంగా పరిగణించి డి.జి.పి రాజేంద్రనాథ్‌రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని రాష్ట్ర ఎన్నికలసంఘం కమిషనర్ ముకేష్‌కుమార్ మీనా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డిలను ఆదేశించింది. ఆయనను వెంటనే రిలీవ్ చేసి బాధ్యతలు ఆయన కింది అధికారికి అప్పగించాల ఆదేశించింది.అలాగే కొత్తడిజిపి ఎంపిక కోసి సోమవారం ఉదయం 11 గంటల కల్లా అర్హత గల ముగ్గురు అధికారుల జాబితా పంపాలని కేంద్రఎన్నికల సంఘం ఆదేశించింది. తొలి నుంచి వివాదాస్పదుడిగా పేరు తెచ్చుకున్న డిజిపి కె.వి. రాజేంద్రనాథ్‌రెడ్డి నియామకం కూడా వివాదాస్పదమే.ఆయన కన్నా సీనియర్లు 11 మంది వున్నా, కేవలం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా వాసి కావడంతో ఆయనను 11 మందిని పక్కన పెట్టి ఇన్‌ఛార్జి డిజిపిగా నియమించి కొనసాగిస్తున్నారు, ఆయన నిర్ణయాలన్నీ ఏకపక్షంగా వుంటున్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నా పట్టించుకోలేదు.

# కనిపిస్తుంది

>>టక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఎమర్జెన్సీలో రాజ్యాంగాన్ని మార్చింది ఎవరు?, పత్రికా స్వేచ్ఛను హరించేదెవరు ?, రిజర్వేషన్‌లపై మాకు సామాజిక స్పృహ లేదా?, పేదరికం నుంచి అన్ని వర్గాలు బయటకు వచ్చేవరకు రిజర్వేషన్లు ఉండాల్సిందేని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లు తీస్తామన్న దుష్ప్రచారాన్ని చూసి ఆందరూ నవ్వుకుంటున్నారని, 9.5 కోట్ల ఇస్తే గాడిద గుడ్డు అంటారా ? అని ఆ పార్టీలను ప్రజలు అసహ్యించు కుంటున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎక్కువగా సీట్లు గెలుచుకుంటుందని అర్థమై పార్టీలో తన అస్తిత్వానికి ఎక్కడ నష్టం జరుగుతుందోనని సిఎం ఆత్మరక్షణ ధోరణిలో మాట్లాడుతున్నారని ఆయన చెప్పారు. టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ దెసెక్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఒక్క సీటు గెలిచినా, ఓడినా దేశానికి వచ్చే లాభం ఏమిలేదని, తమ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో అవినీతి, అహంకార, నియంతృత్వ బిఆర్ఎస్ పార్టీతో కలిసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన మాకు లేదని ఆ పార్టీ అంతర్గత కలహాలతో కూలిపోతే ఆది మాకు సంబంధం లేదన్నారు. వచ్చే నాలుగున్నర సంవత్సరాల వరకు వేచి చూస్తాం అప్పటి వరకు తమ పార్టీ బలాని పెంచుకుని అధికారంలోకి వస్తుందని జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను యూటి చేసే ఆలోచన ప్రస్తుతానికి లేదన్నారు. దేశం కోసం, తెలంగాణ కోసం బిజెపిలో చేరాలని వివిధ పార్టీల నాయకులను కోరుతున్నారని, చేతి వృత్తుల వారు, కుల వృత్తుల వారు బిజెపిలోకి రావాలని, బిఆర్ఎస్ గద్దె దిగెందుకు పది సంవత్సరాలు పడితే కాంగ్రెస్ గద్దె దిగెంద్కుఉ 5 ఏళ్ళు చాలా ఎక్కువన్నారు. పార్టీలో చిన్న, చిన్న అసంతృప్తులు సహజమని, మా పార్టీలో అందరు కలిసి పనిచేస్తున్నారని చెప్పారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:05/05/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 858978
2nd Prize Rs.7000/- 45717
3rd Prize Rs.3500/-
00057 07386 10113 13395 22768
27360 38680 52514 54199 65851
4th Prize Rs.200/-
0128 0621 1078 1438 1684 2056 4155
5592 6488 8323
5th Prize Rs.100/-
2069 2853 2860 3607 3818 6337 6552
8389 8664 9429
6th Prize Rs.50/-
0054 1648 2757 3829 5195 6682 8512
0115 1874 2802 3911 5421 6701 8525
0253 1971 2936 3980 5504 6710 8610
0510 2031 2971 4018 5608 6858 9226
0761 2041 3042 4091 5724 7128 9233
0843 2132 3107 4124 5816 7201 9288
0881 2272 3155 4188 5855 7473 9421
0889 2290 3187 4282 5934 7573 9741
1033 2335 3218 4327 6078 7822 9766
1053 2348 3290 4385 6135 7836 9899
1385 2404 3397 4471 6244 7891
1424 2540 3471 4619 6489 8274
1434 2563 3550 4946 6498 8308
1548 2568 3599 4990 6534 8417
1602 2661 3627 5154 6654 8472

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 332242
2nd Prize Rs.7000/- 65790
3rd Prize Rs.3500/-
08565 12249 14561 18059 37602
60662 73690 75004 80025 94062
4th Prize Rs.200/-
0039 0244 0455 0477 2103 2252 2576
3307 6263 9134
5th Prize Rs.100/-
0230 1793 2648 3227 3949 4189 4927
7067 7893 8243
6th Prize Rs.50/-
0198 2048 3607 4796 5990 7100 8436
0235 2095 3766 4914 6259 7229 8455
0260 2279 3806 4972 6286 7276 8940
0289 2400 3999 5062 6365 7299 8943
0365 2594 4064 5134 6383 7333 9136
0649 2622 4108 5506 6385 7355 9322
0779 2761 4178 5535 6430 7452 9657
0842 2810 4250 5644 6464 7467 9695
0870 2828 4343 5714 6479 7499 9736
0974 2867 4355 5718 6547 7520 9956
0985 3009 4385 5734 6602 7635
1023 3075 4437 5778 6668 7651
1439 3101 4525 5871 6717 7656
1711 3127 4571 5941 6803 7684
1737 3519 4774 5987 6855 8025

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:05/05/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 191568
2nd Prize Rs.7000/- 94076
3rd Prize Rs.3500/-
09567 45949 57759 58891 60862
65155 79450 83240 88835 89779
4th Prize Rs.200/-
3052 4391 4503 4770 5867 6493 6784
7179 8962 9600
5th Prize Rs.100/-
1750 2717 2809 2923 3768 3885 7175
8292 8807 9623
6th Prize Rs.50/-
0185 2071 3291 5472 6974 8002 9322
0320 2249 3620 5626 7067 8201 9367
0370 2268 3669 5748 7195 8246 9426
0515 2437 3814 5767 7222 8248 9460
0651 2511 3821 5779 7480 8374 9498
0717 2545 3939 5847 7643 8513 9744
0977 2558 4003 5852 7656 8612 9750
1191 2597 4038 5946 7668 8651 9758
1230 2601 4488 5965 7728 8777 9805
1351 2666 4560 6115 7801 8805 9875
1605 2963 4679 6147 7827 8919
1607 3036 4686 6161 7864 9016
1864 3121 5069 6164 7912 9147
1955 3157 5126 6173 7941 9197
1982 3263 5335 6192 7947 9318

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 283729
2nd Prize Rs.7000/- 69304
3rd Prize Rs.3500/-
07654 18961 37455 39598 42603
69526 77106 81042 96413 97297
4th Prize Rs.200/-
0710 1465 3289 3469 4120 5675 6321
6781 7996 8307
5th Prize Rs.100/-
0965 3884 4438 5147 5554 6905 7066
8584 8731 8837
6th Prize Rs.50/-
0026 1450 2801 4110 6567 8361 9201
0081 1531 2906 4690 6876 8378 9221
0178 1605 2952 4756 6901 8460 9275
0221 1723 3222 5015 6995 8466 9321
0344 1833 3257 5035 7025 8488 9419
0460 1916 3262 5099 7125 8489 9651
0467 1974 3274 5419 7246 8565 9757
0505 1985 3361 5695 7281 8607 9758
0579 2417 3362 6241 7343 8727 9848
0619 2437 3419 6249 7390 8756 9924
0894 2502 3553 6288 7497 8781
1062 2611 3652 6318 7532 8784
1350 2614 3678 6328 7872 8918
1430 2638 3718 6352 8268 9055
1446 2701 3774 6436 8352 9131

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:05/05/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 527637
2nd Prize Rs.7000/- 48354
3rd Prize Rs.3500/-
02711 23451 32474 42175 56109
65517 80002 84407 87343 98585
4th Prize Rs.200/-
1004 1005 1007 1647 2068 2579 4587
4877 5774 9940
5th Prize Rs.100/-
0233 0719 1373 1782 1934 6174 6656
6939 7382 8120
6th Prize Rs.50/-
0074 1308 3213 4910 6323 7512 9253
0246 1314 3301 5145 6405 7771 9320
0387 1515 3375 5184 6530 7925 9333
0390 1653 3535 5206 6628 8134 9363
0453 1762 3815 5249 6903 8168 9440
0600 1831 3877 5312 6933 8303 9721
0614 1852 3954 5331 7054 8386 9831
0673 1864 4036 5471 7074 8424 9849
0706 2058 4251 5665 7113 8616 9941
0767 2177 4305 5940 7140 8675 9980
0787 2214 4408 5950 7195 8732
0910 2568 4434 6142 7287 9021
0945 2669 4464 6147 7347 9055
0946 2945 4687 6201 7451 9106
1242 3190 4818 6226 7476 9126

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 719319
2nd Prize Rs.7000/- 93870
3rd Prize Rs.3500/-
00489 09286 20583 24577 26002
40779 42717 46340 65155 75437
4th Prize Rs.200/-
0832 1557 2077 2111 4214 6394 6864
6950 7804 8276
5th Prize Rs.100/-
0216 0604 1232 4534 4679 5346 5886
6916 9362 9845
6th Prize Rs.50/-
0141 1572 3478 4444 6311 7572 9156
0177 1702 3527 4489 6427 7743 9243
0232 1767 3563 4576 6455 7785 9291
0375 2013 3739 4781 6545 7988 9317
0424 2114 3809 4836 6660 7999 9587
0611 2410 3828 4924 6677 8071 9683
0632 2528 3841 4959 6784 8117 9762
0672 2645 3849 5109 6825 8222 9851
0714 2780 3875 5135 6848 8225 9873
0811 2971 3926 5138 6860 8406 9989
1051 3059 4027 5264 6891 8709
1099 3105 4180 5309 6910 8746
1428 3149 4228 5725 7036 8934
1503 3410 4347 5820 7290 8964
1519 3472 4379 5852 7408 8970

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:05/05/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 155544
2nd Prize Rs.7000/- 41851
3rd Prize Rs.3500/-
00799 02974 08372 09024 09591
11517 68314 68527 83508 90610
4th Prize Rs.200/-
0814 2456 4106 5953 7198 7254 7944
8717 9052 9299
5th Prize Rs.100/-
0373 1130 2705 4176 5457 7015 7409
8531 8975 9697
6th Prize Rs.50/-
0035 1639 3046 4733 6312 6976 9141
0260 1853 3227 4838 6344 7152 9218
0296 2008 3386 4966 6379 7305 9264
0428 2166 3388 5012 6586 7563 9316
0512 2192 3428 5045 6615 7610 9339
0806 2243 3474 5126 6666 7682 9348
1004 2255 3677 5243 6686 7792 9686
1107 2366 4113 5271 6709 8156 9784
1171 2444 4159 5398 6715 8345 9917
1174 2538 4198 5463 6749 8582 9936
1224 2695 4244 5519 6775 8620
1267 2906 4468 6041 6819 8657
1288 2920 4476 6059 6828 8849
1291 2932 4607 6226 6934 8856
1489 2949 4646 6264 6956 8878

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 468917
2nd Prize Rs.7000/- 09259
3rd Prize Rs.3500/-
09735 13786 30299 53493 54951
55860 59235 63498 76660 88320
4th Prize Rs.200/-
0628 1146 1415 5570 5597 6844 7659
8248 9479 9594
5th Prize Rs.100/-
1190 1853 1973 4275 4604 5462 5527
5661 5841 7791
6th Prize Rs.50/-
0005 2050 3903 5288 6703 7974 9013
0047 2253 3930 5372 6769 8120 9044
0456 2314 4103 5450 6883 8253 9123
0548 2424 4150 5496 6948 8341 9162
0892 2530 4272 5631 6971 8451 9182
0932 2669 4307 5634 7019 8472 9227
0970 2965 4562 5837 7173 8602 9392
1047 2986 4638 5949 7219 8625 9444
1117 3017 4773 6106 7271 8678 9818
1322 3082 4848 6248 7319 8731 9964
1442 3150 4883 6279 7447 8771
1464 3166 4885 6416 7580 8803
1712 3373 5010 6459 7829 8830
1840 3602 5141 6624 7906 8906
1881 3854 5149 6646 7924 8967

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:05/05/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 977853
2nd Prize Rs.7000/- 31572
3rd Prize Rs.3500/-
14565 17636 27720 44059 64642
69236 88920 90553 91753 94425
4th Prize Rs.200/-
0091 0272 0480 0881 1456 1846 1859
2573 8727 8860
5th Prize Rs.100/-
0983 1367 1644 2148 2880 3305 3765
4652 7595 8143
6th Prize Rs.50/-
0000 1085 3169 4345 5837 7473 8596
0009 1276 3336 4595 5845 7487 8639
0026 1321 3524 4657 6086 7536 8732
0066 1375 3791 4743 6113 7592 8758
0102 1552 3833 4749 6143 7664 9127
0278 1821 3878 4793 6215 7808 9177
0303 1843 4005 4809 6385 7834 9519
0321 1998 4017 4871 6620 7876 9597
0333 2032 4025 4928 6987 8100 9628
0454 2033 4028 5066 7014 8324 9951
0606 2246 4084 5208 7018 8331
0629 2270 4148 5685 7027 8402
0676 2665 4166 5785 7080 8507
0751 2836 4171 5788 7412 8577
0969 2948 4241 5798 7424 8587

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 653792
2nd Prize Rs.7000/- 98758
3rd Prize Rs.3500/-
01885 06739 19369 20432 28950
40056 62838 63991 71133 71613
4th Prize Rs.200/-
0479 1536 2206 3447 4989 6648 6868
8136 8152 9544
5th Prize Rs.100/-
0193 1616 3563 3582 3805 4353 7683
8183 9418 9626
6th Prize Rs.50/-
0014 0930 1820 2836 4936 6737 8709
0024 0972 1905 2948 5318 6762 8850
0058 1052 1982 3077 5357 6899 9208
0119 1168 2159 3203 5417 6950 9239
0214 1247 2174 3500 5493 7224 9467
0242 1257 2182 3626 5506 7377 9476
0403 1373 2212 4002 5523 7420 9578
0486 1435 2273 4101 5541 7484 9757
0493 1469 2358 4213 5923 7608 9881
0570 1485 2633 4307 5949 7611 9915
0609 1522 2695 4524 6126 7791
0681 1637 2713 4634 6209 8118
0725 1685 2723 4772 6410 8171
0752 1695 2750 4794 6417 8291
0797 1748 2826 4864 6721 8680

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:05/05/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 281176
2nd Prize Rs.7000/- 47109
3rd Prize Rs.3500/-
14398 24242 33756 46289 54602
63489 76280 88723 91345 99233
4th Prize Rs.200/-
1554 2193 2922 3345 4050 4421 4764
5082 7157 7338
5th Prize Rs.100/-
2179 2763 5101 5930 6878 6885 7348
7367 8899 9886
6th Prize Rs.50/-
0011 1131 2738 4173 5619 7557 8781
0020 1194 2746 4174 5943 7939 8906
0136 1214 2994 4195 5989 8020 8945
0187 1245 3017 4221 6334 8136 9429
0272 1252 3032 4257 6374 8240 9432
0302 1478 3231 4369 6394 8339 9461
0508 1537 3319 4503 6745 8351 9556
0536 1725 3415 4896 6837 8369 9563
0703 1955 3507 5179 6851 8458 9803
0711 2188 3541 5247 6908 8500 9838
0772 2511 3555 5268 7132 8527
0825 2607 3599 5400 7213 8575
0984 2670 3790 5439 7366 8613
1099 2702 3818 5477 7522 8629
1100 2728 3934 5494 7552 8638

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 523134
2nd Prize Rs.7000/- 35631
3rd Prize Rs.3500/-
14563 24546 37590 42125 53756
63491 79513 84569 91307 94476
4th Prize Rs.200/-
2668 2746 2943 4849 7068 7159 7505
7675 9067 9851
5th Prize Rs.100/-
1468 1977 2519 3117 3664 3960 5943
6362 8484 9133
6th Prize Rs.50/-
0026 1945 3046 4545 5649 7481 9176
0074 2035 3081 4553 5667 7703 9222
0202 2096 3084 4643 5836 7865 9350
0250 2186 3139 4698 6429 7950 9395
0340 2239 3201 4709 6437 7959 9593
0591 2253 3249 4723 6448 8076 9611
0773 2267 3416 4891 6497 8115 9696
0908 2310 3525 4919 6639 8425 9808
1061 2462 3560 4953 6674 8430 9905
1212 2595 3601 4981 6698 8615 9951
1273 2637 3877 5078 6889 8621
1274 2781 3981 5091 6933 8926
1337 2819 4045 5135 6956 8955
1358 2896 4108 5205 7229 8982
1572 2979 4127 5269 7388 9158

# ముసిరిన వాన మబ్బులు

>> వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ అయింది. అయితే కొన్ని జిల్లాల్లో వడగాలులు కూడా వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ చెప్పింది. సోమవారం నుంచి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ,మహబూబాబాద్,వరంగల్,హన్మకొండ,భూపాలపల్లి,ములుగు,యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి సహా పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. 7వ తేదీ నుంచి ఏపీలో శ్రీకాకుళం.విజయనగరం,పార్వతీపురం మన్యం. విశాఖపట్నం, అనకాపల్లి, పల్నాడు,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. అదివారం 30 మండలాలో తీవ్ర వడగాలులు,247 మండలాలో వడగాలులు వీచినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

నిన్నమొన్నటి దాకా ఎండలు ఎడతెరిపి లేకుండా దంచికొట్టాయి. ఆదివారం ఒక్కసారిగా తెలంగాణలో వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులు,ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు బీభత్సం సృష్టించాయి. జనగామలోని రఘునాథపల్లి మండలం కోడూరులో పిడుగుపడి దాసరి అజయ్ అనే 23 ఏళ్ల యువకుడు చనిపోయారు. అక్కడే ఉన్న యువకుడి తల్లి రేణుక తృటితో తప్పించుకుంది. పిడుగుపాటులో అజయ్‌తో సహా రెండు గేదెలు కూడా చనిపోయాయి. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం కేంద్రంలో వడగళ్ల పడుతోంది.ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఒడగూడెంలో పిడుగు పాటుకు బాస బుల్లోడు(46)అనే రైతు మృతి చెందాడు. అక్కడక్కడ పశువులు కూడా మృత్యువాత పడ్డాయి. నల్లగొండ జిల్లాలోని చిట్యాల్‌లోని శాంతినగర్‌లో పిడుగు పడి కొబ్బరి చెట్టు కాలిపోయింది. ఈదురుగాలులకు చెట్లు కూలిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేసముద్రంలో ఉరుములతో కూడిన వర్షం వల్ల కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పోసిన మొక్కజొన్న,వరి రాశులు తడిసిపోయాయి. ధాన్యం రాశుల్లోకి వర్షం నీరు చేరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట నష్టపోయిన తమని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. సూర్యాపేట, ఖమ్మం,నాగర్‌కర్నూల్,కొత్తగూడెం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డాయి.

# గుండెనిండా తెలంగాణ

>> భాగంగా జగిత్యాల కొత్త బస్టాండ్‌కు సాయంత్రం ఏడు గంటల 55 నిమిషాలకు చేరుకొని కొత్త బస్టాండ్ నుండి అంగడి బజార్ తహశీల్ చౌరస్తా పాత బస్టాండ్ వరకు బస్సు యాత్ర నిర్వహించి పాత బస్టాండ్ కార్నర్ మీటింగ్‌లో 8 గంటల 35 నిమిషాల నుండి 9 గంటల వరకు మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్ మాట్లాడుతూ దశాబ్దాలు కష్టపడి తెలంగాణ సాధించుకున్నామని, తెలంగాణకు అన్యాయం జరగబోతుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంకు తోక తొండెం ఏమి తెలియదని ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ మహిళలకు 2500 ఇవ్వలేదని రెండు లక్షల రుణమాఫీ లేదని వరికి 500 బోనస్ లేదని,దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మళ్లీ అబద్దాలు ఆడడం ఎంత వరకు సమంజసం అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపెడుతున్నాయని కేంద్రంలో బిజెపి 10 సంవత్సరా పాలనలో ప్రదాని మోడీ దుర్మార్గపు పాలన చేస్తున్నాడని జన్ దన్ ఖాతాలో ఇప్పటికీ 15 లక్షలు పడలేదని లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్లలో మిషన్ భగీరథతో నీళ్ల అందజేశామని కరెంటు 24 గంటలు ఇచ్చామని తాగు,సాగునీరు అందజేశామని కెసిఆర్ కిట్లు,పింఛన్లు,బిడి కార్మికులకు,విద్యార్థులకు ప్రతినెల స్కాలర్షిప్లు అందజేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిజెపి నాలుగు స్థానాలు ఎంపిగా గెలిచి నాలుగు రూపాయలు తెచ్చి అభివృద్ధి చేయలేదని నిజామాబాద్ ఎంపి అరవింద్ పసుపు బోర్డు తెస్తానని నిజాం షుగర్ ఫ్యాక్టరీతెరిపిస్తానని ఇప్పటికీ ఏమి చేయలేదని మోడీ పేరు చెప్పి ఓట్లు అడగడం తప్ప కేంద్ర నిధులతో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని కాంగ్రెస్ మెడలు వంచి ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత మాపై ఎంతగానో ఉందని పేర్కొన్నారు. కెసిఆర్ గుండె చీల్చితే తెలంగాణ వస్తుందని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్నర్ మీటింగ్‌లో జగిత్యాల,కోరుట్ల,ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ,కౌశిక్‌రెడ్డి,మాజీ మంత్రి రాజేశంగౌడ్, సురేష్‌రెడ్డి,నిజాంబాద్ కరీంనగర్ పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, వినోద్‌కుమార్,కొప్పుల ఈశ్వర్,జగిత్యాల జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్,బిఆర్ఎస్ నాయకులు,తుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-05-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
త్రయోదశి మ.2.41, రేవతి సా.5.42
వర్జ్యం ఉ.6.50-8.17
దు.మ.12.38-1.29, మ.3.12-4.03
శుభసమయం ఉ.10.26-12.38,సా.5.43-5.57
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఏక కాలంలో అనేక విషయాలను సానుకూల పరచుకోవడానికి కృషి చేస్తారు.

**వృషభం :** వ్యక్తిగత విషయాలను ప్రక్కన పెట్టి లక్ష్యసాధనే ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తారు.

**మిథునం:** ముఖ్యమైన విషయాలలో మీ అభిప్రాయం ప్రకారమే నిర్ణయాలను తీసుకుంటారు.

**కర్కాటకం :** మంచి వ్యాపార దక్షతను కనబరచి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోగలుగుతారు.

**సింహం :** జీవిత భాగస్వామితో కలిసి సంతాన పురోగతి గురించి చర్చలు సాగిస్తారు.

**కన్య :** సాహసోపేతమైన నిర్ణయాలకు, కార్యాలయంలో మీ స్థాయి యధాతథంగా ఉంటుంది.

**తుల :** నూతన వ్యక్తి వలన ఉపయుక్తమైన సమాచారాన్ని తెలుసుకుంటారు.

**వృశ్చికం:** బ్యాంకులు వ్యవహారాలు సానుకూల పడతాయి. మీ పని తీరు అందరి మన్ననలను అందుకుంటుంది.

**ధనుస్సు:** ఆర్థిక మార్గాల పెంపునకు మరింతగా కృషి చేయవలసి వస్తుందని భావిస్తారు.

**మకరం :** ఉన్నత స్థానంలోని వారు మీ పట్ల అన్యాయంగా ప్రవర్తిస్తున్నారని భావిస్తారు.

**కుంభం :** ఆర్థికంగా సర్దుబాట్లు చేయవలసి రావడం శక్తికి మించిన పనే అవుతుంది.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జూరాల క్రెస్ట్ మరమ్మతు జాప్యం.. రైతుల్లో ఆందోళన

## నిధుల విడుదలకు నిర్లక్ష్యం.. రెండేళ్లలో నాలుగు గేట్లకు మరమ్మతులు

## వానకాలంలోనే జూరాల మరమ్మతులు పూర్తి కాగలవా?

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** అవిభక్త మహబూబ్‌నగర్ జిల్లాకు వరప్రదాయినీ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల మరమ్మతులు జాప్యం జరుగు తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగునీరుకు తాగునీరు కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రియదర్శిని ప్రాజెక్టుకును 25 సంవత్సరాల క్రితం నిర్మించారు. దీనికి 62 క్రస్ట్‌గేట్లు ఉంటాయి. ఒక్కోగేటు 12 మీటర్ల పొడువు 8.5 మీటర్ల వెడల్పు ఉంటుంది. నీటి ప్రవాహం కారణంగా గేట్లు బలహీనంకావడం, తుప్పుపట్టడం, లాక్స్ సరిగా లేక నీళ్లు లీకేజి కావడం వంటి సాంకేతికపరమైన మరమ్మతులకు గురవుతుంటాయి. వాటిని ఎప్పటి కప్పుడు గుర్తించి స్టాప్‌లాక్ వేసిరిపేర్లు చేయాల్సి ఉంటుంది. 2023లో గేట్ల మరమ్మతుకు ప్రభుత్వం 20కోట్ల రూపాయలు మంజురు చేయగా గత ఏడాది నైరుతి రుతుపవాలు తెలంగాణలో విస్తరించేనాటికి కేవలం మూడు కోట్ల రూపాయల విలువైన మరమ్మతు పనులు చేశారు. జూరాల ప్రాజెక్టుకు అమర్చిన ఒకే ఒక్క గ్యాంటీ క్రేన్ తరుచూ మరమ్మతులకు గురి అవుతండుటంతో దానికి ఇతర సాంకేతిక లోపాలు తలెత్తడంతో మరమ్మతులు ఆలస్యంగా గత ఏడాది కొనసాగాయి. ప్రభుత్వం నుంచి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం తో ప్రస్తుతం ఐదు గేట్లవరకు మరమ్మతు పూర్తిచేశారు. క్రస్ట్ గేట్లకు ఎగువ ఉండే మోటార్లకు ఇతర ఛానల్స్‌కు పెయింటింగ్ పనులు పూర్తిచేశారు.

ఈ ప్రాజెక్టు కట్టినాటి నుంచి ఇరువై ఏళ్ళలో అనే పర్యాయాలు గేట్లు ఎత్తుతుండంతో గేట్లలలో తరుగుదల చోటు చేసుకొని నిర్ణీత బరువు కూడా లేకుండా తగ్గినాయి. గేట్ల బరువు కూడా పెంచి బలోపేతం చేయాలని జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికారసంస్థ కూడా సలహా(ఎన్‌డిఎస్ఏ) ఇచ్చింది. లీకేజీలు ఉన్న చోటు మరమ్మతులు చేయాల్సిన ఉంటుందని, ఈ క్రమంలోనే రబ్బర్ సీల్ వేయాలని కూడా సూచించినది. ఈ పనులు నిరంతరం కొనసాగిస్తే కనీసం 60రోజుల్లో పూర్తి చేయడానికి సమయం పడుతుంది. గ్యాంటీక్రేన్ తరుచూ మరమ్మత్తుకు గురవతుండటంతో ఈ పనులు నైరుతి రుతుపవనాలు ప్రవేశించేనాటికి పూర్తి చేయడం కష్టమే అనే అభిప్రాయం నెలకొంది. జూరాల నీటి నిల్వ సామర్థ్యం 9.56 టిఎంసిలు ఎఫ్ఆర్ఎల్ 1045 ఫీట్లు ఉంది. ప్రస్తుతం జూరాలలో 3 టిఎంసిల కంటే తక్కువ నీరు ఉంది. వరదలు వచ్చినప్పటికి లీకేజి ద్వారా నీరు బయటకి వెళ్ళిపోయి నిల్వ సామర్థ్యం తగ్గిపోతున్నది. జూరాలో పూడిక కూడా తీయలేదు. దీనితో నీటి నిల్వ సామర్థ్యం కూడా తగ్గింది. వరద వచ్చినప్పుడు నీరు నిల్వ చేయకుండా దిగువకు విడుదలచేయల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వేసవిలో జలాశయం డెడ్‌స్టోరేజికి త్వరగా చేరడానికి ఇదొక కారణం అవుతోంది. నిధుల కొరత కారణంగా నవంబర్ నుంచి మార్చి వరకు ఐదు నెలల కాలంలో పనులు జరగలేదు. మే 26న రోహిణి కార్తె ప్రారంభం అవుతుంది. ఈసారి నైరుతి రుతుపవనాలు త్వరగానే నాగపూర్ వరకు విస్తరించే అవకాశం ఉందని వాతార్ణశాఖ జోస్యం చెబుతోన్నది. ఇలాగే నత్తలకు నడక నేర్పేలా పనులు కొనసాగితే ఈ సంవత్సరం కూడా మర్మతులు పూర్తికావు. రెండేళ్ళకు ఐదు గేట్ల చొప్పున మరమ్మతలు జరిగితే మరో రెండు దశాబ్దాలు గేట్ల మరమ్మతుకు పడుతుందేమో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. జూరాల కింద యాసంగి పంట విరామం ప్రకటించిన విషయం కూడా రైతులు గుర్తుచేస్తున్నారు.

## జానపద కళాకారుడు కిన్నెర మొగులయ్యకు ఆర్థిక సహాయం అందించిన మాజీమంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:** ప్రముఖ తెలంగాణ జానపద కళాకారుడు కిన్నెర మొగులయ్యను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రమారావు ఆదివారం కలిశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన కళకారుల పెన్షన్ నిలిపివేయడంతో ఆయన కూలీ పని చేసుకుంటున్నట్లు వచ్చిన వార్తల పట్ల స్పందించిన కెటిఆర్... మొగులయ్యతో ఆర్థిక ఇబ్బందులపై ఆరా తీశారు.

ఈ మేరకు కెటిఆర్... మొగులయ్యకు కొంత ఆర్థిక సహాయం చేశారు. ములయ్యకు వెంటనే గత ప్రభుత్వం ఇచ్చిన కళకారుల పెన్షన్‌తో పాటు అన్ని రకాల హామీలను నెరవేర్చాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. మొగులయ్య లాంటి జానపద కళకారాలు తెలంగాణకి గర్వకారణమని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆయన గుర్తు చేశారు. రోజువారి జీవితం గడపడడమే కష్టంగా ఉన్న ప్రస్తుత సందర్భంలో కెటిఆర్ చేసిన సహాయం పట్ల మొగులయ్య సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రజ్వల్ రేవణ్ణ బాధితులందరికీ ఆర్థికసాయం

### కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య



**బెంగళూరు, మే 5:** లైంగిక వేధింపుల కేసులో ప్రధాన నిందితుడు సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ బాధితులకు అవసరమైన అన్నివిధాల సాయం అందిస్తామని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. జెడిఎస్ నేత ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక హింసకు బలయిన బాధితులందరికీ తమ ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందని సీఎం ఆదివారంప్రకటించారు. కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్‌సింగ్‌సూర్జేవాలా సీఎం సిద్ద రామయ్య సమక్షంలో ఈ ప్రకటనను వెలువరించారు. నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని తమ నేత రాహుల్ గాంధీ సీఎంకు లేఖ రాసారని గుర్తుచేసారు. దీనికితోడు ముఖ్యమంత్రి కూడా ఉదార స్వభా వంతో రేప్ బాధితులందరికీ ఆర్థిక సాయం అందించేందుకు ముందుకురావడం హర్షణీయం అన్నారు. గడచిన 75 యేళ్లలో వందల సంఖ్యలో బాధితులు ఉండటం అనేది మొట్టమొదటిసారి చూస్తున్నట్లు సూర్జేవాలా తెలిపారు. హసన్ లోక్‌సభ అభ్యర్థిగా ఉన్న ప్రజ్వల్‌రేవణ్ణ మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు.

మాజీ సీఎం కుమార స్వామికి మేనల్లుడు అవుతారు. ఈ కేసులో ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా తమ మిత్రపక్ష నాయ కుడిని కాపాడుతున్నారని సిఎం సిద్దరామయ్య, డిప్యూటీసిఎం డికె శివకుమార్, ఎఐసిసి ఇన్‌ఛార్జి సూర్జేవాలాలు మండిపడ్డారు.

## పెండింగ్‌లో 39 లక్షల ఎకరాలకు 'రైతుబంధు'

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి సీజనుకు సంబంధించి ఇంకా 39 లక్షల ఎకరాలకు 'రైతుబంధు' సాయం చెల్లించాల్సి ఉంది. ఇందుకు దాదాపు 2 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ యాసంగిలో ఇప్పటి వరకూ 64,75,319 మంది రైతులకు రైతు బంధు నిధులు పంపిణీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1.50 కోట్ల ఎకరాల విస్తీర్ణానికి రైతు బంధు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 111.50 లక్షల ఎకరాలకు ఎకరానికి 5 వేల రూపాయల చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఇందుకు గాను 5,574.77 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసింది. అయితే నిధులు సర్దుబాటు కాకపోవడంతో ఇంకా 39 లక్షల ఎకరాలకు రైతు బంధు నగదు పంపిణీని పెండింగింగ్‌లో పెట్టింది.

## ఇక్రిశాట్‌చే అధునాతన ఎన్ఐఆర్ఎస్ డివైజ్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** అధునాతన సాంకేతికతతో కూడి నియర్ ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ (ఎన్ఐఆర్ఎస్) డివైజ్‌ను అంతర్జాతీయ పంటల పరిశోధనా సంస్థ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమీ ఆరిడ్ ట్రాప్ (ఇక్రిశాట్)) ఆవిష్కరించింది. ల్యాబోరేటరీ సాయం లేకుండా పంటలకు సంబంధించిన గింజల్లోని పోషకాహాలను క్షేత్రసాయిలోనే గుర్తించేందుకు వీలుగా ఈ ఎన్ఐఆర్ఎస్ డివైజ్‌ను అందుబాటులోకి తెచ్చింది. అరచేతి పరిమాణంలో ఉండే ఈ పరికరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో పనిచేస్తుంది. దీని సాయంతో గింజల్లోని ఒలిక్ యాసిడ్, కొవ్వు, లైనోలిక్ యాసిడ్, కెరోటినాయిడ్స్, ఫాస్ఫరస్ లాంటి సూక్ష్మ పోషకాల వివరాలను నిముషాల వ్యవధిలోనే తెలుసుకోవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాధార పద్దతులతో ఈ వివరాలను తెలుసుకునేందుకు రెండు వారాలకు పైగా సమయం పడుతోంది. దీంతో రైతులతోపాటు, కొనుగోలుదారులు, మిల్లర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

## నగరంలో ఒకేరోజు 1.5 కోట్ల నగదు జప్తు

### ఎన్నికల నిబంధనల్లో భాగంగా పోలీసులు విస్తృత తనిఖీలు

### సరైన ఆధారాలు లేకపోవడంతో సీజ్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** బ్యాంకులకు నగదు తీసుకెళ్ళే రెండు వాహనాలను తనిఖీ చేసిన సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు, వాటికి సరైన ఆధారాలు చూపించని కారణంగా డబ్బు సీజ్ చేసిన వైనం ఆదివారం చోటు చేసుకుంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచీ దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు సరిహద్దులతో పాటూ ప్రధాన చెక్‌పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. నేతలు ఓటర్లను డబ్బు, మధ్యం, ఇతర వస్తువులతో ప్రలోభపెట్టకుండా రేయింబవళ్ళు పకడ్బందీగా పహారా కాస్తున్నారు. ఈ క్రమంలోనే నగరంలో మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాల్లో సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

ఈ తనిఖీల్లో భాగంగా బ్యాంకులకు నగదు చేరవేసే రెండు వాహనాలను సోదా చేసి రూ.98 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. తాము బ్యాంకులకు ఈ నగదుని చేరవేస్తున్నామని సిబ్బంది చెప్పినా సరైన క్యూఆర్ కోడ్‌లు లేకుండా డబ్బు తరలించే యత్నం చేసినందుకుగానూ ఆ డబ్బును సీజ్ చేశారు. అంతే కాకుండా రంగారెడ్డి జిల్లా ఓఆర్ఆర్‌పై ఎస్‌ఓటీ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఓ కారులో రూ.58.86 లక్షల నగదును గుర్తించారు. ఈ డబ్బుకు కూడా ఎటువంటి ఆధారాలూ చూపకపోవడంతో నగదును సీజ్ చేశారు. ఐతే పట్టుబడిన డబ్బు ఎవరిదై ఉంటుందనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ డబ్బుకు సరైన పత్రాలు చూపించని పక్షంలో ఆయా మొత్తాలను ఐటీ శాఖలో అప్పగిస్తామని పోలీసులు పేర్కొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం

### ట్రాక్టర్ బోల్తాపడి ముగ్గురు మహిళలు మృతి

### పలువురికి గాయాలు, ఆసుపత్రికి తరలింపు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/ సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మృతి చెందిన సంఘటన జిల్లాలో ఆదివారం చోటు చేసుకుంది. జిల్లాలోని సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామంలో ఘటన జరిగింది. మొక్క జొన్న చేనులో పనులకు వెళ్లి, పనులు పూర్తి చేసుకొని ట్రాక్టర్‌లో వస్తుండగా అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో మొత్తం ఏడుగురు మహిళలకు గాను బేతి లక్ష్మి (52), మల్యాల వైష్ణవి (31), పోచంపల్లి రాజమ్మ (54) అనే ముగ్గురు మహిళలు మృతి చెందారు. మృతులు అందరూ సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూర్ వాసులే. ఈ ఘటనలో మిగిలిన వారికి గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించారు. సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా గాయపడి చికిత్స పొందుతున్న వారిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పరామర్శించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# బంజారాహిల్స్ పబ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

### నిర్వాహకులు, కస్టమర్లు, అశ్లీల నృత్యాలు చేస్తున్న మహిళలుసహా 172 మంది అరెస్టు



**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** నగరంలోని విఐపి జోన్ బంజారాహిల్స్‌లోని అఫ్టర్ 9 అనే పబ్‌లో జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ సందర్భంగా పబ్ నిర్వాహకులు, కస్టమర్లు, అశ్లీల నృత్యాలు చేస్తున్న మహిళల సమా 172 మంది అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. బంజారాహిల్స్ ప్రధాన రహదారిపై పోలీసు స్టేషన్‌కు సమీపంలో గల అఫ్టర్ 9 పబ్ స్థానికంగా గుర్తింపు పొందింది.

ఈ పబ్‌లోకి యువత నిత్యం వందల సంఖ్యలో వస్తూ మందు, విందులతో చిందులు వేస్తుంటారు. ఇంత వరకు బాగానే వున్నా ఈ పబ్ నిర్వాహకులు కస్టమర్లను ఆకర్షించేందుకు కొన్ని అడ్డగోలు పద్దతులను ఎంచుకున్నారు.

ఇతర రాష్ట్రాలకు చెం దిన యువతులను తీసుకువచ్చి వారిచేత అశ్లీల నృత్యాలు చేయిస్తూ కస్టమర్లను పెంచుకోసాగారు. పబ్‌లలో ఇలా చేయడం నిషేధం. అయినా కూడా ఈ విషయాలను పట్టించుకోకుండా నిర్వాహకులు యువతుల చేత అశ్లీల నృత్యాలు చేయిస్తున్న విషయమై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీ సులు శనివారం అర్థరాత్రి సమయంలో దాడులు చేశారు. ఈ సమయానికి పబ్ మూసివేయాల్సి వుండగా తెరిచే వుండడంతో పాటు కస్టమర్లు ఇంకా వస్తూనే వున్నారు. వీరిని ఆకర్షించేందుకు నిర్వాహకులు యువతుల చేత అశ్లీల నృత్యాలు చేయిస్తున్నారు.

దీంతో పోలీసులు పబ్‌కు చెందిన ఇద్దరు మేనేజర్లు, ఒక క్యాషియర్, ఐదుగురు బౌన్సర్లు, 131 మంది మగ కస్టమర్లు 32 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన మహిళల్లో అశ్లీల నృత్యాలు చేస్తున్న మహిళలు కూడా వున్నారు. వీరందరిని వెంటనే బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాగా అర్థరాత్రివేళ పబ్‌లో అశ్లీల నృత్యాలు చేస్తున్న యువతులను పునరావాస కేంద్రానికి తరలించారు.

## కెటిఆర్! చీర కట్టుకుని వెళ్లి ఆర్టీసీ బస్సెక్కి తిరుగు

## రేవంత్.. నువ్వు చీర కట్టుకుంటావా, రాహుల్‌కి కట్టిస్తావా?

### సిఎం, బిఆర్ఎస్ నేత పరస్పరం సెటైర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారంనాడు ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకున్నారు. నువ్వు చీర కట్టుకో అంటూ ఒకరు, నువ్వే చీర కట్టుకో అంటూ మరొకరు ఎద్దేవాలు చేసుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...'కెటిఆర్... చీర కట్టుకుని వెళ్లి ఆర్టీసి బస్సు ఎక్కి తిరుగు... మేం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న హామీలు కనిపిస్తాయి' అని వ్యాఖ్యానించారు. దీనికి కౌంటర్‌గా రేవంత్‌రెడ్డికి కెటిఆర్ ఘాటైన వ్యాఖ్యలు ట్వీట్ ద్వారా పోస్ట్ చేశారు. మహాలక్ష్మీ పథకం అమలుపై కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలకు రూ.2వేల 500 ఇస్తామని మోసం చేసినందుకు రేవంత్ నువ్వు చీర కట్లుకుంటావా? లేదా రాహుల్ గాంధీకి కట్టిస్తావా? అని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500 నగదు ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలని ఇంత పచ్చిగా అబద్దాలు మాట్లాడుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న ఒక కోటీ 67 లక్షల మంది 18 యేండ్లు నిండిన అడబిడ్డలు మహాలక్ష్మీ పథకం అడుగుతున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గ్యారంటీలన్నీ అమలు చేస్తానని మాట తప్పినందుకు, కాంగ్రెస్‌ను బొంద పెట్టేది తెలంగాణ ఆడబిడ్డలేనని కెటిఆర్ దుయ్యబట్టారు. డైలాగులేమో ఇందిరమ్మ రాజ్యమని, చేసేదేమో సోనియమ్మ జపమన్నారు. మహిళా సంక్షేమంలోకాంగ్రెస్ సర్కార్ పూర్తి వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కెసిఆర్ కిట్ ఆగిందని, న్యూట్రిషన్ కిట్ బంద్ అయిందని, కల్యాణ లక్ష్మీ నిలిచిందని, తులం బంగారం అడ్రస్ లేదని మండిపడ్డారు. అమలు చేస్తున్న ఫ్రీ బస్సు పథకమంతా బిల్డప్ అని, అందులో సీట్లు దొరకవు, ముష్టి యుద్దాలు చేసే దుస్థితి వచ్చిందని కెటిఆర్ దుయ్యబట్టారు. పథకాలన్నింటినీ అటకెక్కించిన కాంగ్రెస్‌క మహిళల ఓట్లడిగే హక్కులేదని ఆయన ధ్వజమెత్తారు.

# సోషల్ మీడియాపై కొరవడిన పోలీసుల నియంత్రణ


### అడ్డగోలు పోస్టింగులతో పార్టీల మధ్య ముదురుతున్న వార్

### పోలీసులకు కొత్త చిక్కులు

**హైదరాబాద్, మే, 5, ప్రభాతవార్త:** సోషల్ మీడియా...గడచిన కొన్నేళ్లుగా విస్తృతంగా ప్రచారం పొందిన సామాజిక మాద్యమ వేదిక ఇది. సెల్‌ఫోన్ మొదలుకొని కంప్యూటర్లు ఇతర ప్రసార మాద్యమాలలో దీనికున్న ప్రాచుర్యం అంతా ఇంతా కాదు. అయితే ఈ క్రమంలోనే దీనిని చాలా మంది దుర్వినియోగం చేయడం వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతుండగా కొన్నిసార్లు మత ఘర్షణలు చెలరేగుతూ శాంతి భద్రతల సమస్యలకు తావిస్తోంది. ఇప్పటి సోషల్ మీడియా పోస్టింగులతో అమాయ కులను మోసం చేస్తున్న కేడీల సంగతి ఎక్కువగా వుండగా ఇప్పుడు ఈ జాబితాలో రాజకీయ నాయకులను కొందరు అదేపనిగా టార్గెట్ చేస్తుండడం పెరిగిపోవడం, ఇది ఆయా ప్రాంతాల పోలీసులకు తలనొప్పి వ్యవహారంగా మారుతోంది. సోషల్ మీడియాపై పోలీసుల నియంత్రణ వుండాలని సైబర్ నిపుణులు చాలా కాలం క్రితమే వెల్లడించినా ఈ విషయంలో ఉన్నతాధికారులు అతి విశ్వాసంతో వుండడంతో ఇప్పుడు చేతులు కాల్చుకునే పరిస్థితి వచ్చిందని చెప్పాలి.

సోషల్ మీడియాపై పోలీసు శాఖ నియంత్రణ పూర్తిగా కొరవడింది. ప్రశాంతంగా వున్న సమాజంలో చిచ్చు రేపుతున్న సోషల్ మీడియా పోస్టింగుల వివాదం ఈనా టిది కాకున్నా మారిన పరిస్థితుల్లో అధునాతన టెక్నాలజి అందుబాటులో వచ్చిన తరువాత కూడా వీటిపై పోలీసులు నియంత్రణ సాధించలేక పోవడం పెద్ద వెలితిగా మారింది. భిన్న మతాలు, భిన్న కులాలకు నిలయమైన భారత్‌లో సోషల్ మీడియాలో వచ్చే చిన్నపాటి పోస్టింగులు భారీ విధ్వంసాలకు తావిస్తూ అమాయకులు బలైన ఉదంతాలు అనేకం వున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు లాంటి నగరాల్లో ఇటువంటివి అనేకం జరిగాయి. బెంగళూరు పులకేసినగర్‌లో నాలుగేళ్ల క్రితం ఒక వర్గానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వచ్చిన పోస్టింగ్ ఇందుకు ఒక ఉదాహరణగా చెప్పాలి. మతపరమైన ఓ సంస్థకు చెందిన కొందరు వ్యక్తులు ఇం కొందరు రాజకీయ నాయకులు కలిసి ఈ పోస్టింగులు పెట్టగా నిమిషాల వ్యవధిలో అల్లర్లు చెలరేగి ఎంఎల్ఏ ఇంటితోపాటు పోలీసు స్టేషన్ సహా అనేక వాహనాలకు అల్లరి మూకలు నిప్పుపెట్టాయి. చివరకు పోలీసు కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని భైంసాలో ఐదేళ్ల క్రితం జరిగిన అల్లర్లు ఎంతటి విధ్వంసాన్ని సృష్టించాయో తెలిసిందే. ఒక వర్గాన్ని అల్లరిమూకలు టార్గెట్ చేసి వారిళ్లపై దాడులు చేయగా కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగింది. చివరకు ఈ వ్యవహారం రాజకీయ పార్టీల మధ్య పోరు గా మారే వరకు వెళ్లింది.

ఇక్కడ సామాన్య ప్రజలు సమిధలుగా మారారు. ఇదంతా ఒక ఎత్తయితే 2018 ఏప్రిల్ మే నెలల్లో తెలుగు రాష్ట్రాల్లో రెండు నెలలపాటు వదంతుల పుకార్లు షికారు చేయడం అప్పట్లో సంచలనం రేపింది. వేసవి కాలం కావడంతో కిడ్నాపర్లు సంచరిస్తున్నారని, పసిపిల్లలను ఎత్తుకెళుతున్నారని, దొంగలు హల్‌చల్ చేస్తున్నారని రకరకాలుగా పుకార్లు షికార్లు చేశాయి. ఈ పుకార్ల కారణంగా తెలంగాణలో ముగ్గురు ఎపిలో ఇద్దరు అమాయకులు బలయ్యారు. ఇదే సమయంలో అనేక మంది జనం చేతిలో చావు దెబ్బలు తిని ఆసుపత్రుల పాలయ్యారు. ఇలా దెబ్బలు తిన్న వారిలో పోలీసులు కూడా వుండడం విశేషం. ఇక గత ఏడాది అక్టోబర్ నెలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య నెలకొన్న సోషల్ మీడియా వార్ తీవ్రస్థాయికి చేరింది. అప్పట్లో కాంగ్రెస్ వార్‌రూం ఇంఛార్జి సునీల్ సహా పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేయడం, వారిని అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బిజెపి నేత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వీడియో మార్ఫింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా కలకలరం రేపింది. ఈ ఘటనలో హైదరాబాద్ పోలీసులు ఆరుగురు పిసిసి సోషల్ మీడియా ప్రతినిధులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయగా వీరికి కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ఇదే కేసులో ఢిల్లీ పోలీసులు పిసిసి సోషల్ మీడియా ప్రతినిధి అరుణ్ రెడ్డిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఉదంతంపై బిజెపి, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ఇక ఇదే కేసులో ఢిల్లీ, తెలంగాణ పోలీసుల మధ్య కోల్డ్ వార్ కూడా మొదలయ్యింది. ఎన్నికల వేళ ఆయా పార్టీల మధ్య మొదలైన సోషల్ మీడియా వార్ ఇప్పుడు పోలీసులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. సోషల్ మీడియాపై పోలీసులు మొదటి నుంచే నియంత్రణ కలిగివుంటే నేడు ఈ పరిస్థితులు వచ్చి వుండేది కాదని నిపుణులు చెబుతున్నారు.



వార్త

భూమ్మీద మనిషంత గొప్పవాడు ఎవడూ లేడు. మనిషిలో మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు.

-విలియం హామిల్టన్

# ఆకలి లేని ప్రపంచం సాధ్యమేనా?

**ఆహార వ్యవస్థ దుర్బలత్వం,గ్రామీణ అట్టడుగు పేలవమైన పాలన, అసమానతలను తీవ్రతరం చేస్తాయి. ఇది భారీ జనాభా స్థానభ్రంశంకు దారి తీస్తుంది. దీనికి పరి ష్కారంగా సంక్షోభ సంసిద్ధత, క్లిష్టమైన ప్రాణాలను రక్షించే సహాయం, ఆహార సంక్షోభాలకు వ్యతిరేకంగా గ్లోబల్ నెట్‌వర్క్, శాంతి, నివారణ అభివృద్ధి చర్యలను ఏకీకృతం చేసే విధానాలు అవసరం. ఆహార వ్యవస్థలను మార్చడానికి గ్రామీణాభివృద్ధిని పెంచడానికి దీర్ఘకాలిక జాతీయ అంతర్జాతీయ పెట్టుబడులు ఆవశ్యకం.కరవు నివారణకు ఏకైకమార్గం అతి తక్కువ సమయంలో సరిపడా ఆహార పదార్థాలను సత్వరం సరఫరాచేయాలి. మానవత్వం మెరుగ్గాచేయలగలదు. చేయాలి కూడా.నిబద్ధతతో సమిష్టిచర్యతో కలిసిచేయగలం.ఆకలితో ఒక్కఇల్లు కూడా లేనిప్రపంచాన్ని సృష్టించాలి.**

డి.జె.మోహనరావు

ప్రపంచంలో కుల, మత, లింగ, ప్రాంత భేదం లేకుండా అందరికీ సామాన్యమైనది ఆకలి. మూడక్షరాల పదమే కాదు. మూడు పూటలా ప్రతి ఒక్కరూ పొందే అనుభూతి. ఆకలితీరడానికి తీరకపోవడానికి కారణాలు ఏమైనాకావచ్చు. వాటికి ఆకలి, ఆహార అభద్రత, ఆహారసంక్షోభం లాంటి రకాలైన సాంకేతిక పేర్లు కలిగి ఉండొచ్చు. ఆకలితో ఉన్నవారికి ఇవేవీ అవసరం లేదు. ఆకలితో ఆహారాన్ని పొందలేకపోవడం ఆహార హక్కును తీవ్రంగా ఉల్లంగించడమే. ఏప్రిల్ చివరి వారంలో గ్లోబల్ రిపోర్ట్ ఆన్‌ఫుడ్ క్రైసిస్ 2024 నివేదిక 2023లో 59 దేశాలలో 1.3 బిలియన్ల జనాభాను విశ్లేషించింది.దీని తయారీలో యునైటెడ్ నేషన్స్ ఏజెన్సీలు, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ సేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్ మొదలైన 16ఏజెన్సీలు పాల్గొంటాయి. ప్రపంచ వ్యాప్తంగా 2023లో యుద్ధం,వాతావరణ గందరగోళం, జీవన వ్యయం,సంక్షోభం వంటి వాటివలన దాదాపు 300మిలియన్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. కారణంగా ప్రపంచంలో చాలా మంది పిల్లలు ఆకలితో చనిపోయే స్థితి వచ్చింది. కరవు అంచున ఉన్న ప్రజల సంఖ్య 7,00,000కి పెరిగింది. ఇది 2022 సంఖ్య కంటే దాదాపు రెట్టింపు. అధికస్థాయి ఆహార అభద్రతను ఎదుర్కొంటున్న జనాభా వాటా2022కంటే స్వల్పంగా తక్కువ ఉంది. అయితే కోవిడ్ -19కి ముందు కంటే ఇంకా ఎక్కువే. 2022 కంటే ప్రభావితమైన వారిసంఖ్య 24 మిలియన్లకు పెరిగింది. ఇది వరుసగా ఐదవ సంవత్సరం పెరుగుదలను సూచించింది.2023లో 281.6 మిలియన్ల ప్రజలు లేదా విశ్లేషించబడిన 59ఆహార సంక్షోభ దేశాల జనాభాలో 21.5 శాతం మంది అధికస్థాయిలో తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొన్నారు. మొత్తం 59దేశాలలో 18 దేశాలలో ఉన్న 71.9 మిలియన్ ప్రజలు వాతావరణ తీవ్రతల వలన 21 దేశాలలో ఉన్న 75.2 మిలియన్ ప్రజలు ఆర్థిక షాకుల వలన 20 దేశాలలో ఉన్న 134.5 మిలియన్ ప్రజలు సంక్షోభం లేదా అభద్రత వలన అధిక తీవ్ర ఆహార భద్రతను ఎదుర్కొంటున్నారు. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, నైజీరియా, సూడాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియా, యెమెన్, సిరియన్ అరబ్ రిపబ్లిక్, బంగ్లాదేశ్ పాకిస్తాన్, మయ్మార్లు 2023లో ప్రపంచలోనే అతి పెద్ద ఆహార సంక్షోభం ఉన్న దేశాలుగా నిలిచాయి. సూడాన్ ప్రపంచలోనే అత్యంత ఘోరమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొం



టోంది. దాదాపు మూడో వంతు జనాభాకు అత్యవసర ఆహారం సహాయం అవసరం.2023 చివరి నాటికి గాజా స్ట్రిప్ జనాభాలో దాదాపు 80శాతం మంది అంతర్గతంగా స్థాన భ్రంశం చెందారు. సుడాన్, గాజా రెండింటిలో సంఘర్షణ పరిస్థితుల కారణంగా 59 దేశాలలో బలవంతంగా స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య 90మిలియన్లకు చేరుకుంది. ఇది నేరుగా 135 మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసింది. 2023లో గాజా స్ట్రిప్ అత్యంత తీవ్రమైన ఆహార సంక్షోభం ఉన్న ప్రాంతంగా మారింది. ఇజ్రాయెల్ బాంబు దాడులవలన ప్రజలు కడుపు నింపుకోవడానికి అవసరమైన ఆహారాన్ని కొనుగోలు చేయడానికి వారి ప్రాథమిక ఆస్తులను అమ్ముకుంటున్నారు. కొందరు ఆకలితో చనిపోయారు. సూడాన్ ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్గత స్థానభ్రంశం సంక్షోభంగా మారింది. సూడాన్‌లో ఏడాది పొడవునా అంతర్యుద్ధం భారీ అంతర్గత స్థానభ్రంశం ఆహార అభద్రతకు దారి తీసింది. జులై 2024 నాటికి గాజాలో 1.1 మిలియన్ల మంది దక్షిణ సూడాన్‌లో 79,000 మంది కరవు ఎదుర్కొంటున్నారని అంచనా వేయబడింది.32 దేశాలలో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 36 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 2023లో ముఖ్యంగా స్థానభ్రంశం చెందిన జనాభాలో తీవ్ర పోషకాహార లోపం మరింత తీవ్రమైంది. తీవ్రమైన ఆహార అభద్రతకు సంఘర్షణ, అభద్రత, ఆర్థిక షాక్ అనే మూడు ప్రాథమిక కారణాలను నివేదిక గుర్తించింది. సంఘర్షణ, అభద్రత 20ల దేశాలోల,135 మిలియన్ల ప్రజలను, ఆర్థిక షాక్‌లు 21దేశాలలో 75 మిలియన్ల ప్రజలను ప్రభావితం చేశాయి. ఈ కారకాలు ఒకదానికొకటి సంబంధం ఉంటాయి. సుదీర్ఘమైన ఆహారభ్రద్రత, పోషకాహారలోపాన్ని భరించే జనాభా ఆహార సంక్షోభానికి గురవుతుంది. ఆహార వ్యవస్థ దుర్బలత్వం,గ్రామీణ అట్టడుగు పేలవమైన పాలన, అసమానతలను తీవ్రతరం చేస్తాయి. ఇది భారీ జనాభా స్థానభ్రంశంకు దారి తీస్తుంది. దీనికి పరిష్కారంగా సంక్షోభ సంసిద్ధత, క్లిష్టమైన ప్రాణాలను రక్షించే సహాయం, ఆహార సంక్షోభాలకు వ్యతిరేకంగా గ్లోబల్ నెట్‌వర్క్,శాంతి,నివారణ అభివృద్ధి చర్యలను ఏకీకృతం చేసే విధానాలు అవసరం.ఆహారవ్యవస్థలను మార్చడానికి గ్రామీణాభివృద్ధిని పెంచడానికి దీర్ఘకాలిక జాతీయ అంతర్జాతీయ పెట్టుబడులు ఆవశ్యకం.కరవు నివారణకు ఏకైకమార్గం అతి తక్కువ సమయంలో సరిపడా ఆహారపదార్థా లను సత్వరం సరఫరాచేయాలి.మానవత్వం మెరుగ్గాచేయలగలదు. చేయాలి కూడా.నిబద్ధతతో సమిష్టి చర్యతో కలిసి చేయగలం. ఆకలితో ఒక్కఇల్లు కూడా లేనిప్రపంచాన్ని సృష్టించాలి. ●

# కయ్యానికి కాలుదువ్వుతున్న నేపాల్

పొరుగుదేశంలో సత్సంబంధాలు కోరుకునే దేశాలే ప్రపంచ దేశాల్లో అత్యధికంగా కనిపిస్తుంటాయి. అలాంటిది పక్కనే ఉన్న హిమాలయ శ్రేణుల్లోని అతి చిన్నదేశం నేపాల్ భారత్‌పై కయ్యానికి కాలుదువ్వుతున్నదంటే భారత్ శక్తిని తక్కువ అంచనా వేసి ఉండాలి. లేదా మరేదైనా అగ్రరాజ్యం వత్తాసుతో అయినా ఈ కుతంత్రాలకు పాల్పడుతున్నట్లుగా భావించాలి. ఉత్తరాఖండ్‌లోని లిపులేక్, లింపియాధురా, కాలాపానీ ప్రాంతాలను తమవిగా పేర్కొంటూ కొత్త చిత్రపటాన్ని రూపొందించి వివాదానికి తెరతీసిన ఆనాటి నేపాల్‌ప్రభుత్వం ఇదంతా చైనా మద్దతుతోనే చేస్తుందని ఆనాడు గుర్తించాం. ముందు అదేమీ లేదని చెపుతూ వచ్చిన నేపాల్‌ప్రభుత్వం మళ్లీ అదేకొత్త వివాదానికి తెరతీస్తూ ఆ ప్రాంతాలను తమవిగాపేర్కొంటూ చేసిన కొత్త భౌగోళిక చిత్రపటానికి పార్లమెంటు ఆమోదం తీసుకోవడం, అందుకోసం రాజ్యాంగ సవరణకు సైతం ప్రయత్నాలు చేయడం వంటివి జరిగాయి. ప్రతిపక్షాలు వ్యతిరేకించినా, చైనాతో సత్సంబంధాలు మంచిది కాదని హెచ్చరించినా అప్పటి అధికార ప్రభుత్వం అవేమీ లక్ష్యపెట్టలేదు. ఫలితంగా ఆ వివాదం ఇప్పటికీ కొనసాగిస్తూనే ఉంది. ఉత్తరాఖండ్‌లో అంతర్భాగంగా ఉన్న ఈ మూడు ప్రాంతాలను తమవిగా పేర్కొంటూ చేపడుతున్న వివాదం వెనుక పెద్దవ్యూహమే ఉందని నిస్సందేహంగా అంగీకరించాల్సిందే. ఈ మూడు ప్రాంతాలను తమవిగా పేర్కొంటే నేపాల్‌కు మిత్రదేశంగా రావాలని ఉవ్విళ్లూరుతున్న చైనా ఎలాంటి అడ్డంకులు లేకుండా భారత్‌లోప్రవేశించేందుకు వీలుంటుంది. అంతేకాకుండా నేపాల్‌తో మైత్రిని కొనసాగిస్తూనే ఆదేశం మొత్తం కబళించినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఇప్పటికే నిధులు అందచూపించి పెట్టుబడులు పెట్టడం, ప్రాజెక్టులు చేపట్టడం వంటివాటితో చిన్నచిన్న దేశాలను మచ్చికచేసుకుంటున్న సంగతి తెలిసిందే.ఎటొచ్చీ భారత్ సరిహద్దుల్లోనే చైనా కుతంత్రాలు ఎక్కడా చెలామణీ కావడంలేదు. పైగా ఎప్పటికప్పుడు అడ్డుకట్టవేస్తూ వస్తున్న భారత్ దౌత్యపరంగాను, రక్షణరంగపరంగాను కూడా జవాబులు చెపుతూనే వస్తోంది. ఇప్పుడు నేపాల్ లోని ఈ మూడు భాగాలు తమవిగా పేర్కొంటే భారత్‌కు స్మగ్లింగ్ మరింత యధేచ్ఛగా సాగుతుంది. చైనా ఉత్పత్తులు మరింతగా వెల్లువలా వచ్చే ప్రమాదం ఉంది. దేశీయ ఉత్పత్తులకు విఘాతం కలుగుతుంది. తద్వారా ఆర్థికవృద్ధిపైనా ప్రభావం కనిపిస్తుంది. నేపాల్‌కు అత్యంత కీలక ప్రాంతం చైనాతోనే సరిహద్దుఉంది. మొత్తం 2926 కిలోమీటర్ల సరిహద్దుప్రాంతంలో 1236 కిలోమీటర్లు చైనా వెంబడి ఉంది.మరో 1690కిలోమీటర్లు భారత్‌వైపుఉంది. ఇక నేపాల్‌కు భారత్‌లోని ఉత్తరాఖండ్,ఉత్తరప్రదేశ్, బీహార్, సిక్కిం,పశ్చిమబెంగాల్‌ప్రాంతాలున్నాయి. భౌగోళిక చిత్రపటం వివాదం కొనసాగిస్తూనే నేపాల్‌మరో దుందుడుకు చర్యలకు దిగింది.తన దేశ కరెన్సీ100 రూపాయల నోటుపై వివాదాస్పద మ్యాప్‌ను ముద్రించాలని,అదే తమ భౌగోళిక ప్రాంతమన్న వాదాన్నితెరపైకి తెచ్చింది. ఇప్పటి వరూ పాతమ్యాప్‌నే ముద్రిస్తున్న నేపాల్ తాజాగా కొత్త మ్యాప్ వినియోగించేందుకు ఆదేశ ప్రధాని పుష్పకమాల్ దహల్‌ప్రచండ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం తీర్మానించింది. వాదాన్ని పైకితెచ్చింది. మే మొదటివారంలోనే జరిగిన ఈ కేబినెట్ సమావేశంలో నేపాల్ 100 రూపాయలనోటును రీడిజైన్ చేయాలని నిర్ణయించారు. రాజ్యాంగ సవరణతో 2020 జూన్ 18న నేపాల్ తన రాజకీయ భౌగోళిక చిత్రపటంలో లిపులేక్, కాలాపానీ, లింపియాధుర ప్రాంతాలు తమవిగా పేర్కొంటూ గజిట్ నోటిఫికేషన్‌ను జారీచేసుకుంది. భారత విదేశాంగశాఖ, రక్షణరంగం కూడా ఎట్టిపరిస్థితుల్లోను ఈప్రాంతాలు భారత్‌లోని అంతర్భాగం అని అంగుళం భూమిని కూడా వదులుకునేది లేదని భారత్ కుండబద్దలుకొట్టినట్లు చెప్పినా నేపాల్‌మాత్రం తన దుందుడుకు చర్యలను కట్టిపెట్టడంలేదు.వీటంతటికీ కూడా చైనా వత్తాసుఉందని నిస్సందేహంగా గుర్తించాలి.గతంలో కూడా సరిహద్దుప్రాంతాల్లో తిష్టవేసి స్థానిక భాషల్లో చైనా భూభాగంఅని ప్రచారం చేయడం, చైనాభాషలో అక్కడి గ్రామాలకు పేర్లుపెట్టడం, అక్కడిప్రజలను తమవైపు తిప్పుకునేందుకు ప్రలోభాలకు గురిచేయడం,ఆతర్వాత నయాన్నోభయాన్నో వారిని వెళ్లగొట్టి ఆప్రాంతాలను ఆక్రమించుకోవడం చైనాకు వెన్నతోపెట్టినవిద్య. అక్కడితో ఆగకుండా ఆ సరిహద్దుప్రాంతంలోనే భారీ ప్రాజెక్టును చేపట్టి ఆప్రాంతం మొత్తంగా తమవిగా ఆక్రమింపచేయడం చైనా సాంప్రదాయం అనిఅందరికీ తెలిసిందే.ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్‌పై ఇదేతరహా వివాదాన్ని చైనా నడిపిస్తోంది. ఇప్పుడు కొత్తగా నేపాల్ చేపట్టిన ఈ భౌగోళిక రాజకీయ చిత్రపటం వివాదంపై భారత్ జోక్యంచేసుకోకపోతే భవిష్యత్తులో భారత భూభాగం నేపాల్ పరిధిలోకి వెళ్లిపోతుందనే భయాందోళనలు ఆప్రాంతవాసుల్లో వ్యక్తమవుతున్నాయి. హిమాలయలో భారత్ పలుప్రాజెక్టులను కూడా చేపట్టింది. కొంత నిధుల అండకూడా అందించింది. అయినా అవేమీ పట్టించుకోకుండా శతృదేశంతో చేతులు కలుపుతోంది.ఆదిలోనే ఈ సమస్య తీవ్రతను గుర్తించి మొగ్గస్థాయిలోనే తుంచివేయకపోతే భవిష్యత్తులో విపరీత పరిణామాలకు దారితీస్తుంది. భారత్‌తో స్నేహమంటూనే కయ్యానికి కాలుదువ్వే దేశాల్లో మాల్దీవులతోపాటు పక్కనేఉన్న నేపాల్‌కూడా క్రమేపీ చేరుతున్నదనిపిస్తోంది.దౌత్యపరంగాను,అంతర్జాతీయ వేదికలపైనా నిక్కచ్చిగాభారత్ తనవాదనలను వినిపించి మూడు భాగాల విలీనం ఎట్టిపరిస్థితుల్లోను ఆమోదించబోమని ఇప్పటికీ భారత్‌లోనే కొనసాగుతున్నాయన్న వాదన బలంగా వినిపించకపోతే భవిష్యత్తులో భారత్‌సరిహద్దు మొత్తానికి ఇదేముప్పు ఎదురవుతుందనడంలో సందేహంలేదు.

నీకు వినడానికి కష్టంగా ఉన్నా నీ గురించి వాస్తవాలు చెప్పేవారి సలహానే తీసుకో.



రామకృష్ణ పరమహంస

పేరు ప్రతిష్టలు ఒకే చోట కూచుంటే, చెడ్డపేరు ప్రపంచమంతా పరుగు తీస్తుంది.



హరివంశరాయ్ బచన్

# ప్రశ్నార్థకమవుతున్న నోటా బటన్

మేకల రవికుమార్

పరోక్ష ప్రజాస్వామ్యంలో ఎన్నుకున్న ప్రభుత్వం సక్రమంగా పనిచేయనప్పుడు రీకాల్‌కు అవకాశం లేదు. ప్రభుత్వంపై అసంతృప్తి తెలుపుదాం అనుకునే ఓటర్‌కు దొరికేఏకైక అవకాశం తదుపరి ఎన్నికలే. అయితే ఆ ఎన్నికల్లో దొరికే ప్రత్యామ్నాయ పార్టీలు/ అభ్యర్థులు ఆశాజనకంగా లేనప్పుడు ఓట్ వేయకుండా ఉండటం మినహా ఓటర్‌కు తన అసంతృప్తిని తెలిపే అవకాశం ఉండేది కాదు. ఈ లోటును భర్తీ చేయడానికి అభ్యర్థులపై అసంతృప్తిని తెలిపే నోటా పై వారెవరు కాదు అనే ప్రత్యామ్నాయం తీసుకువచ్చారు. నిజానికి అభ్యర్థులను నిరాకరించే హక్కు. నోటాను ప్రవేశపెట్టిన 14వ దేశం భారతదేశం. భారతదేశంలో నోటాను ప్రవేశపెట్టడానికి ముందే కండక్ట్ ఆఫ్ ఎలెక్షన్ రూల్స్ సెక్షన్ 49(ఓ) ప్రకారం ఇచ్చారు. అయితే పోలింగ్ అధికారిని సంప్రదించి ఈ హక్కును వినియోగించుకోవాల్సి ఉండేది. ఈ క్రమంలో ఓటింగ్‌లో గోప్యత హక్కును కోల్పోయే వారు. ఒక తతంగంతో కూడిన వారు కావడం వల్ల ఈ విధానం పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదు. (ఈ విధానంలో ఓట్ వేయదల్చుకునే విషయాన్ని పోలింగ్ అధికారి వద్ద రికార్డ్ చేయిస్తారు) 2013లో ఈ విధానం రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీం కోర్టు ప్రకటించడంతో ఎలక్షన్ కమిషన్ దీనిని తొలగించింది. 2013లో (పియుసిఎల్)పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్)వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేసులో (పియుసిఎల్) దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పునిస్తూ (ఇవిఎమ్) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లో నోటా బటన్‌ను అదనంగా ఏర్పాటు చేయవలసిందిగా ఎలెక్షన్ కమిషన్‌ను ఆదేశించింది. ఈ నోటా అవకాశం కల్పించడం వలన అభ్యర్థులలో ఎవరూ ఓటర్‌కు నచ్చని పక్షంలో వారిని తిరస్కరించే హక్కు వారికి కల్పించినట్లు ఎన్నికలలో తొలిసారి ఈ ఏవింలలో నోటా బటన్‌ను ఏర్పాటు ఏసి నోటాకు అవకాశం ఇచ్చారు. అనంతరం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దేశవ్యాప్తంగా ఈ అవకాశాన్ని కల్పించారు. క్రమంగా ఓటర్లలో ఆసక్తి పెరగడంతో 2017లో గుజరాత్, 2018లో కర్ణాటక రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో జరిగిన ఎన్నికలలో మెజారిటీ మార్జిన్(మొదటి రెండు) స్థానాలలో నిలిచిన అభ్యర్థుల మధ్యగల ఓట్ల తేడా కంటే అధికంగా నోటాకు ఓట్లు పోలయ్యాయి. 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నోటాకు 1.1%ఓట్లు నమోదు అయ్యాయి. దాదాపు అరవైలక్షల మంది నోటాను వినియోగించుకున్నారు. ఇది దాదాపు 21 పార్టీల పొలైన ఓట్ల కంటే ఎక్కువ.2019లోజరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 1.04% నోటా ఓట్లు దాదాపు అరవైఐదు లక్షల ఓట్లు నోటాకు పోల్ అయ్యాయి. బీహార్, అస్సాం వంటి రాష్ట్రాలలో అత్యధికంగా 2.08% నోటా ఓట్లువేశారు. అయితే ఈనోటా ఓట్లు భారతదేశంలో కేవలం పోటీచేస్తున్న అభ్యర్థిపై ఓటర్‌కు గల అసంతృప్తిని తెలియజేసే మార్గంగా మాత్రమే ఉపయోగపడుతున్నాయి. అవి పోటీ చేస్తున్న రాజకీయా పార్టీలకు/ నాయకులకు హెచ్చరిక సంకేతాలును మాత్రమే పంపగలుగుతున్నాయి. కానీ వారిని ఎన్నిక కాకుండా నివారించలేకపోతున్నాయి. ఎలక్షన్ నియమావళి ప్రకారం అందరు అభ్యర్థుల కన్నా నోటాకు లభించిన ఓట్లు ఎక్కువ ఉన్నప్పటికీ ఆ ఎన్నికలను రద్దు చేయరు. ఆ తరువాతి స్థానంలో అత్యధిక ఓట్లు సాధించిన వ్యక్తి గెలిచినట్టు ప్రకటిస్తారు అని పేర్కొంది. ఈ నిబంధన వలన నోటా ప్రశ్నార్థమైంది. ప్రత్యేక ప్రయోజనం లేనందున నేతలు ఎన్నికల్లో విజయం సాధించడం మరింత సులువు అవుతుందనే వాదన ఉంది. అందువలన కొన్ని చట్టపర మార్పుల ద్వారా నోటాను మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దడానికి నిపుణులు కొన్ని సూచనలు ఇస్తున్నారు.1.అభ్యర్థులందరి కన్నా అధికంగా నోటాకి ఓట్లు పోలైనప్పుడు (లేదా) మెజారిటీ మార్జిన్ కన్నా అత్యధిక స్థాయిలో నోటా ఓట్లు ఉన్నప్పుడు రీ ఎలక్షన్ నిర్వహించాలి. ఆ అభ్యర్థులను ప్రజలు తిరస్కరించారు. కావున రీఎలక్షన్‌తోపాటు వారు భవిష్యత్‌లో కొంత కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా బహిష్కరించాలి.దీనివలన రాజకీయ పార్టీలు నేరచరితులకు,అవినీతి పరులకు, అసమర్థులకు టిక్కెట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడుతాయి. నోటా పై ప్రజలలో అవగాహన మరింత పెంచాలి. తద్వారా వారు అందుబాటులో ఉన్న అభ్యర్థులలో ఎవరినో ఒకరిని ఎన్నుకోవాల్సిన నిర్బంధ పరిస్థితికి గురికాకుండా ఉంటారు. నోటా ఓట్లు మెజారిటీ మార్జిన్ కన్నా ఎక్కువ ఉన్నప్పుడు తదుపరి అభ్యర్థుల కోసం ప్రస్తుతం మనం అనుసరిస్తున్న ఫస్ట్ పాస్ట్‌దిపోస్ట్ సిస్టమ్‌కి బదులుగా నిష్పత్తిక ప్రాతినిధ్య ఓట్ ద్వారా ఓట్ల బదాలయింపు ఆధారంగా మెజారిటీ ఓట్లు సాధించిన అభ్యర్థిని ఎంపిక చేయడం మరింత సమంజసంగా ఉంటుంది. చాలా దేశాలలో నోటాశక్తివంతంగా ఉండగా భారత్‌లోమాత్రం కేవలం ప్రజా నిరసన వేడుకగానే ఉంది.అయితే 2018లో మహారాష్ట్ర ఎన్నికల కమిషన్‌నిర్వహించిన అధ్యయనంలో గడిచిన రెండేళ్లలో స్థానిక ఎన్నికల్లో చాలాస్థానాలలో గెలిచిన అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు పొలయ్యాయని తెలిసింది.పూణే జిల్లాలోని భోరి గ్రామపంచాయితీలో 85.57%ఓట్లు నోటాకి పోలయ్యాయి. ఈ సంఘటలన వల్ల మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటాకి సంబందించిన చట్టాన్ని పునః సమీక్షించాలని భావించింది. తదుపరి స్థానికఎన్నికల్లో అధికఓట్లు వస్తే రీ ఎలక్షన్‌లో కూడా నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే నోటా తర్వాతి స్థానంలో ఉన్న వ్యక్తిని గెలిచినట్టు ప్రకటిస్తారని పేర్కొంది. తిరస్కరణకు గురైన అభ్యర్థులు రీఎలెక్షన్‌లో పోటీ చేయరాదనే నిబంధన విధించలేదు. అదే విధంగా 2018హర్యానా ఎలక్షన్ కమిషన్ కూడా నోటాను ఒకవూహాత్మక అభ్యర్థిగా పరిగణిస్తూ నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చిన పక్షంలో రీ ఎలక్షన్ నిర్వహిస్తామని పేర్కొంది.అయితే ఈ మార్పును దేశవ్యాప్తంగా తీసుకురావడంతో పాటు స్థానిక ఎన్నికల్లోనే కాకుండా అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికలలో తీసుకురావల్సిన అవసరం ఉంది. అయితే ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ అధ్యయనం ప్రకారం 2013, 2016 మధ్యపోలైన ఓట్లలో అధికశాతం ట్రైబుల్‌ప్రాంతాలలోపోలైనవే ఉన్నాయి.షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోసం రిజర్వ్ చేసిన స్థానాలలో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.దీనికి కారణం వేర్పాటువాద భావజాలం.నిమ్న కులాలకు అధికారం కల్పించేలా స్థానాలు రిజర్వ్ చేయడం జీర్ణించుకోలేని కొందరు ఇతరకులాల వారు నోటాను ఆశ్రయిం చడం జరిగింది. అంతే కాక ఎలక్షన్లు భారతదేశంలో అత్యంత ఖర్చుతో కూడుకున్న అంశమని నోటా కారణంగా రీ ఎలక్షన్ నిర్వహించడం దేశంపై ఆర్థికంగా చాలా భారం మోపుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ రెండు ఉదంతాలు నోటాకు మరో ఉదంతాన్ని చూపుతున్నాయి. ●

# ప్రజావాక్కు



## నిప్పుల కుంపటిగా తెలంగాణ

రాష్ట్రం నిప్పుల కుంపటిగా మారింది. రోజురోజుకు ఎండ తీవ్రత పెరగడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉన్నారు. 47డిగ్రీల ఉష్ణోగ్రత వివిధ ప్రాంతాల్లో నమోదు అవుతుంది. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఉక్కపోత అధికంగాఉంది. ఉదయం ఏడుగంటల నుండే సూర్యుడు ప్రతాపం చూపిస్తూ ఉన్నారు. మరో వారం పాటు అధిక ఉష్ణోగ్రత ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలి. కొబ్బరి నీరు, మజ్జిగ, తేలికపాటి ఆహారం, నిత్యం నీరు తాగుతూ ఆరోగ్యాన్ని, వడదెబ్బ నుండి రక్షించుకుందాం.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## తమిళిసై రాజకీయాలు

గవర్నర్‌గా ఉన్నన్నాళ్లు బి.ఆర్.ఎస్ నాయకులతో ఏనాడో సఖ్యతతో వ్యవహరించలేదు.అయినదానికి కానిదానికి వారితో గిల్లికజ్జాలు పెట్టుకుని వివాదస్పద వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. గవర్నర్‌లా కాకుండా బిజెపి మనిషిలా పనిచేసి ఎన్నో రాజకీయాలు చేశారు.ఇప్పుడు బిజెపి ప్రచారం చేయడం కోసం మరోసారి తెలంగాణకు వచ్చి రాజకీయాలు మాట్లాడుతున్నారు. బి.ఆర్ఎస్ కాంగ్రెస్‌పార్టీలను విమర్శిస్తున్నారు. గవర్నర్ పదవికి మాయని మచ్చ తమిళిసై. ఎంత తిరిగినా బిజెపికి ఓట్లుపడవు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## బీమా పథకాలు అందుబాటులో ఉంచాలి

బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డిఎఐ ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా వయోధికులను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించి రక్షణను పెంపొందించడానికి ఆరోగ్య బీమా పాలసీలను తీసుకునే వ్యక్తులకు 65 యేళ్ల వయస్సు పరిమితిని తొలగించినది. ఇది అత్యంత హర్షించదగ్గ విషయం. ప్రజలు సమగ్రఆరోగ్యవైద్య సదుపాయాలు పొందుటకు విశేషంగా తోడ్పడుతుంది.ప్రీమియం చెల్లింపుల విషయంలో కూడా ఈ సంస్థ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలి. అనారోగ్యంగా ఉన్నవారికి బీమా పథకాలు బాగా ఉపయోగపడతాయి.అంతేకాక కార్పొరేట్‌హాస్పిటల్లో చికిత్సలకు కూడా నియంత్రణ పెట్టాలి. ఒక రోగచికిత్సకు ఒకే విధమైన ఫీజును అన్ని హాస్పిటల్‌లో ఉండేటట్టు చూడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## ఇవిఎంల తనిఖీ అవసరం

ఓటు వేయడం పౌరుల కనీసకర్తవ్యం అంటూ ప్రకటనల జోరుతో ఎన్నికల కమిషన్ ఊదరగొట్టడం చెప్పుకోవడానికి బాగానే ఉంది.అయితే ఎన్నికలలో అరకొర ఏర్పాట్లు వలన ప్రజలు ఓటు వేసేందుకు ఎన్నో దురవస్థలు అనుభవించడం ఎంతో బాధాకరం. ఇందుకు గత సార్వత్రిక ఎన్నికలే నిదర్శనం. ఇవిఎంలలో కొన్ని పని చేయకపోవడం, ఒక గుర్తుకు ఓటు వేస్తే రశీదుయంత్రంలో మరొక గుర్తు ప్రత్యక్షం కావడం, 40 శాతంపైగా ఇవిఎంలలో సాంకేతిక లోపాల కారణంగా పోలింగ్ ఆలస్యమై రాత్రి 8గంటల వరకు సాగడంతోపాటు ఓట్లు గల్లంతు బాగోతాలు కోకొల్లలు. అలాగే కొందరు చూపుడు వేలి మీద సిరా చుక్కను ఎంత సులువుగా తుడిచివేసి మరో ఓటును చేయవచ్చో,వీడియోలు తీసి ఫేస్‌బుక్, యూట్యూబ్, టెలిగ్రామ్ వేదికలుగా సామాజిక మాధ్యమాలలోచేశారు.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## జీవితం సినిమా కాదు

వై.యస్.రాజశేఖర్‌రెడ్డిని చిరంజీవి,జగన్‌మోహన్ రెడ్డిని పవన్ కళ్యాణ్ ఓడించలేక చతికిలబడ్డారు. రీల్ లైఫ్‌లో వీరిద్దరు పది మంది మెలికలు తిరిగిన రౌడీలను కొట్టిపడేసినవారు. రియల్ లైఫ్‌లో మాత్రం ఒకే ఒక్కరితో పోరాడి గెలవలేకపోయారు. నిజ జీవితంలో అనుకున్నవి అనుకున్నట్టు ఎప్పుడూ జరగవు. సినిమాల్లోలా ఏదీ అంత సులభంగా లభించదు. సినిమా అనేది ఒక మాయా ప్రపంచం.ఆ ప్రపంచంలో జరిగేవన్ని మాయలు, మోసాలు, అవాస్తవాలు అసహజాలు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## బస్ షెల్టర్‌లు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ తూర్పు వైపు నెలకొన్న ఉప్పల్ ప్రాంతం వరంగల్, జనగామ,భువనగిరి జిల్లాప్రజలు,ఘట్కేసర్ చుట్టుపక్కల పట్టణ,గ్రామీణ ప్రజలు హైదరాబాద్ నగరానికి చేరుకోవాలంటే ఏకైక మార్గం ఉప్పల్ డిపో మాత్రమే. కనుక విపరీత రద్దీతో పాటు ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుంది.కానీ అదిఏమి శాపమో కానీ ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణం నత్తనడకగా కొనసాగుతుంది. కేవలం హైదరాబాద్ నగరం నుంచి ఉప్పల్ చేరుకునేందుకు పాత బస్ స్టేషన్ ఉంది. నగరానికి వెళ్లే దారిలో ఉప్పల్ బస్‌స్టాప్ వద్ద బస్ షెల్టర్ లేదు.అక్కడే యూటర్న్, ఒక మల్టీప్లెక్స్ పెట్రోల్ బంక్ ఉన్నాయి.వృద్ధులు,రోగులు, స్త్రీలు బస్సుల కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# త్రిముఖ పోటీలో జోరుమీదున్న కాంగ్రెస్

కొలను వెంకటేశ్వర రెడ్డి

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది. ఈ నెల 13న పోలింగ్ నిర్వహించి, జూన్ 4న ఫలితాలు వెల్లడించడానికి అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ఎన్నికల ప్రచారం ఇప్పటికే ఊపందుకుంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మండే ఎండలను లెక్క చేయకుండా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. కులాలు, మతాలు, వర్గాల ప్రాతిపదికన అన్ని పార్టీలు స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను నిలబెట్టడంలో ఆచీతూచీ వ్యవహరించాయి. ఎవరికి వారుగా గెలుపుపై గంపెడాశతో ప్రజల్లోకి వెళుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిలు నువ్వా- నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీల అమలు ప్రభావంతో ప్రజలమద్దతు కూడగట్టుకోవాలని చూస్తుండగా, బిజెపి ప్రధాని మోడీ ప్రభావం, అయోధ్య రామమందిరంపై ఆశ పెట్టుకొని ప్రచారం సాగిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన బిఆర్ఎస్ తిరిగి తన ప్రాతినిధ్యాన్ని పదిలపర్చుకోవడం కోసం పాకులాడుతోంది. పార్టీ అధినేత కెసిఆర్, ఆయన తనయుడు కెటిఆర్, అల్లుడు హరీశ్‌రావు ప్రభుత్వ వైఫల్యాలంటూ ప్రచారం సాగిస్తున్నారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల సందడి ప్రారంభమైన తర్వాత ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరుగుతోంది. శాసనసభ ఎన్నికల్లో 39.4 శాతం ఓట్లతో 64 స్థానాలు కైవసం చేసుకొని అధికారం చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ గత నాలుగు నెలల్లో తన ప్రభవాన్ని పెంచింది. ప్రజా విశ్వాసం చూరగొంటుంది. పాలకుల పనితీరుతో గ్రామీణ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటుంది. రాష్ట్రంలోని అధికశాతం ముస్లిం సామాజిక వర్గం కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తోంది. మహిళల్లో 42 శాతం, పురుషుల్లో 37శాతం మంది కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు సానుకూల ఫలితాలు వీస్తున్నాయి. అత్యధికులైన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ గూటికి వస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో 42 శాతం మంది, పట్టణాల్లో 37శాతం మంది కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నారు. బిజెపి అయోధ్య రామ మందిరం, ప్రధాని మోడీ ప్రభావంపై ఆశ పెట్టుకుంది. 2018 శాసనసభ ఎన్నికల్లో బిజెపి ఏడు శాతం ఓట్లు మాత్రమే సాధించింది. అనంతర పరిణామాల్లో పార్టీ పుంజుకుంది. 2023 డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 14 శాతం ఓటర్లను ఆకట్టుకొని 8స్థానాలను కైవసం చేసుకుంది.మరో 19స్థానాల్లో రెండవ స్థానంలో నిలబడింది. దీంతో ఈ పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకోవాలనే పట్టుదలతో కార్యరంగంలోకి దూకింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల పరిధిలో అభ్యర్థుల గెలుపుకోసం జాతీయ నాయకత్వాన్ని రంగంలోకి దింపింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 31 శాతం ఓట్లతో 39



స్థానాలకే పరిమితమైన బిఆర్ఎస్ ఒక రకంగా చెప్పాలంటే చతికిలపడిపోయింది. ఒక దశలో అభ్యర్థుల ఎంపిక పార్టీకి సవాల్‌గా మారింది. పలువురు సీనియర్లు పార్టీని వీడటం, జిల్లాల స్థాయిలో నాయకత్వం బలహీనపడటం, గెలిచిన ఎమ్మెల్యేలు కూడా పార్లమెంటు ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధపడకపోవడం, రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి వ్యతిరేక పవనాలు వీచడం లాంటి పరిణామాలు బిఆర్ఎస్‌ను ఇబ్బందికి గురి చేసింది. చివరగా అధికారంలో ఉన్నంత కాలం గడప దాటని పార్టీ అధినేత అంతా తానై ప్రచారం సాగిస్తాననే హామీ ఇవ్వడంతో అభ్యర్థులు పోటీకి నిలబడ్డారు.గత ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం బిఆర్ఎస్‌వైపు ప్రతికూల పవనాలు వీచడానికి ప్రధాన కారణాలయ్యాయి. బిజెపి పక్షాన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్‌షా తెలంగాణ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పక్షాన ప్రచారంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పక్షాన పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు బస్‌యాత్ర ప్రారంభించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, బిఆర్ఎస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం సాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులతోపాటు ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులో ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభలకు జనం తండోపతండాలుగా కదలి వస్తున్నారు. ఆయన ప్రసంగాలు యువతలో జోష్‌ను నింపుతున్నాయి. విపక్షాలపై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టడంలో రేవంత్ దిట్ట అనే పేరు వాడవాడలా వినబడుతోంది.కాంగ్రెస్ పట్ల మహిళలు, ముఖ్యంగా యువకులు పెద్దఎత్తున ఆకర్షితులవుతున్నారు. ముస్లిం సామాజిక వర్గం ఏకపక్షంగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతోంది. ఎన్నికల సమరం ముగిసే నాటికి కాంగ్రెస్ బలం మరింత పుంజుకుంటుందని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న సర్వేలు వెల్లడిస్తున్నాయి. కాంగ్రెస్ తర్వాతి స్థానంలో బిజెపి ఉండబోతుందని పేర్కొంటున్నాయి. బిఆర్ఎస్ ఒకటి,రెండు స్థానాలు గెలవడం కూడా కష్టమనే భావన వ్యక్తమవుతోంది. కాంగ్రెస్, బిజెపిలు తమ బలం పెంచుకొనే విధంగా పావులు కదపడం, బిఆర్ఎస్ శ్రేణులు చతికిలపడిపోవడం లాంటి పరిణామాలు సుస్పష్టంగా కనిపిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఉచిత బస్ ప్రయాణం, 200ల యూనిట్ల వరకుఉచిత కరెంటు, 500ల రూపాయలకే గ్యాస్‌సిలిండర్ పథకాల అమలుపట్ల గ్రామీణ మహిళలు జేజేలు పలుకుతున్నారు.ఉద్యోగాల భర్తీ, నియామకాల ప్రక్రియ కొనసాగింపుపై యువతలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూల ప్రభావం కనబడుతోంది. రేవంత్‌రెడ్డి పాలన బాగుందని 34శాతం మంది,పరవాలేదని 33శాతం మంది గ్రామీణులు తమ అభిప్రాయంగా తెలియచేస్తున్నారు. చేసిన వాగ్దానాలు నెరవేర్చగలరనే నమ్మకాన్ని 38శాతం మంది వ్యక్తం చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో పోల్చుకోలేమని, ఈ ప్రభుత్వం పట్టుదలతో, ప్రజాసమస్యలపట్ల స్పందిస్తుందని గ్రామీణులు విశ్వసిస్తున్నారు. ఈ ప్రభావం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో సుస్పష్టంగా కనిపిస్తోంది. ●

# మూడో దశ ఎన్నికలకు ప్రచారం సమాప్తం

### రేపటి పోలింగ్‌కు సర్వం సిద్ధం



**న్యూఢిల్లీ, మే 5:** సార్వత్రిక ఎన్నికల్లోమూడో దశ ఎన్నికలకుగాను ప్రచారంనేటితో పరిసమాప్తం అయింది. రాజకీయ నాయకులు తమతమ ర్యాలీలనుంచి వెనక్కి వస్తున్నారు. పదిరాష్ట్రాల్లోని 94 నియోజకవర్గాల్లో మంగళవారం పోలింగ్‌జరుగుతుంది. దాద్రా నాగర్ హవేలి, డయ్యుడామన్‌లలో కూడా ఇదేరోజు పోలింగ్ జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లో హైలెవెల్ రాజకీయ యుద్ధం కొనసాగుతోంది. రోడ్‌షోలు, ఇంటింటిప్రచారాలతో పోటాపోటీ ప్రచారం చేసుకున్న అభ్యర్థులు తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు.మొత్తం 1351 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానిమోడీసైతం చివరిరోజు యుపిలోనే గడిపారు. రాజకీయ ర్యాలీల్లో పాల్గొన్న మోడీ ఇట్టావా, ధౌరాహ్రా నియోజకవర్గాల్లో పర్యటించారు. సాయంత్రం అయోధ్యలో నిర్వహించే ర్యాలీతో ప్రధాని పర్యటన ముగుస్తుంది. సుగ్రీవ్‌కోట ప్రాంతం నుంచి లతాచైక్ వరకూ సాగుతుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోపాటు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి కూడా బదౌన్ రోడ్‌షోలో పాల్గొన్నారు. కౌశాంబిలో కాంగ్రెస్‌యుపి ఇన్‌ఛార్జి అవినాష్ పాండే ర్యాలీ నిర్వహించారు. మంగళవారం పోలింగ్‌ఝరిగే నియోజకవర్గాలు సంభల్, హత్రాస్, ఆగ్రా, ఫతేపూర్‌సిక్రీ, ఫిరోజాబాద్; మైయిన్‌పురి, ఈట్టాహ్, బదౌన్, ఓవ్‌న్లా,బరేలి నియోజకవర్గాలున్నాయి. మధ్యప్రదేశ్‌లోకూడా ఎన్నికల ప్రచారం సాయంత్రం ఆరుగంటలతోముగిసింది. తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాలు మూడో విడత ఎన్నికలకు వస్తున్నాయి. ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఏడు గంటలవరకూ ఈనెల ఏడో తేదీ పోలింగ్ జరుగుతుంది. ఛత్తీస్‌ఘర్‌లో ప్రచారం ఐదు గంటలతో ముగి సింది. ఏడు పార్లమెంటరీ నియోజకవర్గాలు మూడోదశ పోలింగ్‌లోకి వచ్చాయి. పార్టీ లఅభ్యర్థులు ఓటర్లను ఇంటింటికీ కలుస్తున్నారు. మూడో దశలో గుజరాత్‌లోని గాంధీనగర్‌నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మధ్యప్రదేశ్ గుణ నుంచి జ్యోతిరాదిత్య సింధియా, బిజెపి రెబెల్‌నేత కెఎస్ ఈశ్వరప్ప షిమోగానుంచి, మెయిన్‌పురినుంచి అఖిలేష్ సతీమణి డింపుల్ యాదవ్, విదిశానుంచి ఎంపి మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్,బారామతినుంచి సుప్రియా సూలేలు పోటీలో ఉన్నారు. మూడోదశలో బిజెపి, కాంగ్రెస్, సమాజ్‌వాది, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులమధ్యనే పోటీ ప్రధానంగా సాగనుంది.

# తండ్రికొడుకులిద్దరూ లైంగిక వేధింపుల్లో 'కింగ్'లే..



**బెంగళూరు, మే 5:** కర్ణాటకలో కలకలంరేపుతున్న ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపులకేసులో సిట్ దర్యాప్తుదిశగా కీలక అడుగులువేసింది. ప్రధాన నిందితుడు హసన్ సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ కోసం ఇప్పటికే లుక్‌ఔట్ నోటీసులు జారీ అయ్యాయి. ఆయన తండ్రి జెడిఎస్ ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణను అరెస్టు చేసారు. అరెస్టుకు ఒక మహిళ కిడ్నాప్‌కేసును ప్రాథమిక కారణంగా చూపించారు. రేవణ్ణ దరఖాస్తు చేసుకున్న మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను బెంగళూరులోని ప్రజాప్రతినిధుల న్యాయస్థానం నిరాకరించింది. ఈ తీర్పురాగానే బెంగళూరు మాజీ ప్రధాని దేవెగౌడ నివాసంలో ఉన్న రేవణ్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు రేవణ్ణ ఇప్పటికే మహిళలపై అత్యాచారం కేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. బాధితులు ఐదారు వందలమందివరకూ ఉంటారని అనుమానిస్తున్నారు. రేవణ్ణ సతీమణి భవాని రేవణ్ణకూ సిట్ అధికారులు నోటీసులు జారీచేసారు. హసన జిల్లా హోళెనరసీపురలో భావానిలేని సమయంలో మహిళలపై అత్యాచారానికి పాల్పడినట్లు నమోదయిన కేసులో ఈ నోటీసులు జారీచేసారు. అంతకుముందు లైంగిక దౌర్జన్యాలకు గురైన బాధిత మహిళలను పోలీసులు హసనలోని రేవణ్ణ నివాసానికి తీసుకొచ్చి విచారించారు. రేవణ్ణ నివాసంలో సహాయకురాలిగా ఉంటున్న ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపడుతున్నారు. ఈకేసులో ఏ1గా రేవణ్ణ ఎ2గా ఆయన కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణ ఉన్నారు. ప్రజ్వల్‌రేవణ్ణ కేసులో విచారణ వేగవంతం చేయాలని సీఎం సిద్ధరామయ్య సిట్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే బ్లూకార్నర్ నోటీసులుజారీచేసి తక్షణమే ఆతనిని బంధించాలని ఆదేశించారు. ప్రజ్వల్‌రేవణ్ణకు సంబంధించినకేసుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం సిద్ధరామయ్యకు లేఖరాసారు. బాధితుల మనుగడకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈపరిణామాలతో దేవెగౌడ మనస్థాపంతో అస్వస్థతకు గురయ్యారు. కాగా ప్రధాన నిందితుడు ప్రజ్వల్ జర్మనీ నుంచి దుబాయ్‌కి అక్కడి నుంచి హంగేరీలోని బుడాపెస్ట్‌కి వెళ్లినట్లు సిట్ గుర్తించింది. రేవన్న , ప్రజ్వల్‌ల నివాసాలలో సిట్ అధికారులు సోదాలు నిర్వహించి, పలు ఆధారాలను సేకరించారు.

## ఎన్నికల ముందు ఉగ్రదాడులన్నీ బిజెపి ఎన్నికల స్టంట్

### పంజాబ్ మాజీ సీఎం చరణ్‌జీత్‌సింగ్ చన్ని



**అమృత్‌సర్, మే 5:** జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో భారత వాయుసేన కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడికేవలం బిజెపి సృష్టించిన ఎన్నికల స్టంట్ అని ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి ఆడుతున్న నాటకమని పంజాబ్ మాజీ సీఎం చరణ్‌జీత్‌సింగ్ చన్ని ఆరోపించారు. ఇవేమీ ఉగ్రదాడులు కాదని, ఇదంతా ఎన్నికల స్టంట్ అని, బిజెపికి ఎన్నికల్లో ఇలాంటివి అలవాటేనని అన్నారు. ఈదాడుల్లో ఎలాంటి నిజం లేదని బిజెపి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నదని మాజీ సీఎం ధ్వజమెత్తారు. ఎన్నికల్లో గెలుపు కోసం బిజెపి ఇలాంటి సంఘటనలు సృష్టిస్తున్నదని బిజెపి ఎన్నికల్లో గెలుపు అవకాశాలను మరింత పెంచుకునేందుకు ముందుగానే రూపొందించిన నాటకమని చన్నీ దుయ్యబట్టారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఇలాంటి స్టంట్లు ప్లేచేస్తుంటారని, ఇదేవిధంగా గత సార్వత్రిక ఎన్నికల్లో కూడా రాజకీయ స్టంట్లు జరిగాయని గుర్తుచేసారు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌జిల్లాలో వాయుసేన కాన్వాయ్‌పై జరిగినదాడిలో ఒకరు మృతిచెందగా నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. తీవ్రగాయాలపాలయిన వారిలోకూడా ఒకరిపరిస్థితి విషమంగా ఉందని వాయుసేన వర్గాలుతెలిపాయి. దాడి తర్వాత ఉగ్రవాదులు అడవుల్లోకి పారిపోయినట్లుతెలుస్తోంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ దాడిని ఖండించారు. పిరికిపందల చర్యగా అభివర్ణించారు.

# నిజ్జర్ హత్యకేసు దర్యాప్తు వేగవంతం

### కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో



**టొరంటో, మే 5:** కెనడాలో చట్టబద్ధమైన పాలన ఉందని ఆదేశ ప్రధాని జస్టిన్‌ట్రూడో అన్నారు. తమ దేశం స్వతంత్ర బలమైన న్యాయవ్యవస్థను కలిగి ఉందన్నారు. తమ పౌరులను రక్షించడమే ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకేసులో ముగ్గురు నిందితుల అరెస్టు వ్యవహారంపై స్పందించారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని ట్రూడో తెలిపారు. కెనడాలో ఉన్నప్రతి వ్యక్తికి భద్రతతో జీవించే హక్కు ఉందన్నారు. వివక్షా పూరిత హింసాయుత వాతావరణం నుంచి రక్షణ వారి హక్కు అని వ్యాఖ్యానించారు. నిజ్జర్‌వ ృతి తర్వాత కెనడాలోని ఒక వర్గం అభద్రతతో జీవిస్తోందని చెప్పారు. నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ గత ఏడాది సెప్టెంబరులో ట్రూడో చేసిన నిరాధారారోపణలు తీవ్ర దుమారానికి దారితీసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇరుదేశాలు మధ్య సంబంధాలు క్షీణించాయి. తాజాగా నిజ్జర్ కేసులో భారత్‌కు చెందిన ముగ్గురునిందితులు కరణ్‌ప్రీత్‌సింగ్ కమల్‌ప్రీత్‌సింగ్, కరణ్‌బ్రార్‌ను కెనడా పోలీసులు అరెస్టుచేసారు. ముగ్గురు నిందితులకు పాక్‌లోని ఐఎస్ఐతో సంబంధాలున్నట్లు భారత్ అనుమానిస్తోంది. కొంతమంది గ్యాంగ్‌స్టర్లు కెనడాలో ఉంటూ భారత్‌లో తమ నేరాలను కొనసాగిస్తున్నారు. ఎన్ఐఎ నిందితులుగా ఉన్న చాలా మంది ఆదేశంలో స్థిరపడినట్లు పలు సందర్భాల్లో బహిర్గతం అయింది. భారత వ్యతిరేక, ఖలిస్థానీ అనుకూల కార్యకలాపాలు సాగించేందుకు వారికి పాక్ ఐఎస్ఐనుంచి నిరంతరంనిధులు అందుతున్నట్లు సమాచారం. దీనిగురించి పలుసార్లు అనేకాధారాలు ఇచ్చినా కెనడా ప్రభుత్వం కానీ అక్కడి పోలీసులనుంచి కానీ ఎలాంటి మద్దతు రాలేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తాజా కేసులో మాత్రం ఎలాంటి ఆధారాలు లేకుండానే భారతప్రభుత్వంపై కెనడా నిందలువేస్తోంది. ఖలీస్థాన్ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించి జరుగుతున్న పరిణామాలు త్వరలో ఎన్నికలు జరిగే కెనడాలోని అంతర్గత రాజకీయాల కారణంగా తలెత్తుతున్నవని విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ అన్నారు. వాటిల్లో భారత్‌కు ఎలాంటి సంబంధంలేదన్నారు. ట్రూడో తరచూ భారత్‌ను విమర్శిస్తుండటంపై ఆయన పైవిధంగా వ్యాఖ్యలు చేసారు.

## ప్రాణాలు హరించిన సోషల్‌మీడియా పోస్టు



**క్విటో(ఈక్వెడార్), మే 5:** ఇన్‌స్టాగ్రామ్‌లో పాపులర్ అయిన హీరోయిన్‌కు ఆమెచేసిన పోస్టే ఆమెకు ప్రాణాలకు ముప్పుతెచ్చింది. తనకోసం గాలిస్తున్న హంతకులకు చిరునామా ఇచ్చినట్లయింది. కొద్దిసేపట్లోనే ఆమెపై దుండులు కాల్పులు జరిపారు. ఈ ఘటన ఈక్వెడార్‌లోజరిగింది. అత్యంత నాటకీయంగా మోడల్ లాంటిపరాగా గోయ్‌బురో హత్యకు దుర్రైంది.లాండీ పరాగా ఈక్వెడార్‌లోని ఓ రెస్టారెంట్‌లో భోజనంచేస్తున్న ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. దాంతో ఆమోడల్‌ను చంపడానికికాపుకాసిన ఇద్దరు దుండగులు ఆపోస్టుద్వారా ఆమె ఎక్కడ ఉన్నదీ తెలుసుకున్నారు. వెంటనే ఆరెస్టారెంట్‌కు చేరుకున్నారు. లాండీ తన స్నేహితుడితో మాట్లాడుతుండగా దుండగులు తుపాకులతో లోపలికి ప్రవేశించి ఆమెపై కాల్పులుజరిపారు. దీనితో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈఘటనకు సంబంధించినదృశ్యాలు సిసి కెమేరాలో రికార్డు అయ్యాయి. లాండీ పరాగా మిస్ ఈక్వెడార్ కంటెస్టెంట్. ఆమె మాదకద్రవ్యాల డీలర్ లియోనార్డో నోరెరోతో అఫైర్ ఉన్నట్లు సమాచారం. గత ఏడాది జైలులో జరిగిన ఓ ఘటనలో ఆతడుప్రాణాలు కోల్పోయాడు. నోరెరో భార్య ఈ హత్యకు కుట్ర పన్నినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



## బ్రెజిల్‌ను ముంచెత్తిన వరదలు

### 70 మంది మృతి, 70వేలమంది నిరాశ్రయులు

**బ్రాసిలియా, మే 5:** భారీ వర్షాలు బ్రెజిల్‌ను ముంచెత్తాయి.భారీకుంభ వృష్టి కాస్తా వరదల రూపంలో బ్రెజిల్‌ను ముంచెత్తుతున్నాయి. దేశ దక్షిణప్రాంతంలోని రియోగ్రాండ్ డి సుల్‌రాష్ట్రం అతలాకుతలం అయింది. సుమారు60 మంది మృతిచెందారు. మరో 70 మందివరకూ గల్లంతయ్యారు.సుమారు 70వేలమంది నిరాశ్రయులయ్యారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించారు.గత 80ఏళ్లలో ఈస్థాయిలో వరదలు ముంచెత్తడం ఇదే తొలిసారి అని అక్కడి వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ ఏడాది బ్రెజిల్‌ను కుదిపేసిన నాలుగో విపత్తు ఇది. జులై సెప్టెంబరు, నవంబరులోనూ వరద లవల్ల 75 మంది మృత్యువు పాలయ్యాయరు. తాజాగా కొన్ని ప్రాంతాల్లో నమోదయిన వర్షపాతం 150 ఏళ్లనాటిరికార్డు స్థాయిని దాటిందని బ్రెజిల్ జియోలాజికల్ సర్వీస్ వెల్లడించింది. చాలాప్రాంతాల్లో తాగునీటి విద్యుత్ సమాచార వ్యవస్థలు స్తంభించిపోయాయి.

ఫలితంగా ఆయా ప్రాంతా ల్లో పరిస్థితిని అంచనావేయడం కష్టంగా మా రింది. ప్రభుత్వం పెద్దఎత్తున సహాయక చర్యలు చేపట్టింది. సైన్యాన్ని రంగంలోకి దించింది.


# నేను కూడా స్కూలులో బెత్తం దెబ్బలుతిన్నా..!

### బాల్యం గుర్తుచేసుకున్న సుప్రీం సిజెఐ



**ఖాట్మండు, మే 5:** పాఠశాలల్లో చిన్నారులపై ఉపాధ్యాయులు చేయిచేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. కానీ కొన్నేళ్లక్రితం విద్యనభ్యసించిన వారికి మాత్రం ఇది సాధారణమేనని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ చెప్పారు. తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో బెత్తం దెబ్బలు తిన్నారట. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించడం గమనార్హం. ఆరోజును ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపారు. జువైనల్‌జెస్టిస్ అంశంపై నేపాల్‌లో జరిగే సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తన బాల్యం గుర్తుచేసుకున్నారు. పిల్లలతో ఉపాధ్యాయుల ప్రవర్తనా విధానం వారి మనసుపై లోతైన ప్రభావం చూపిస్తుందని అదివారికి జీవితాంతం గుర్తుండిపోతుందని జస్టిస్ డివైచంద్రచూడ్ అన్నారు. తాను ఐదవ తరగతి చదువుతున్న రోజుల్లో జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ ఆసమయంలో క్రాఫ్ట్ నేర్చుకుంటున్నానని, అసైన్‌మెంట్ కోసం అవసరమైన సైజుగల సూదులను తీసుకురాలేదు. ఈ విషయం తెలుసుకుని మా టీచర్‌నాపై ఆగ్రహం వ్యక్తంచేసారు. బెత్తంతో నాచేతిపై బలంగా కొట్టారు. చేతిపై కొట్టకుండా మరెక్కడైనా కొట్టమని ఎంతో వేడుకున్నా. దెబ్బలకు నాకుడి చేయి కందిపోయింది. అవమానంతో పది రోజులవరకూ ఎవరికీ చేతిని చూపించుకోలేదని అన్నారు. కొంతకాలంతర్వాత గాయం నయమైందని, కానీ ఆసంఘటన నాపై ఎంతోప్రభావం చూపించిందని, ఇప్పటికీ ఏదైనా పని చేస్తున్నపుడు గుర్తుకు వస్తున్నదన్నారు. చట్టపరమైన సంఘర్షణల్లో చిక్కుకున్న బాలల బలహీనతలు ప్రత్యేక అవసరాలను గుర్తించాలన్నారు. ముఠాల ద్వారా చిన్నారులు నేర కార్యకలా పాల్లోకి బలవంతంగా వెళుతున్న విషయాన్ని పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. దృష్టిలోపం ఉన్న పిల్లలతో వ్యవస్థీకృత నేర బృందాలు ఎలా భిక్షాటన చేయిస్తున్నాయో చూస్తూనే ఉన్నామని యుక్తవయసు పిల్లలు దివ్యాంగులకు కూడా ఈ ముప్పు ఉందని అన్నారు.

# నిద్రపోయిన స్టేషన్‌మాస్టర్.. నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్ రైలు!



**లక్నో, మే 5:** విధుల్లో ఉన్న స్టేషన్‌మాస్టర్ నిద్రలోకి జారుకోవడంతో సిగ్నల్ లేక ఓ ఎక్స్‌ప్రెస్ రైలు దాదాపు అరగంటపాటు నిలిచిపోయింది. ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా సమీపంలోని ఉడిమోర్ జంక్షన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారుల వివరాల ప్రకారం పట్నా–కోటా మధ్య రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 3న ఉడిమోర్ జంక్షన్ చేరుకుంది. అయితే.. అప్పటికే అక్కడున్న స్టేషన్‌మాస్టర్ నిద్రలోకి జారుకున్నాడు. మరోవైపు గ్రీన్‌సిగ్నల్ లేకపోవడంతో రైలును లోకోపైలెట్ అక్కడే నిలిపేశాడు. స్టేషన్‌మాస్టర్‌ను మేల్కొలిపేందుకు అనేక సార్లు హారన్ కొట్టినట్లు సమాచారం. అప్పటికే రైలు అక్కడ దాదాపు అరగంటపాటు నిలిచిపోవడంతో ప్రయాణికులు అసహనానికి గురయ్యారు. విధుల్లో నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించిన ఆగ్రా డివిజన్ రైల్వే అధికారులు.. స్టేషన్ మాస్టర్ నుంచి వివరణ కోరారు. అనంతరం తగు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆగ్రా రైల్వే డివిజన్ పిఆర్ఒ ప్రశస్తి శ్రీవాస్తవ ఓ వార్తా సంస్థకు తెలిపారు. స్టేషన్‌మాస్టర్ తన తప్పును అంగీకరించాడని, తప్పిదానికి క్షమాపణ చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తన తోపాటు డ్యూటీలో ఉన్న పాయింట్‌మెన్ ట్రాక్ తనిఖీకి వెళ్లడంతో.. తాను స్టేషన్‌లో ఒంటరిగా ఉన్నట్లు తెలిపాడని వెల్లడించాయి.

# 'పోల్' పదనిసలు



అయోధ్యలో ప్రధాని రోడ్‌షో సందర్భంగా ఆయన కటౌట్లు, సిఎం ఆదిత్యనాథ్ కటౌట్లతో రోడ్లన్నీ నిండిపోయిన దృశ్యం

## నియోజకవర్గ ఓటర్లకు డిగ్గీరాజా లేఖ



**న్యూఢిల్లీ, మే 5:** దిగ్విజయ్‌సింగ్ తాజాగా సోషల్ మీడియా ఎక్స్ హ్యాండిల్‌లో రాజ్‌గఢ్ ప్రజలకు భావోద్వేగ లేఖ రాశారు. దానిలో ఆయన నేను నా తండ్రి మరణించాక ఇంజనీరింగ్ పట్టా పుచ్చుకుని రాజ్‌గఢ్ వచ్చాను. నాడుఇక్కడి ప్రముఖుడు కస్తూర్ చంద్‌జీ కఠారీని కలుసుకున్నాను. అప్పుడు ఆయన నాతో ప్రతి వ్యక్తి జీవితంలో 12 లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. కుటుం బాన్ని పోషించేంతటి సంపాదన ప్రతి వ్యక్తికి అవసరమని అలాగే పొదుపు చేయాలని, నగలు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. సొంత ఇంటిని నిర్మించుకోవాలని, ఇవన్నీ సమకూరితే అదృష్టవంతుడివని, అప్పుడు పేరు సంపాదించుకోవాలని వివరిం చారు. నా 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాగే ప్రయత్నించాను. అందులో నేను ఎంతవరకుసక్సెస్ అయ్యానో నేనే అంచనా వేయలేను. సామాన్యులు మాత్రమే అలా చేయగలరు. ఇవి నా జీవితంలో చివరి ఎన్నికలు. వీటిలో నేను ఎంతవరకు విజయం సాధిస్తానో మీరే నిర్ణయించాలి అని పేర్కొ న్నారు. మే 7వ తేదీన రాజ్‌గఢ్ లోక్‌సభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. దిగ్వి జయ్‌సింగ్ 10 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నారు. 1980, 90వ దశకంలో రాజ్‌గఢ్ నుండి పార్లమెంటుకు ప్రాతినిథ్యం వహించారు. ఇప్పుడు మూడు దశాబ్దాల తర్వాత తన సొంత ప్రాంతం నుంచి ఎన్నికల బరిలో దిగారు. ఈ ఎన్నికలు దిగ్విజయ్ సింగ్‌ప్రతిష్ఠకే కాదు, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ భవిష్యత్తుకు కూడా కీలకం కానున్నాయి.

## ఓట్ల కోసం కాంగ్రెస్ నిప్పుతో చెలగాటం: రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, మే 5:** ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ హిందూ, ముస్లింల మధ్య చీలిక తీసుకొచ్చి నిప్పుతో చెలగాటమాడుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీలో పస లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నేతలు హిందూ, ముస్లిం మధ్య చిచ్చుపెడుతున్నారని దుయ్యబట్టారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుయుక్తులు పన్నుతోందని, రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు. ముస్లింలను కాంగ్రెస్ కేవలం ఓటుబ్యాంక్‌గా పరిగణిస్తోందని దుయ్యబట్టారు. కేవలం ప్రభుత్వాలను ఏర్పాటుచేసేందుకు కాదు దేశాన్ని నిర్మించేందుకు రాజకీయాలను సాధనంగా చేసుకోవాలన్నారు. రాహుల్‌గాంధీలో ఏ మాత్రం ఫైర్ లేకున్నా, కాంగ్రెస్ మాత్రం నిప్పుతో చెలగాటమాడుతోందన్నారు. ప్రజల్లో భయోత్పాతం సృష్టించేందుకు కాంగ్రెస్ హిందూ, ముస్లింకార్డును ప్రయోగి స్తోందని ఆరోపించారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్‌నేతలు కోరుకుం టున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే వారసత్వ పన్ను విధించాలని కాంగ్రెస్ యోచిస్తోందని ఆరోపించారు. అదే జరిగితే దేశంలో ఆర్థిక మాంద్యం తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్జెంటీనా, వెనిజులా దీన్ని అమలుచేసి తీవ్ర పరిణామాలు ఎదుర్కొన్న విషయం మరువరాదని అన్నారు. ఇదే జరిగితే భారత్ పట్ల పెట్టుబ డిదారుల విశ్వాసం సన్నగిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370 సీట్లను సాధిస్తుందని ఎన్డీయే 400 స్థానాలకుపైగా విజయం సాధిస్తుందని రాజ్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు.

## కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఓడిస్తా: కిశోరిలాల్‌శర్మ



**అమేథి, మే 5:** యుపిలోని అమేథినుంచి బరిలోకి దిగిన కిశోరిలాల్‌శర్మ నియోజకవర్గంలో తాను కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని ఓడిస్తానని అన్నారు. అమేథినుంచి పోటీచేయడమనేది అధిష్టానం నిర్ణయం. నేను స్మృతి ఇరానిని ఓడించడం ఖాయం అని ఇదినేను చేస్తున్న కీలకప్రకటన అని కిశోరిలాల్ చెప్పారు. 1983లో యూత్‌కాంగ్రెస్ ద్వారా తాను ఇక్కడకు వచ్చినట్లు చెప్పిన కిశోరి స్వచ్ఛమైన రాజకీయ నాయకుడినని అన్నారు. లూథియకకు చెందిన శర్మ 1983లో రాజీవ్‌గాంధీతోకలిసి పనిచేయడంతో రాజకీయాల్లోకి వచ్చారు. 1991లతో రాజీవ్‌గాంధీ తర్వాత అతను కెప్టెన్ సతీష్‌శర్మతో కలిసి అమేథిలో పనిచేసారు. తర్వాత సోనియా గాంధీ 1999లో అమేథినుంచి తొలిసారి ఎన్నికల్లో పోటీచేసినపుడు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. కొంతకాలం తర్వాత ఆయన రాయ్‌బరేలి, అమేథి రెండింటికీ ఇన్‌ఛార్జిగా పనిచేసారు.

గాంధీయేతర కుటుంబసభ్యుడిగా అమేథి నుంచి రెండోసారి పోటీకి వచ్చారు. గతంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు కెప్టెన్ సతీష్ శర్మను ఆస్థానానికి నియమించింది. 1970, 1990లలో కొన్నేళ్లు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించినప్పటినుంచి 2019లో రాహుల్ గాంధీ ఓడిపోయేవరకూ అమేథి కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచింది. ఈ సారి జరిగే ఎన్ని కల్లో ఎవరు గెలుస్తారనేది జూన్ నాలుగవ తేదీ తేలిపోతుంది.

## పెరోల్‌పై వచ్చి జెడియు అభ్యర్థికి మద్దతుగా భారీ ర్యాలీ



**పాట్నా, మే 5:** జైలుశిక్షపడిన ఎమ్మెల్యే బీహార్‌లో నితీష్‌కుమార్ పార్టీ అభ్యర్థికోసం పెరోల్‌పై వచ్చి మరీ మెగా రోడ్‌షో నిర్వహించాడు. 15రోజుల పెరోల్‌పై వచ్చిన ఆ మాజీ ఎమ్మెల్యే ఎకా ఎకీ ర్యాలీలో పాల్గొని జెడియు నేతకు బలం ఇచ్చాడు. అనంత్ కుమార్‌సింగ్‌ను బీహార్‌లో అందరూ ఛోటే సర్కార్‌అని పిలుస్తారు. మోకామా నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పాట్నాలోని బియోర్‌సెంట్రల్‌జైలునుంచి ఆదివారం ఉదయమే విడుదలయ్యారు. ఆయనకు స్వాగతం చెప్పేందుకు భారీ ఏర్పాట్లుచేసారు. పూలవర్షం కురిపిస్తూ డప్పువాయిద్యాలతో మారుమోగించారు. పెద్దసంఖ్యలోకార్లుకూడా ఆయనకు కాన్వాయ్‌గా వచ్చాయి. సబ్నీమా గ్రామం నుంచి ప్రారంభించిన రోడ్‌షో బార్హ్ అసెంబ్లీ నియోజకవర్గంవరకూ సాగింది. ముంగేర్ జెడియు అభ్యర్థి లలన్‌సింగ్‌కు మద్ద తుగా ఆయనర్యాలీ నిర్వహించారు. మో కామా, బార్హ్ అసెంబ్లీనియోజకవర్గాలు ముం గేర్ లోక్‌సభ స్థానంలోనే ఉన్నాయి. ర్యాలీలోఛోటే సర్కార్ తన కారుదిగిన వెంటనే భారీ స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఆయనకు మద్దతుగా నినాదాలుచేసారు. లలన్‌సింగ్‌కు సైతం ఈ ర్యాలీలో పెద్దపెట్టున నినాదాలు చేసారు. జైలుశిక్ష పడిన ఈ నాయకుడికి జేజేలు పలికేందుకు భారీ ఎత్తున తరలివచ్చిన జనం గంటలకొద్దీ వేచి ఉన్నారు. 2020లో ఆర్జేడి టికెట్‌పై ఎమ్మెలేనయగా గెలిచారు. ఆయుధాల కేసులో ఆయనకు శిక్షపడింది. పదేళ్ల జైలుశిక్షను అనుభవిస్తున్నారు.

# నేడు ఇ సెట్-2024 పరీక్ష

## రేపటి నుంచి ఇంపి సెట్ పరీక్షలు ప్రారంభం

## 11 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ (సెట్స్) నేటి(సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా నేడు (సోమవారం) .. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2024 పరీక్షను నిర్వహించనున్నారు. ఇంజినీరింగ్‌లోని .. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ ఈ, ఈఈఈ, సివిల్, ఎంఈసీ, సీహెచ్ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలను తీసుకోనున్నారు. పరీక్ష నిర్వహణ కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 99 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వ హించ నున్నారు. 24,272 మంది దరఖాస్తు చేసుకున్నారు. నిమిషం నిబంధనను అమలు చేయనున్నారు.

**రేపటి నుంచి 11 వరకు .. ఇంపి సెట్-2024 పరీక్షలు**

రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షలు రేపటి(మే 7) నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. అపరాధ రుసుంతో ఈఏపీ సెట్‌కి దర ఖాస్తు చేసుకోవడానికి ఆదివారం గడువు ముగిసింది. గత ఏడాది వరకు ఎం సెట్ పేరుతో నిర్వహించిన పరీక్షకు 3,20,683 దరఖాస్తులు రాగా .. ప్రస్తుతం ఈఏపీ పేరుతో నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి గతం కంటే 34 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈఏపీ సెట్-2024కి గత శనివారం సాయం త్రం వరకు ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,54,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. రెండింటికి కలిపి ఇప్పటివరకు 345 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 3,54,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంపి సెట్-2024కి సంబంధించి అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 7, 8 తేదిల్లో నిర్వహించ నున్నారు. మే 9 నుంచి 11 వరకు ఇంజినీరింగ్ పరీక్షలను నిర్వహించనున్నారు.



ఎర్రగడ్డ వాసవి బృందావనం అపార్టుమెంటువాసులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# ఓటు వేయడం, వేయించడం అందరి బాధ్యత

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మే 5, ప్రభాతవార్త:** ఓటు హక్కు మన అందరి బాధ్యత, ఓటు వేయడం, వేయించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ వాసవి బృందావన్ అపార్టుమెంటు వాసులతో కలిసి ముచ్చ టించారు. వాసవి బృందావనం అపార్టుమెంటు వాసులు తనకు చాలా ప్రత్యేకం అనీ ఇక్కడ ఎంతోమంది ఆత్మీయులు మిత్రులు ఉన్నార న్నారు. సామూహికంగా అందరు కలిసి ఓటుహక్కు వినియోగించుకోవాలని తర్వాత మీమీ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటే అది మరికొంతమందిని ప్రోత్సహించే దిశగా అవకాశం ఉంటుందన్నారు. ఓటింగ్ శాతం కూడా పెంచాల్సినటువంటి బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశభద్రత, సమగ్రత, అభివృద్ధి కోసం అవినీతిరహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. బిజెపికి ఓటువేసి మోదీని మరోసారి ఆశీర్వదించి తనను మరోసారి సికిందరాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షు రాలు జూటురి కీర్తిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు శివకుమార్, మోహన్‌రెడ్డి, మహేష్, ప్రభాకర్‌రెడ్డి, వాసవి బృందావనం అధ్యక్షుడు వీరయ్య గుప్త, ప్రధాన కార్యదర్శి నామ రవిందర్‌నాథ్, ఉపాధ్యక్షులు సుబ్బరాజు, జాయింట్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కష్టంగా నీట్ కెమిస్ట్రీ ప్రశ్నలు

## ప్రశాంతంగా ముగిసిన నీట్-2024 పరీక్ష

### 557 నగరాల్లో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మెడికల్ ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేష నల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2024 ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించింది. కెమిస్ట్రీ ప్రశ్నలు కొంచెంగా కష్టంగా వచ్చినట్టు పరీక్షకు హాజరైన విద్యార్థులు చెబుతు న్నారు. బాటనీ, జువాలజీ ప్రశ్నలు సాధారణంగా ఉన్నాయని.. ఫిజిక్స్ ప్రశ్నలు సాధారణంగానే ఉన్నట్టు చెప్పారు. అయితే ఒకటి, రెండు ప్రశ్నలు ఔట్ ఆఫ్ సబ్జెక్టు నుంచి వచ్చినట్టు విద్యార్థులు భావిస్తున్నందున వాటిపై ఎన్‌టీఏ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంతోపాటు ఇతర దేశాల్లో నీట్ పరీక్షను నిర్వహించారు. పరీక్షను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించారు. నీట్ పరీక్ష కోస 24 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నట్టు ఎన్‌టీఏ వెల్లడించింది. దేశంలో 557 నగరాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఇతర దేశాల్లోని 14 నగరాల్లోనూ నీట్ పరీక్షను నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యారు. తెలంగాణ నుంచి సుమారు 74వేల మంది దరఖాస్తు చేసుకోగా.. ఏపీ నుంచి మరో 60వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. నిమిషం నిబంధనను అమలు చేశారు. మూడు గంటల ముందు నుంచే .. ఉదయం 11 గంటల నుంచే పరీక్షా కేంద్రంలోనికి విద్యార్థులను అనుమతించారు. సాధారణ దుస్తులతోనే పరీక్షలకు అనుమతించిన నిర్వహకులు. మధ్యాహ్నం 1.30 గంటల తరువాత విద్యార్థులను పరీక్ష కేంద్రాలోనికి అనుమతించలేదు.

# ఉద్యోగం పేరిట నిరుద్యోగికి రూ. 46.19 లక్షల టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన నిందితుడు



సిసిఎస్‌కు చిక్కిన నిందితుడు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన ఓ నిరుద్యోగికి బెంగళూరుకు చెందిన వ్యక్తి బడా కంపెనీలో ఉద్యోగం పేరట ఏకంగా 46.19 లక్షల రూపాయల మేరకు టోకసావేశాడు. ఈ కేసులో నిందితుడిని సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను సి సిఎస్ సైబర్ క్రైం డిసిపి కవిత ఆదివారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు గత ఏడాది టెలిగ్రాంలో వచ్చిన ప్రకటన చూసి బడా కం పెనీలో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఇతనికి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించిన బెంగళూరులోని దొడ్డబెల్లపూర ప్రాంతానికి చెందిన మహేష్ పలు దఫాలు గా హైదరాబాద్ నిరుద్యోగి నుంచి 46.19 లక్షల రుపాయలను కాజేశాడు. దీని తరువాత ఉద్యోగం అదిగో...ఇదిగో...అంటూ కాలాయాపన చేయసాగాడు. దీ నిపై బాధితుడు గత డిసెంబర్ నెలలో సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు విచారణ చేయ గా మహేష్ మోసం వెలుగు చూసింది. నిందితుడిని శనివా రం నాడు బెంగళూరులోని అతని నివాసంలో రెస్టు చేసి, స్థానిక కోర్టులో హాజరుపరిచి హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండుకు తరలించారు. కాగా నిందితుడి వద్ద దోచుకున్న సొమ్ములో నయాపైసా పట్టుబడలే దు. కేవలం మూడు సెల్‌ఫోన్లు మాత్రపై లభించాయి. వీటిని జప్తు చేశారు.

# లైంగికదాడులు చేసేవారికి బిజెపి అండదండలు



గాంధీభవన్‌లో ఆదివారం గాంధీవిగ్రహం వద్ద టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తదితరుల నిరసనదీక్ష

## ప్రజ్వల్‌రేవణ్ణను వెంటనే అరెస్టు చేయాలి

### గాంధీభవన్‌లో నిర్వహించిన నిరసన దీక్షలో

### టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** దేశంలో మహిళలపై లైంగిక దాడులు చేసేవారికి బిజెపి అండదంటలు వుంటున్నాయని పశ్చిమబెంగాల్‌లో రాజ్‌భవన్‌లో బిజెపి నాయకుడిపై స్వాత్తూ ఒక మహిళ కూడా ఇటీవలే ఆరోపణులు చేశారని బిజెపి నేతలే మహిళలపై అత్యధికంగా లైంగికదాడులు చేస్తున్నారని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునితారావు ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆదివారం గాంధీవిగ్రహం వద్ద నిరసనదీక్షలు సునీతారావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెక్స్ కుంభకోణంలో కూరుకుపోయిన ప్రజ్వల్‌రేవన్నను వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. ప్రజ్వల్ రేవన్న జర్మనికి పారిపోయిన విషయం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు తెలిసే జరిగిందని ఆమె ఆరోపించారు. భేటి పడావోభేటి బచావో నినాదం ఇస్తూ మహిళను లైంగికంగా దాడులు చేస్తున్నారని ఆయన తెలిపారు. రేవణ్ణ తండ్రి, కొడుకు నీచమైన సంఘటనకుప పాల్పడుతున్నారని ఆరోపించారు. బయటికి దేశంకుపారిపోయిన రేవన్న అరెస్ట్ చేసి దేశానికి తీసుకురావాలని అని ఆమె డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకురక్షణ కరువైందని అన్నారు. బిజెపికి ఓటువేస్తే ఏమవుతుందో భయంగా ఉందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రిఅమిత్‌షా నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ కూడా మహిళలకు రక్షణ లేకుండా పోయింది. కిషన్‌రెడ్డ బండిసంజయ్ ఈటెల రాజేందర్ ఎం దుకు రేవన్నఘటనపై మాట్లాడరని ఆమె ప్రశ్నించారు. నిర్మలాసీతారామ్ ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నిం చారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నోరు తెరవాలి లేకుంటే 58శాతం మహిళలు మోడికి బిజెపికి ఓటు వేయరని హెచ్చరించారు. కర్ణాటక మహిళలకు న్యాయం జరుగపోతే చెప్పలతో దాడిచేస్తాం అని మోడీ బిజెపికి వ్యతిరేకంగా నినాదలు చేశారు.

# నేటి నుంచి దోస్త్-2024 దరఖాస్తుల స్వీకరణ

**25 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్**

**15నుంచి వెబ్‌ఆప్షన్లు ప్రారంభం**

**జూన్ 3న సీట్ల కేటాయింపు..**

**4 నుంచి 10 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం**

**జూలై 8 నుంచి క్లాసులు ప్రారంభం**

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 దరఖాస్తులను నేటి(సోమవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించ నున్నారు. ఈ నెల 25 వరకు దరఖాస్తులను స్వీకరించ నున్నారు. ఈ నెల 15 నుంచి వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 3న మొదటి విడత సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 3న చేపట్టి.. జూన్ 4 నుంచి 10 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 8 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిష న్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1066 డిగ్రీ కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయని తెలిపారు. ఈ ఏడాది బీఎస్సీలో బయోమెడికల్‌సైన్స్‌తో పాటు బీఏలో హిస్టరీ-ఎకనామిక్స్- పొలిటికల్ సైన్స్, బీఏ- పబ్లిక్ పాలసీ ఎండ్ గవర్నెన్స్, బీకామ్ ఫైనాన్స్ కోర్సును ప్రారంభించనున్నారు. విద్యార్థి ఫోన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్‌తో ఫోన్ నంబర్ లింకు కాకుంటే తల్లి లేదా తండ్రి ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవ డానికి అవకాశం కల్పించారు. ప్రత్యేకంగా వాట్సాప్ నంబ ర్‌ను దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తో పాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూ ట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా చూడవచ్చు.

**మొదటి విడత రిజిస్ట్రేషన్ వివరాలు..**

మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 6 నుంచి 25 వరకు, వెబ్ ఆప్షన్లు మే 15 నుంచి 27 వరకు, మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 3న, ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ 4 నుంచి 10 వరకు. రెండోవిడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 4 నుంచి 13 వరకు.

# గ్యారంటీలపై నిలదీస్తుంటే ఆక్రోశంతోనే మంత్రి ఆరోపణలు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కై నన్ను ఓడించే కుట్ర చేస్తున్నారు

### బిజెపి అభ్యర్థి, ఎంపి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలైన దొంగలు కేసీఆర్, కేటీఆర్‌లే అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు... ఎమ్మెల్యే కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ వార్ రూమ్‌ను ఏర్పాటు చేసుకుని మా ఫోన్లన్నీ ట్యాప్ చేసినట్లు ఈ కేసులో నిందితుడైన ప్రణీత్‌రావు చెప్పారన్నారు.. అట్లాగే కేసీఆర్ చెబితేనే ఫోన్లను ట్యాప్ చేశామని రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని తెలిపారు. ఇంత స్పష్టమైన ఆధారాలున్నా కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్ట్ చేయలేదు? ఎందుకు విచారణ జరపలేదు అని బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసీఆర్‌తో కుమ్మక్కైనం దువల్లే తదుపరి విచారణ లేకుండా కేసును నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని కాపువాడలో మున్నూరుకాపు సంఘం నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాపువాడకు వెళ్లిన బండి సంజయ్ వారిని కలిసి బీజేపీకి ఓటేయాలని అభ్యర్థించారు. కాపు సంఘం నేతలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులపై సంచలన వాఖ్యలు చేశారు.. అధికార పార్టీ దొంగ హామీలతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను ఎండగడుతున్న తనను ఓడించేందుకు ఆ రెండు పార్టీలూ ఒక్కటై కుట్ర చేస్తున్నాయన్నారు. నా బలగం మీరే, మీరు పెంచిన బిడ్డను నేను, మీ అండతో ఎంపీగా ఎన్నికైన మీ ప్రోత్సహంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అలుపెరగని పోరాటాలు చేసి కేసీఆర్‌ను గద్దె దించిన అని అన్నారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 6 గ్యారంటీలపైనా నిలదీస్తున్నా, నేను పక్కా లోకల్ అని అన్నారు. కష్టాల్లో ఉంటే కనీసం స్పందించలే, మూడు పార్టీల ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేసి తీర్పు ఇవ్వాలని కోరుతున్నా అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 6 లేక 7వ తేదీ నుండి పంట నష్టపరిహారం పంపిణీ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు జరిగిన పంట నష్టంపై ఈ నెల 6వ తేదీ లేదా 7వ తేదీ లోపుగా సంబంధిత రైతుల ఖాతాల్లో పరిహారాన్ని జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో మార్చి నెల 16 నుంఇ 24 వరకూ కురిసిన వడగళ్ల వానాలకు దాదాపు 10 జిల్లాల్లో 15,814 ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వ హామీ మేరకు 15,81,40,000 రూపాయలు పంట నష్ట పరిహారం కింద రైతులకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఎన్నికల కోడ్ నుండి మినహాయింపు వచ్చిన నేపథ్యంలో పరిహారాన్ని చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

# రక్షణ పేరిట పోలీసులు సతాయించడం సరికాదు

### మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (సైదాబాద్), మే 5, ప్రభాతవార్త:** బిజెపి మీటింగ్‌లలో సెక్యూరిటీ పేరిట పోలీసులు సతాయించడం సరికాదని మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. గేట్ల దగ్గరకు వాహనాలను అనుమతించాలని, గేట్ల వద్ద దిగిన తర్వాత వాహనాలు పార్కింగ్‌కు వెళ్తాయని తాము ముందే చెప్పడం జరిగిందన్నారు. అయితే పోలీసులు ఇదేమి పట్టించుకోకుండా వాహనాలను ఎక్కడో దూరంగా ఆపుతున్నారని, తమపై ఇలా కక్ష గట్టడం సమంజసం కాదన్నారు. జాతీయ అధ్యక్షుడు నడ్డా మీటింగ్ సమయంలో కూడా ఇదే విధంగా పోలీసులు ఆటంకం కలిగించడం జరిగిందన్నారు. రక్షణ పేరిట బిజెపి మీటింగ్‌లకు ఆటకం కలిగించ వద్దని ఆయన పోలీసులను కోరారు.

# షిరిడీ బస్సులో భారీ చోరీ

## ప్రయాణికుల బ్యాగులు మాయం

### విలువైన వస్తువులున్నాయని బాధితుల ఆందోళన

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** షిరిడీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన బస్సులో ప్రయాణికుల బ్యాగులు మాయమవడంతో కలకలం రేగింది. వివరాల్లోకి వెళ్తే, శిరిడీ వెళ్ళి దైవ దర్శనం చేసుకున్న ప్రయాణికులు టీఎస్ఆర్‌టీసీ లహరి బస్సులో నగరానికి చేరుకున్నారు. మియాపూర్ ప్రాంతంలో బస్సు దిగి చూసేసరికి వారి లగేజిలు మాయమయ్యాయి. తమ తమ బ్యాగులలో సెల్‌ఫోన్లు, నగదు తదితర విలువైన వస్తువులు ఉండడంతో ఆందోళనకు గురయిన ప్రయాణికులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఖచ్చితంగా ఇది దొంగల పనే అనీ, మార్గ మధ్యలో లగేజిలు, బ్యాగులూ పడిపోయే అవకాశమే లేదని ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులూ అభిప్రాయపడుతున్నారు. మియాపూర్ పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# బిసిల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల



సభలో పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విశ్రాంత ఐఎఎస్ అధికారి చిరంజీవులు తదితరులు

**హైదరాబాద్ మే 5, ప్రభాతవార్త:** పదేళ్ల బిజెపి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, ఒబిసి ప్రధానమంత్రి ఉన్నా ఈ వర్గాలకు న్యాయం జరగ లేదని, అందుకే ఈ లోకసభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన 'ఇండియా కూటమి'కి బీసీలు సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో బీసీల రాజకీయ మేధోమథన రాష్ట్ర స్థాయి సమావేశం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, కార్య నిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి కేంద్రంలో అధికారం లోకి వస్తే మొట్ట మొదటి సంతకం సామాజిక, ఆర్థిక సమగ్ర కులగణన అంశంపైనే చేస్తుం దన్నారు. బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబ డాలన్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ చిరంజీవులు మాట్లా డుతూ బీసీలు తమ లక్ష్యసాధన కోసం ప్రయాణం కొనసాగించాలని, లక్ష్యసాధనలో భాగంగా అనివార్యంగా కొన్ని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ తదితరులు పాల్గొన్నారు.

# రూ.3 వేల కోట్ల అప్పునకు సర్కార్ ఇండెంట్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్ సర్కార్ తాజాగా మళ్లీ 3 వేల కోట్ల రూపాయల మేర అప్పు చేయనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది. ప్రభుత్వ బాండ్లను బహిరంగ మార్కెట్లో ఈ నెల 7వ తేదీన వేలం వేయడం ద్వారా మరల 3 వేల కోట్ల రూపాయలను సేకరించనుంది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు నెలల కాలానికి 5,500 కోట్ల రూపాయలు అప్పు చేసినట్లవుతుంది. కాగా ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో 59,625.21 కోట్ల రూపాయల మేర అప్పులు తీసుకురావాలని వార్షిక అంచా బడ్జెట్‌ల్లో పేర్కొంది.

# పంటలు దెబ్బతిని ముగ్గురు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** సాగునీరు అందకపోవడంతోపాటు, ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో పంటలు ఎండి నష్టాల పాలైన ముగ్గురు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. సాగు కోసం చేసిన అప్పులు తీరే మార్గం లేక రాష్ట్రంలోని కరీంనగర్, సిద్దిపేట్, హన్మకొండ, జిల్లాల్లో ఈ ఆత్మహత్యలకు పాల్పడ్డారు. స్థానికుల కథనం ప్రకారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని శివారు లక్ష్మీపురానికి చెందిన రైతు తక్కళ్లపల్లి మురళీధర్‌రావు (46)కు ఎకరం 20 గుంటల భూమి, బావి ఉన్నాయి. వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పులుచేసి కొంత భూమిలో పత్తి, మరికొంత విస్తీర్ణంలో వరి పంటను సాగు చేశారు. అయితే బావిలో నీళ్ల అడుగంటి, పంటలకు సాగు నీరు అందక పోవడంతో పంట మొత్తం ఎండిపోయి పెట్టుబడి మట్టిపాలైంది. దీంతో చేసిన 6 లక్షల రూపాయల అప్పులు తీరే మార్గం కనిపించ లేకపోగా, వడ్డీలు పెరిగిపోతున్నాయి. ఈ అప్పులు ఎలా తీర్చాలా అనే వేదనతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నారు.

అలాగే కరీంనగర్ జిల్లా దేశరాజుపల్లికి చెందిన కంకణాల రమేశ్ (40) రెండు ఎకరాల భూమి కౌలుకు తీసుకుని అందులో వరి పంటను సాగు చేశారు. పెట్టుబడి కోసం బంధువుల వద్ద అప్పులు తెచ్చాడు. అయితే నీరందక పంట సరిగా పండ లేదు. దీంతో అప్పులు పెరిగి వాటిని తీర్చే అవకాశం కనిపించక గ్రామ శివారులోని మహంకాళి బావిగడ్డపై పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇక పంట దిగుబడి రాక, చేసిన అప్పులు తీర్చే దారి లేక సిద్ధిపేట్ జిల్లా గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్‌లో మరో రైతు ప్రాణాలు తీసుకున్నారు. శివరాములు (40) తనకున్న 18 కుంటల పొలంలో పర్చిమిర్చి, కూరగాయలు చేయడంతో పాటు, అతడి సోదరికి చెందిన 11 గుంటల విస్తీర్ణంలో బీర తోట వేశారు. కానీ సాగు కలసి రాక అనుకున్న విధంగా దిగుబడి రాకపోవడంతో పంటల కోసం చేసిన 5 లక్షల రూపాయల అప్పులు తీర్చలేక పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# ఢిల్లీ పోలీసులతో బిజెపి అనైతిక ప్రవర్తన

## మహిళ దగ్గర సెల్‌ఫోన్ స్వాధీనం చట్టవిరుద్ధం

### కాంగ్రెస్ లీగల్‌సెల్ నేతలు రామచంద్రారెడ్డి, వినోద్‌రెడ్డి

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి అనాలోచిత చర్యలతో ముందుకు పోతుందని కాంగ్రెస్ లీగల్‌సెల్ నాయకుడు రామచంద్రారెడ్డి ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వ ఆదేశాలతో వచ్చిన ఢిల్లీ పోలీసులు మహిళా పోలీసులు లేకుండానే సోషల్‌మీడియాకు చెందిన మహిళ దగ్గర ఫోన్ స్వాధీనం చేసుకోవడం చట్టవిర్ధుమని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. ఢిల్లీలో ఉత్తరప్రదేశ్‌లో జరిగే క్రైంలు పక్కనబెట్టి ఇక్కడ ఎందుకు ఇంట్రెస్ట్ చూపుతున్నారని ఆయన ప్రశ్నించారు. హైకోర్టు ఆర్డర్ పట్టించుకోకుండా మరొక విద్యార్థిని అరెస్టుచేశారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామని ఏమీ చేసినా చెల్లుతుందని బిజెపి భావిస్తున్నదని ఆయన విమర్శించారు. అనైతిక చర్యలు చట్టపరంగా ఎదుర్కొంటామని తెలిపారు. వినోద్ రెడ్డి మరొక ప్రకటనలో మేం తలుచుకుంటే ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌కురాకుండా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ సోషల్‌మీడియా సోదరులకు అండగా వుంటామని ఆయన తెలిపారు.

# ఓటమి భయంతోనే బిజెపి అబద్ధపు ప్రచారాలు

### మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి



**హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త:** ఓటమి భయంతో దేశంలో రాష్ట్రంలో బిజెపి అబద్ధపు ప్రచారం చేస్తున్నదని మీడియా కమిటీ చైర్మన్ సామ రామోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. మొన్న సిఎం కాన్వాయికింద పడి చనిపోయాని ప్రచారం చేశారని ఇప్పుడు నిజామాబాద్లఓ జీవన్‌రెడ్డి ఒక మహిళను కొట్టినట్లు ఫేక్ వీడియోతో దుష్ప్రచారంచేస్తున్నారని ఆయన ఆరోపించారు. నిజామాబాద్ ఎంపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ బతుకే అబద్దాల బతుకని ఆయన ఆరోపిం చారు. చెప్పుతో కొట్టించుకొనే బతుకు అర్వింద్‌ది అని ఆయన అన్నారు. అహంకారానికి ఆత్మగౌరవానికి నిజామాబాద్‌లో పోటీ జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు బాండు డబ్బులు వెంటనే చెల్లించాలి

## సంస్థ యాజమాన్యం ద్వంద్వ విధానాలు సరికాదు

### ఎస్‌డబ్ల్యుయు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ హనుమంతు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** ఆర్టీసీ ఉద్యోగులకు బాండు డబ్బులు, వేతనాలు వెంటనే చెల్లించాలని ఎస్‌డబ్ల్యుయు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు 2013 వేతన సవరణకు సంబంధించిన బాండు డబ్బులను ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చినప్పటికీ యాజమాన్యం ఆర్టీసీ డ్రైవర్లకు మాత్రమే ఇవ్వడం శోచనీయమని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఆదివారం విడుదల చేసిన మీడియా ప్రటకనలో బాండు డబ్బులు ఒకే సంస్థలో పని చేస్తున్న కొంత మందికి ఇచ్చి మరికొంత మందికి ఇవ్వకపోవడం సరైన విధానం కాదనీ, ఇలాంటి విధానంతో ఆర్టీసీ ప్రతిష్ట కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఈనెల వేతనాలు కూడా 4వ తేదీ వరకు డ్రైవర్లు, కండక్టర్లకు మాత్రమే ఇచ్చి మిగతా సిబ్బందికి ఇవ్వకపోవడం సరికాదన్నారు. అలాగే, డబుల్ డ్యూటీ చేసే డ్రైవర్లకు 730 నుంచి 1000కి పెంచి కండక్టర్లకు మాత్రం 650 నుంచి పెంచకపోవడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. ఇలాంటి పద్ధతులతో ఆర్టీసీ కార్మికులు అయోమయానికి గురవుతున్నారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే గత విధానాలకు విరుద్ధంగా జరుగుతుందని ఆశించిన ఆర్టీసీ సిబ్బంది నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్పించుకుని ఆర్టీసీ ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసం కోల్పోకుండా బాండు డబ్బులను, వేతనాలను వెంటనే చెల్లించాలని అలాగే మిగతా సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్యాంటులో దాచిపెట్టి పాముల అక్రమ రవాణాకు యత్నం

### మయామీ విమానాశ్రయంలో భగ్నం చేసిన అధికారులు



**మయామీ, మే 5:** ప్యాంటులో రహస్యంగా దాచిపెట్టి తరలిస్తున్న రెండు పాములను అమెరికాలోని మయామీ విమానాశ్రయంలో భద్రతా సిబ్బంది చివరి నిమిషంలో గుర్తించారు. ఈ మేరకు ట్రాన్స్‌పోర్టు సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ (టిఎస్ఎ) ఎక్స్‌లో ఓ పోస్టు ఉంచింది. గత నెల 26న ఓ ప్రయాణికుడిని తనిఖీ చేయగా అతని ప్యాంటులో ఉన్న ఓ చిన్నపాటి సంచిలో పాములను గుర్తించినట్లు వెల్లడించింది. చలువ కళ్లద్దాలు దాచుకునే సంచిలా ఉన్న ఓ సంచి, రెండు పాములు టిఎస్ఎ షేర్ చేసిన ఫొటోలో ఉన్నాయి. ప్రయాణికుడి నుంచి పాములను స్వాధీనం చేసుకున్నామని, అనంతరం వాటిని ఫ్లోరిడా మత్స్య, వన్యప్రాణి సంరక్షణ కమిషన్‌కు అప్పగించామని మయామీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు తెలిపారు.

# ఆర్టీసీ సిబ్బందిపై పెరుగుతున్న దాడులు

## చిన్నచిన్న కారణాలపై దాడులతో ఆందోళన

### నిందితులకు శిక్ష తప్పదని హెచ్చరిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** టీఎస్‌ఆర్టీసీ సిబ్బందిపై ఇటీవలి కాలంలో దాడులు పెరుగుతున్నాయి. దీంతో ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లలో ఆందోళన నెలకొంది. గత మూడు నెలల్లోనే ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడిన ఘటనలు నాలుగైదు వరకు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ప్రయాణికులు కండక్టర్లపై చేయి చేసుకుంటున్నారు. అయితే, ఇవన్నీ చిన్నచిన్న కారణాలతోనే జరుగుతుండటం విశేషం. బస్సును ఎక్కువ సేపు ఆపాడన్న కారణంతో ఓ ప్రయాణికుడు డ్రైవర్‌పై దాడి చేయగా, టికెట్‌కు సరిపడ చిల్లర అడిగినందుకు ఓ కండక్టర్‌పై మరో ప్రయాణికుడు దాడి చేశారు. తాజాగా, గత నెలలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ మహిళా కండక్టర్‌పై ఓ మహిళా ప్రయాణికురాలు దాడి చేసింది. బస్సులో వందమందికి పైగా ప్రయాణికులు ఉండటంతో కొంచం ఆగండి అని అన్నందుకు మహిళ చేయి చేసుకుందని సదరు బాధిత మహిళా కండక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఈ దాడులు జరిగిన వెంటనే బాధిత కండక్టర్, డ్రైవర్‌తో పాటు ఆయా డిపోల అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తుండటంతో నిందితులపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా, విధుల్లో ఉన్న ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేయడం క్షమించరాని నేరమనీ, దాడికి పాల్పడిన వారిని ఏమాత్రం వదిలిపెట్టేది లేదని ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. పోలీస్ శాఖ సహకారంతో హిస్టరీ షీట్స్ తెరుస్తామనీ, ఒకవేళ ఎవరైనా బస్సులను డ్యామేజీ చేసిన సందర్భంలో ఆ ఖర్చులను సైతం నిందితుల నుంచే వసూలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. దాడి చేసిన వారిపై ఐపీసీ 353 సెక్షన్ నమోదు చేసి రెండు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని చెబుతున్నారు. అలాగే, పోలీస్ శాఖ సహకారంతో హిస్టరీ షీట్స్ తెరుస్తామనీ, నిందితులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖను కోరతామని స్పష్టం చేస్తున్నారు.

# లక్నో జట్టుపై 98 పరుగుల తేడాతో కెకెఆర్ గెలుపు

## 17వ ఐపిఎల్ సీజన్‌లో అగ్రస్థానానికి చేరిన కోల్‌కతా టీమ్



**లక్నో, మే 5:** ఐపిఎల్ 17వ సీజన్‌లో కెకెఆర్‌జట్టు మరోసారి విజయం సాధించింది. ఈసీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టు ఎనిమిదో విజయం సాధించింది. లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా 98 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత కోల్‌కత్తా నిర్ణీత20 ఓవర్లలో ఆరు వికెట్లనష్టానికి 235 పరుగులుచేసింది. భారీ లక్ష్యఛేదనలో లక్నో 16.1 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. లక్నో బ్యాటర్లలో టాప్‌స్కోరర్ స్టొయినిస్ ఒక్కడే 36 పరుగులుచేసాడు. వరుణ్‌చక్రవర్తి మూడు, హర్షిత్‌రాణా మూడు, రస్సెల్ రెండు వికెట్లు తీసి లక్నో పతనాన్ని శాసించారు. ఈ విజయంతో పాయింట్లపట్టికలో కోల్‌కత్తా అగ్రస్థానానికి చేరుకుంది. కాగా సొంతగడ్డపైనే లక్నో ఓటమి చవిచూసింది. ఆదివారం జరిగిన డబుల్‌హెడర్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌ను ఆల్‌రౌండ్‌షోతో కెకెఆర్‌చిత్తుచేసింది. కోల్‌కత్తానిర్దేశించిన భారీ లక్ష్యసాధనలో లక్నోనకు ఆదిలోనే స్టార్క్ షాక్ ఇచ్చాడు. ఆర్నిశ్ కులకర్ణి తొమ్మిదిపరుగులుచేసి ఆ తర్వాత బంతిని రమణ్‌దీప్‌సింగ్ పరుగెత్తుకుంటూ వెళ్లి అందుకున్నాడు. 20 పరుగులకే తొలివికెట్‌పడిన జట్టును కెప్టెన్ కెఎల్‌రాహుల్ 25, మార్కస్ స్టొయినిస్36లు ఆదుకున్నారు. ఇద్దరూ బౌండరీలు బాదుతూ రన్‌రేట్‌పెరగకుండాచూసారు. స్టొయినిస్, రాహుల్‌జోడీ దంచడంతో లక్నో పవర్‌ప్లేలో వికెట్‌నష్టానికి 55 పరుగులుచేసింది. పవర్‌ప్లే తర్వాత కోల్‌కత్తా బౌలర్లు వికెట్ల వేట ఆరంభించారు. రస్సెల్ తన తొలి ఓవర్‌లోనే స్టొయినిస్‌ను ఔట్‌చేసి లక్నోను ఒత్తిడిలోకి పంపాడు. 85కే నాలుగు వికెట్లు పడినవేళ నికొలస్ పూరన్ 10, ఆయుష్‌బదౌని 15పరుగులతో జట్టు స్కోరు వంద దాటించారు. అయితే 101 పరుగులవద్దరస్సెల్‌డేంజరస్ పూరన్‌ను డగౌట్‌కు పంపించాడు. అక్కడితో లక్నో ఓటమి ఇక ఖరారయింది.చివరిలో ఆష్టన్ టర్నర్ 16,కృనాల్‌పాండ్యాఐదు పరుగులే చేసి నిరాశపరిచారు. 16.1 ఓవర్‌లో రవిబిష్ణోయ్‌ను రాణా ఎల్బీగా ఔట్‌చేయడంతో కోల్‌కత్తా 98 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత లక్నో గడ్డపై ఆడిన కెకెఆర్‌నైట్‌రైడర్స్ బానయటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ సునీల్ నరైన్ 80 అర్ధసెంచరీతో చెలరేగిపోయాడు. మరో ఓపెనర్ ఫిలిప్‌సాల్ట్ 32 పరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత ఆంగ్‌క్రిష్ రఘువంశీ32 పరుగులతోకలిసి నరైన్‌కోల్‌కత్తా ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు. ఏకంగా రెండో వికెట్‌కు 79 పరుగులుజోడించి పటిష్టస్థితిలోకి తీసుకువచ్చాడు. చివరిలో రమన్‌దీప్‌సింగ్ 25 పరుగులుచేసినాటౌట్‌గా నిలిచాడు. లక్నో బౌలర్లను కెకెఆర్ బ్యాటర్లు పరుగులు పెట్టించారు. యశ్‌ఠాకూర్ వేసిన 20వ ఓవర్‌లో రమన్‌దీప్‌ఫోర్; సిక్సర్లు బాదడంతో లక్నోముందు కోల్‌కత్తా జట్టు 236 పరుగుల లక్ష్యాన్ని విధించింది. లక్నో బౌలర్లలో నవీన్ ఉల్‌హక్‌మూడు వికెట్లు పడగొట్టాడు.

# పవిత్ర గ్రంథం చించాడని కొట్టి చంపిన సిక్కులు!



**ఫిరోజ్‌పూర్, మే 5:** పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో ఉన్న గురుద్వారాలోసిక్కుల పవిత్రగ్రంథం గురుగ్రంథ్‌లోని కొన్ని పేజీలను చించివేసాడన్న ఆరోపణలపై ఒక యువకుడిని ఆందోళనకారులుకొట్టిచంపారు. బందాలా గ్రామంలో బాబా బీర్‌సింగ్‌గురుద్వారా ఉంది. బక్షీస్‌సింగ్‌అనే 19 ఏళ్ల యువకుడు ఆ గురుద్వారాలోకి ప్రవేశించి అకనకడున్న పవిత్ర గ్రంథంలోని కొన్నిపేజీలను చింపాడు. అనంతరం అకనకడినుంచి పారిపోయేందుకు యత్నించాడు. దీనితో ఆతడిని వెంబడించిన స్థానికులు పట్టుకువచ్చి విపరీతంగా కొట్టారు. చేతులను వెనక్కి విరిచి కట్టి విచక్షణారహితంగా దాడిచేసారు. నిందితుడిపై దాడి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికిచేరుకుని ఆతడిని ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆతడుమరణించాడు. అయితే నిందితుడి తండ్రి లఖ్వీందర్‌సింగ్‌మాత్రం తనకుమారుడికి మతిస్థిమితం లేదని, రెండేళ్లుగా ఆతనికిచికిత్స చేయిస్తున్నట్లు తెలిపాడు. తనకుమారుడిని కొట్టిచంపినవారిపైక ఏసు నమోదుచేయాలని పోలీసులవద్ద డిమాండ్‌చేసాడు. మరోవైపు స్థానికులు కూడా బక్షీస్ గతంలో ఎప్పుడూ గురుద్వారాను సందర్శించలేదనిచెప్పారు. ఈ ఉదంతంపై సిక్కుల మత సంస్థ అకల్‌తక్త్ స్పందించింది. పవిత్రగ్రంధాన్ని ధ్వంసంచేసే ఘటనలను పునరావృతం కాకుండాచూడటంలో చట్టం విఫలం అయిందని విమర్శించింది. దోషులను శిక్షించడంలో చట్టం విఫలం కావడంతో న్యాయంకోసం ప్రజలు తిరగబడ్డారని అందుకే నిందితుడు మరణించాడని, ఆసంస్థ జతేదార్‌జ్ఞానీ రఘుబీర్‌సింగ్ సోషల్‌మీడియాలో కామెంట్ పోస్టు చేసారు. నిందితుడి అంత్యక్రియలను ఏగురుద్వారాలోనూ నిర్వహించరాదని ఆతనికుటుంబాన్ని సామాజికంగా మతపరంగా వెలివేయాలని సిక్కులకు పిలుపునిచ్చారు.



# మధ్యప్రదేశ్‌లో బిజెపిలో చేరిన మూడో కాంగ్రెస్ ఎమ్మెల్యే

**భోపాల్, మే 5:** మధ్యప్రదేశ్‌లోని సాగర్ నియోజకవర్గంపరిధిలోని బినా అసెంబ్లీ సీటు ఎస్సీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ సమక్షంలో బిజెపిలో చేరారు. దీనితో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య మొత్తం మూడుకు చేరింది. బుందేల్‌ఖండ్ ప్రాంతంలో ఎస్సీ కేటగిరికి చెందినవారు. ఆమె బినా నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. ప్రధానిమోడీ, ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌లకు అభివృద్ధిపట్ల ఖచ్చితమైన అజెండా ఉందని అందువల్లనే భవిష్యత్తు అభివృద్ధిని ఆశించి ఆ పార్టీలోచేరినట్లు నిర్మలా సాప్రే తెలిపారు. మహిళలపై వస్తున్న ప్రకటనలతో తనకు రెండు రాత్రులు నిద్రపట్టలేదని, ఇలాంటి పార్టీలో తానెందుకున్నానని భావించి పార్టీకి రాజీనామాచేసినట్లు సాప్రే తెలిపారు. బిజెపిలో కులమతాలకు అతీతంగా అందరికీ సమానప్రాతినిధ్యం ఉందన్నారు. బిజెపినేత మాజీ మంత్రి ఇమార్తిదేవిపై పిసిసి అధ్యక్షుడు జీతుపట్వారి ఇటీవల చేసినరాస్ చాష్నీ వ్యాఖ్యలపట్ల ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు.

# అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

## తెలంగాణకు కెసిఆర్ శ్రీరామరక్ష

## మోసపోయిన ప్రజలు ఇప్పటికైనా మేల్కొనాలి

### మాజీ మంత్రి హరీశ్‌రావు



రామాయంపేటలో జరిగిన కార్నర్ మీటింగులో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**రామాయంపేట, మే 5, ప్రభాతవార్త:** అబద్ధపు వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. ఆదివారం రాత్రి రామాయంపేటలో జరిగిన బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెపినప కాంగ్రెస్ వారు మోసగించారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసగించారని ఆయన ఆరోపించారు. రూ.25 వందల పింఛన్ ఇస్తామని మహిళలను, నాలుగు వేలు ఇస్తామని వృద్దులను మోసగించారని ఆయన ఆరోపించారు. జనవరి నెలలో పింఛన్లు ఇవ్వకుండా మోసానికి పాల్పడ్డారని మాజీ మంత్రి ఆరోపించారు. ప్రశ్నించే గొంతును గెలిపిస్తే అన్ని పనులు అవుతాయని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో రామాయంపేటలో ఆర్డీవో కార్యాలయం, డిగ్రీ కళాశాల నిజాంపేట మండల కేంద్రంతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో ఈ నాలుగు నెలల్లో లక్ష వివాహాలు జరిగాయని, వీరికి రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆయన ఆరోపించారు. ఇపుడు పోతే నాలుగేళ్లదాకా కాంగ్రెస్ నాయకులు దొరుకరని, ధాన్యం అమ్మకాలు చేస్తున్న రైతులకు క్వింటాల్‌కు రూ.25 వందలు ఇస్తామని చెప్పి, బోనస్ రూ.500 ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. కాంగ్రెస్ వారికి బుద్ధి రావాలంటే ఈ ఎన్నికల్లో ఓటు వేయవద్దని మాజీ మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ పై కోపంతో బీజేపీకి ఓటు వేస్తే మళ్లీ మోసపోతామని హరీష్‌రావు హెచ్చరించారు. బీజేపీ అభ్యర్థికి ఓటు వేస్తే భార్యా భర్తను విడదీస్తారని ఆయన హెచ్చరించారు. ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తాను కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో పేద రైతులకు ఎంతో సేవ చేశానన్నారు. తాను ఏర్పాటు చేయబోయే ట్రస్ట్ ద్వారా నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈమేరకు మెదక్‌లో నిరుద్యో యువతకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్‌చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, ఎంపీపీ బిక్షపతి, జడ్పీటీసీ సంధ్య, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, మాజీ ఎఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పార్టీ పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 31తో ముగియనున్న హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్ల దరఖాస్తు గడువు

### ఇప్పటికే రెండుసార్లు పొడిగింపు

### లేదంటే జరిమానా చెల్లించాల్సిందేనంటున్న రవాణా శాఖ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వాహనాలకు హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లు(హెచ్‌ఎస్‌ఆర్‌పి) అమర్చుకునేందుకు గడువు ఈనెల 31తో ముగియనుంది. రాష్ట్రంలో రిజిస్టర్ అయిన అన్ని వాహనాలకు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు అమర్చుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే రెండు సార్లు గడువు పొడిగించింది. అయినప్పటికీ రాష్ట్రంలో కేవలం 34 లక్షల హెచ్‌ఎస్ ఆర్‌పిలు మాత్రమే నమోదయ్యాయి. ఏప్రిల్ 1 2019లోపు రాష్ట్రంలో రిజిస్టరైన అన్ని ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, తేలికపాటి మోటారు వాహనాలు, ప్యాసింజర్ కార్లు, మధ్యస్థ, భారీ వాణిజ్య వాహనాలు, ట్రైలర్లు, ట్రాక్టర్లు సూపర్ సెక్యూర్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండటం తప్పనిసరి చేస్తూ రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హెచ్‌ఎస్‌ఆర్‌పి అమలు చేయకుంటే వాహన యాజమాన్యం, చిరునామా బదిలీ, వాయిదాల ఒప్పందం నమోదు, రద్దు, లైసెన్స్ రెన్యువల్ సేవలను అనుమతించరు. దీంతో పాటు మార్గదర్శకాలు పాటించని వాహన యజమానులకు భారీ జరిమానాలు కూడా రవాణా శాఖ విధించే అవకాశం ఉంటుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో అన్ని రకాల వాహనాలు కలిపి లక్షల సంఖ్యలో పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు రెండు కోట్లకు పైగా వాహనాలకు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు అవసరమని రవాణా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నంబర్ ప్లేట్లు అమర్చుకు నేందుకు వాహనదారులకు ప్రభుత్వం ఈనెల 31 వరకూ అవకాశం కల్పించింది. ఆ తరువాత జూన్ 1 నుంచి పోలీసు శాఖ సహకారంతో హెచ్‌ఎస్‌ఆర్‌పి నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై జరిమానా విధించాలని నిర్ణయించింది. గడువులోగా హెచ్‌ఎస్‌ఆర్‌పి నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయకుండే రూ.500 నుంచి రూ.1000 జరిమానా తప్పదని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# మృత్యువులోనూ వీడని బంధం

### రోడ్డుప్రమాదంలో భార్యాభర్తలు మృతి



కుంపటి సామేలు, పద్మ (ఫైల్)

**లక్ష్మీదేవిపల్లి, మే 5, ప్రభాతవార్త:** 'పెళ్లినాడు చేసుకున్న ప్రమాణాలు.. జీవితకాలం.. తోడూ నీడగా ఉంటామని.. కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని ఒకరి కొకరు ప్రమాణాలు చేసుకున్నారు.. నిండు నూరేళ్లు కలిసి నడుద్దా మని ప్రమాణాలు చేసుకున్న ప్రకారమే కష్టసుఖాల్లోనే కాదు ఏకంగా చావులో కూడా తోడుగా ఉన్నారు... రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరూ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.. ఈ సంఘటన గురించి తెలిసిన వారంతా నిర్ఘాంతపోయారు... రోజూ కలిసి పనికి వెళ్లేవారు... ఒకరి వెంట ఒకరు అన్నట్లుగా ఉండే వారు ఇప్పుడు ఒకరితో మరొకరు కలిసి అనంత లోకాలకు వెళ్లిపోయారు... వారి దాంపత్య జీవితంపై ఎవరి కన్ను పడిందో ఏమో కానీ టిప్పర్‌లారీ రూపంలో వారిని కబళించింది"... ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాల్వంచ మున్సిపాలిటీ మంచికంటినగర్‌కు చెందిన కుంపటి సామేలు (57), కుంపటి పద్మ (45)లు పాల్వంచ దమ్మపేట సెంటర్‌లో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే పని నిమిత్తమే దేనికోసమో కానీఇద్దరూ వారి టీవీఎస్ బండిపై అనిసెట్టిపల్లికి వచ్చారు. అక్కడ రోడ్డు దాటే క్రమంలో వేగంగా వచ్చిన టిప్పర్‌లారీ వారి బండిని బలంగా ఢీ కొట్టేసింది. ఈ దుర్ఘటనలో భార్య పద్మ అక్కడికక్కడే మృతి చెందగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న సామేలును స్థానికులు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సామేలు మృతి చెందాడు. భార్యాభర్తలు ఇద్దరూ ఒకేసారి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు అందరినీ కలచివేసింది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కర్కరేను కాల్చింది కసబ్‌కాదు.. ఆర్‌ఎస్‌ఎస్ విధేయుడైన పోలీస్!

### కాంగ్రెస్ నేత విజయ్‌వాడ్డెట్టివార్ తీవ్రఆరోపణలు



**ముంబయి, మే 5:** ముంబయి ఉగ్రదాడుల్లో హీరోగా నిలిచిన పోలీస్ అధికారి హేమంత్‌కర్కరేను కాల్చి చంపింది ఉగ్రవాది అజ్మల్‌కసబ్ కాదని,ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం ఉన్న పోలీస్ అధికారి ఆయనపై కాల్పులుజరిపారని మహారాష్ట్ర సీనియర్ కాంగ్రెస్‌నేత అసెంబ్లీ విపక్షనేత విజయ్ వడ్డెట్టివార్ ఆరోపించారు. అజ్మల్‌కసబ్‌కు మరణశిక్ష పడేఆలా కోర్టులో వాదించిన ప్రభుత్వన్యాయవాది ఉజ్వల్ నికమ్ ఈవిషయాన్ని దాచారని విమర్శించారు. అలాంటిద్రోహి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీచేస్తున్నారనిఆయన మండిపడ్డారు. ముంబయి నార్త్ సెంట్రల్‌నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఉజ్వల్ నికమ్‌పై విజయ్ ధ్వజమెతానతరు. నికమ్ బిర్యానీఈప్రస్తావన తెచ్చి కాంగ్రెస్ పరువు తీసారని, కసబ్‌కి ఎవరైనాబిర్యానీ ఇస్తారా ఆ తర్వాత ఉజ్వల్‌నికమ్ దీన్ని అంగీకరించారని, కోర్టులో సాక్ష్యం చెప్పని ఈ ద్రోహి ఎలాంటి న్యాయవాది ముంబయి పోలీస్‌అధికారి హేమంత్‌కర్కరేను బలిగొన్న బుల్లెట్ కసబ్ తూటాకాదని, ఆర్‌ఎస్‌ఎస్ విధేయుడైన ఒక పోలీసు అధికారి జరిపిన కాల్పుల్లో వచ్చిన బుల్లెట్ అని ఈ నిజాన్ని కోర్టులో దాచిపెట్టారని, ఇలాంటి ద్రోహికి బిజెపి ఎందుకు టికెట్ ఇచ్చింది ద్రోహులను బిజెపి సమర్థిస్తున్నదా అనే ప్రశ్నల తలెత్తుతోందని అన్నారు. మరోవైపు మహారాష్ట్రమబంత్రి ఎన్సీపీ నాయకుడుహసన్‌ముష్రిఫ్‌సోదరుడుమాజీ ఐజి ఎస్‌ఎం ముష్రిఫ్ రాసిన హూ కిల్డ్‌కర్కరే పుస్తకంలో ప్రస్తావించిన అంశాలనే తాను చెప్పానని విజయ్ వాడ్డెట్టివార్ అన్నారు. కర్కరేను బలిగొన్న బుల్లెట్ ఉగ్రవాది కసబ్ గన్‌నుంచి వచ్చిన బుల్లెట్ కాదన్న అంశంపై పూర్తి సమాచారం ఈపుస్తకంలో ఉందన్నారు. అయితే వాడ్డెట్టివార్‌వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. వాడ్డెట్టివార్ వ్యాఖ్యలపై శివసేన థాకరే వర్గం కూడా ఆగ్రహంతో ఉంది. మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ ఇపుడు ముంబయి ప్రజలు మహాకూటమి మద్దతిస్తున్న ఉజ్వల్‌నికమ్‌కా లేక కసబ్‌కు మద్దతిస్తున్న ఎంవిఎ కూటమి అభ్యర్థిగా అని ప్రశ్నించారు. కసబ్ ముంబయి నగరాన్ని హడలెత్తించాడని, కాంగ్రెస్ కసబ్‌పట్ల ఆందోళన చెందిందని ఎద్దేవాచేసారు.



ఆదివారం సిర్పూర్ కాగజ్‌నగర్ బహిరంగ సభలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



ఆదివారం కాగజ్‌నగర్ బహిరంగ సభకు హాజరైన అశేష జనసందోహం

# రేవంత్ చేసేది ఫేక్ ప్రచారం

- ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తాం
- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఎటిఎంగా మారింది
- 10 సీట్లలో బిజెపి జెండా ఖాయం
- కాగజ్‌నగర్ బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే5:** రాష్ట్రంలో వరుస పర్యటనలతో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా ప్రచారాలను హోరెత్తిస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం నాడు ఆదిలాబాద్‌లోని కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బిజెపి జనసభకు హాజరైన ఆయన... బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. కేంద్రంలో కమలం పార్టీ వస్తే రిజర్వే షన్లు రద్దు చేస్తుందని ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ వైరల్ చేసిందని మండిపడ్డారు. ఆ ఫేక్ వీడియోను సిఎం రేవంత్‌రెడ్డి కూడా సర్క్యులేట్ చేశారని విమర్శించారు. తన మాటలను వక్రీకరించి ఫేక్ వీడియో సృష్టించారని అమిత్‌షా ఆక్షేపించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీల రిజర్వేషన్లను బిజెపి కాపాడుతుందని సభా వేదికగా మరొక్కసారి పునరుద్ఘాటించారు. గతంలో బిఆర్ఎస్ అవినీతి చేసేదని, ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిర్పూర్ కాగజ్‌నగర్ సభకు హాజరైన కేంద్ర మంత్రి,ఆదిలాబాద్ లోక్‌సభ అభ్యర్థి గోడెం నగేశ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిం చారు. ఈ క్రమంలోనే హస్తం పార్టీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. బిజెపి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, తనపై ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ వైరల్ చేసిందని షా మండిపడ్డారు. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో రెండు విడతల పోలింగ్ ముగిసిందని, లోక్‌సభ ఎన్నికల తొలి రెండు విడుతల్లో బిజెపి సెంచరీ కొడుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఈసారి బిజెపి 10 లోక్‌సభ సీట్లలో విజయం సాధిస్తోందని,కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ వస్తోందని తెలిపారు.తెలంగాణలో కొన్నాళ్లుగా బిజెపి ఓట్ల శాతం పెరుగుతోందని ఆయన తెలిపారు. దేశంలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఓవైపు మోడీ... మరోవైపు రాహుల్‌బాబా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పండుగలను కూడా సైనికుల మధ్య జరుపుకునే మోడీ ఓవైపు... సెలవుల కోసం బ్యాంకాంక్ టూర్లు వేసే రాహుల్ బాబా ఓవైపు ఉన్నారని అమిత్‌షా ఎద్దేవా చేశారు.తాను ఎక్కడికి వెళ్లినా... మోడీ.. మోడీ అనే నినాదాలే వినిపిస్తున్నాయన్నారు. 70 ఏళ్లుగా అయోధ్య రామమందిరం నిర్మాణం జరగకుంగా కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. రెండోసారి ప్రధానిగా నరేంద్రమోడీ వచ్చాకే రామమందిర ప్రతిష్ట జరిగిందని స్పష్టం చేశారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ... ఇద్దిరినీ రామమందిర ప్రతిష్టకు ఆహ్వానించామని అమిత్‌షా గుర్తు చేశారు. తమ ఓటు బ్యాంకు పోతుందని ఖర్గే,రాహుల్‌గాంధీ అయోధ్యకు రాలేదని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం... కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం నిధులను కాంగ్రెస్ పార్టీకి మళ్లిస్తుందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని విస్మరించిందని గుర్తు చేశారు. అయితే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మంచిర్యాల-ఉట్నూర్ రైల్వే లైన్ నిర్మిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అమిత్‌షా హామీ ఇచ్చారు. బీసీ,ఎస్టీ,ఎస్సీ రిజర్వేషన్లు తొలగించి... వాటిని ముస్లింలకు కట్టబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనంటూ ఆయన విమర్శించారు. బిజెపి అధికారంలోకి ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసి ఎస్సీ,ఎస్టీ,ఆదివాసీలు ఇస్తామన్నారు.తెలంగాణ విమోచన దినం జరుపుకోవాలంటే బిజెపి అధికారంలోకి రావాలని కోరారు. ప్రధాని మోడీపై ఎలాంటి అవినీతి మరకలు లేవని అమిత్‌షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదల కోసం పనిచేసే మోడీ కావాలో... రాహుల్ బాబా కావాలో తేల్చుకోవాలంటూ ప్రజలకు అమిత్‌షా సూచించారు. ఓవైసీ ఓటు బ్యాంకు, రాహుల్ ఓటు బ్యాంక్ ఒకటేనన్నారు. మోడీ పాలనలో ఉగ్రదాడులు లేవన్నారు. కశ్మీర్‌లో తిరంగా జెండా ఎగిరినా... సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాదులను అంతం చేసిన... ఆ ఘనత మాత్రం ప్రధాని మోడీదేనని అమిత్‌షా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలను ప్రచారం చేస్తుందని, వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.

## '12 ఎంపి సీట్లు గెలిస్తే మళ్లీ రాజకీయాలను శాసించనున్న కెసిఆర్'

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 12 ఎంపి స్థానాలల్లో గెలిపిస్తే తిరిగి కెసిఆర్ రాజకీయాలను శాసించే అవకాశం ఉంటుందని కెటిఆర్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రామ్‌నగర్ క్రాస్‌రోడ్స్‌లో కెటిఆర్ భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. కెటిఆర్ ఎంట ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠాజైసింహా, వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు. సరిగ్గా నాలుగు నెలల తర్వాత ఇక్కడికి వచ్చాను. కెసిఆర్‌పై అభిమానంతో 24 అసెంబ్లీ సీట్లకుగాను 16 మంది బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారు. ఒక్కటంటే ఒక్క సీటును కూడా కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. ఒకే ఒక్క సీటు బిజెపికు ఒక్క సీటులో గెలిపించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి ప్రజలను ఆగం చేసి బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. నాలుగున్న నెలలు అయింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఉప్పల్ క్రాస్‌రోడ్స్‌లో బహిరంగ సభలో పాల్గొని ఇక్కడికి వస్తుంటే మెట్రో పిల్లర్లపై సిఎం రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని చెప్పుకొచ్చాడు. రాష్ట్రంలో పర్యటించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్క్రిప్ట్ చదివాడే తప్ప అందులో నిజమెంతో అబద్ధమెంతో తెలుసుకోలేకపోయాడని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నేడు అమలు కాలేదన్నారు. నెలకు 2500 మహిళలకు రావడం లేదని, పెద్దమనుషులకు రూ.4వేలు రావడం లేదు. తులం బంగారం ఇస్తానన్నాడు, చదువుకుంటున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానని చెప్పాడు అవి కూడా ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి కూడా అమలుకు నోచుకోలేదన్నారు. ఐదు సంవత్సరాల కింద బిజెపి అభ్యర్థిగా జి.కిషన్‌రెడ్డిని సికింద్రాబాద్ స్థానం నుంచి గెలిపించారని, హైదరాబబాద్‌కు వరదలు వస్తే ఒక్క రూపాయి కూడా తేలేదని, హైదరాబాద్‌లో మెట్రోరైల్ నిర్మించుకుంటే ఒక్క పైసాసహాయం కేంద్రంనుంచి మంజూరు చేయించలేకపోయాడని విమర్శించారు

# మీ పిల్లల భవిష్యత్తుకోసమే ఆరాటం

## అయోధ్య ర్యాలీలో ప్రధాని మోడీ



ఆదివారం అయోధ్యలో బాలరాముని విగ్రహానికి నమస్కరిస్తున్న ప్రధాని మోడీ

**అయోధ్య, మే 5:** కాంగ్రెస్ తోపాటు సమాజ్‌వాదీ రెండుపార్టీల్లో కుటుంబరాజకీయాలపై ప్రధాని నరేంద్రమోడీ మరోసారి ధ్వజమెత్తారు. వారి కుటుంబప్రయోజనాలకోసమే విపక్ష పార్టీలుపనిచేస్తుంటే తాము మాత్రం వచ్చే తరాలభవిష్యత్తుకోసం కృషిచేస్తున్నామని చెప్పారు. సమాజ్‌వాది వ్యవస్థాపకుడు ములాయంసింగ్‌సొంతజిల్లాలోనిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీఎ స్పీ కాంగ్రెస్‌కుటుంబరాజకీయాలపై మండిపడ్డారు. తనతోపాటుయూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌నుప్రస్తావిస్తూ పైవ్యాఖ్యలుచేసారు. మాకు పిల్లలు లేరు. మీ పిల్లలభవిష్యత్తుకోసమే పనిచేస్తున్నాం. ఎందుకంటేమోడీ ఉన్నా లేకునా దేశం ఉంటుంది. అందుకే వచ్చే వెయ్యేళ్ల భారత్‌శక్తివంతంగా ఉండాలని పునాదులు వేస్తున్నాం అన్నారు.

అయితే ఎస్పీ కాంగ్రెస్‌లు మాత్రం వారు వారి పిల్లల భవిష్యత్తుకోసం ఎన్నికల్లో పోటీచేస్తున్నాయి. ఆ రెండుపార్టీల ఉద్దేశాలు మంచివికావు. వారి కుటుంబాలకుప్రయోజనం చేకూర్చేందుకు ఓటుబ్యాంకు కోసమే పనిచేస్తాయి. వారి బుజ్జగింపు రాజకీయాలను బయటపెట్టినందువల్లే ప్రజాస్వామ్యం రాజ్యాంగం గురించి అవాస్తవాలుప్రచారంచేస్తున్నాయన్నారు. ఆరెండుపార్టీల వారసత్వం కార్లు, బంగ్లాలు రాజకీయాలనుప్రభావితం చేయడమే. కొందరుమెయిన్‌పురి, కన్నౌజ్, ఈటావాప్రాంతాలను తమ రాజ్యాలుగా భావిస్తేమరికొందరు మాత్రంమీరట్ రాయ్‌బరేలిలను తమ ఇలాకాగా భావిస్తారు. కానీ మోడిసృష్టించినవారసత్వం మాత్రం ప్రతి ఒక్కరికోసం 2047లో మీకుమారుడు, కూతురు కూడాప్రధాని లేదా ముఖ్యమంత్రి కావచ్చు. రాజకుటుంబాల వారసులుమాత్రమే ఈ పదవులను చేపడతారనే దుష్ట సాంప్రదాయాన్ని ఈ చాయ్‌వాలా తుంగలో తొక్కాడు అనిఆ రెండుపార్టీలపై ప్రధానిమోడీ విరుచుకుపడ్డారు.

అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్టాపన తర్వాత మళ్లీ ఇప్పుడే ప్రధాని అయోధ్యకు వచ్చారు. బాలక్‌రామ్‌ను మోడీ దర్శించుకోవడం ఇదే తొలిసారి. స్థానికంగా నిర్వహించిన భారీరోడ్‌షోలో పాల్గొన్నారు. సుగ్రీవ కోటనుంచి లతాచౌక్‌వరకూ రెండు కిలోమీటర్లమేరప్రధానిరోడ్‌షో కొనసాగింది. మోడీపర్యటననేపథ్యంలో నగరమంతా ప్రధానియూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కటౌట్‌లతో నిండిపోయింది. ప్రధాని రాకసందర్భంగా అయోధ్య రామమందిరంచుట్టూభద్రతను కట్టుదిట్టంచేసారు. బాలక్‌రామ్‌కు సాష్టాంగప్రణామంచేసినమోడీ అనంతరం పూజా కార్యక్రమాల్లోపాల్గొని పండితుల ఆశీర్వాదం పొందారు.

# పేద కుటుంబాలకు యేటా లక్ష సాయం



ఆదివారం నిర్మల్ సభలో రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్

- రిజర్వేషన్‌లో 50 శాతం నిబంధన తొలగిస్తాం
- నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణలో రూ. 8,500 సాయం
- నిర్మల్ జనజాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**హైదరాబాద్,మే5,ప్రభాతవార్త:** తెలంగాణలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల తరహానే కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేదల కుటుంబానికి ఏటా లక్షరూపాయలు ఆర్థికచేయూత ఇస్తామని నేరుగాబ్యాంకులోనే ఆర్థిక సహాయంజమవుతుందని అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామి ఇచ్చారు. ఆదివారం నిర్మల్‌లో కాంగ్రెస్ జనజాతర సభలో ప్రసంగించారు. ఎన్నికల్లో బిజెపి గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామంటున్నారని అలా జరిగితే దళిత,గిరిజన,వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లకు కూడా ముప్పవాటిల్లుతుందని ఇంకా అసమానతలు తగ్గిపోని ఈ వ్యవస్థలో రిజర్వేషన్‌లు రద్దు అవుతాయని ఆయన హెచ్చరిం చారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ 50శాతం కంటే ఎక్కువ జనాభా ప్రాతిపదికన ఇస్తామని దీనికి కులగణన కూడా దేశవ్యాప్తంగాచేస్తామని తెలిపారు. ప్రైవేటికరణఅంటనే రిజర్వేషన్ తొలగింపు రాజ్యాంగం రద్దు చేయడం మాత్రమే అని ఆయన అన్నారు. బిజెపి కేవలం ధనికుల కోసం మాత్రమే పనిచేస్తుందని, 22 మంది బడాబాబులకు 16లక్షల కోట్లు రుణమాఫీ చేశారని, ఆ డబ్బులతో దేశంలోని పేదలకు ఒక్కొరికి 25వేల రూపాయలు ఇవ్వొచ్చని ఆయన వివరించారు. మేం రైతులకు రుణమాఫీచేస్తే ఉపాధిహామి పనులు గ్రామీణులకుకల్పిస్తే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారని ఆరోపిం చారని మరి సంపన్నులు దోచిన సొమ్ముమాట ఏంటని అని రాహుల్ ప్రశ్నించారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నదని ప్రతి మహిళకు నెలకు 2500రూపాయలు ఇస్తున్నారని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇదే పద్ధతి దేశంలో కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తామని తెలంగాణలో ఒక్కొ కుటుంబానికి లక్షా 30వేలరూపాయలు లబ్దికలుగుతుందని లెక్కలుకట్టి రాహుల్ వివరించారు.

ఆరోగ్య

## పిప్పిని పిండి చేస్తున్నారు !

**పర్యావరణ స్పృహ పెరగడంతో** బర్రెపాలు, ఆవుపాల స్థానంలో బాదంపాలు, సోయాపాలు ఇలా రకరకాల ఫ్లేవర్లు అందుబాటులోకి వస్తున్నాయి. తెలిసిందేగా! బాదం, సోయా, ఓట్స్ నుంచి ఆ పాలు తీసిన తర్వాత ఆ పిప్పిని ఏం చేస్తారు? ఇంతవరకూ ఆ పిప్పికి



పెద్దగా ప్రయోజనం ఉండేది కాదు. కానీ ఆహార వృథాని అరికట్టే నక్రమంలో ఆ పిప్పినీ అప్‌సైకిల్డ్ ఫ్లోర్ పేరుతో పిండిగా మార్చేస్తున్నారు. కాస్త ముదురు రంగులో ఉండే పిండిని పిజా బేస్‌లు మొదలుకుని వివిధ రకాల ఉత్పత్తుల్లో మైదాకు బదులు వాడుతున్నారు. ఈ ఏడాది ఇదో ట్రెండ్‌గా కూడా మారింది. మన నువ్వుల నుంచి నూనె తీసిన తర్వాత వచ్చిన తెలక పిండిని వంటల్లో వాడినట్టుగా అన్నమాట. □

## పగలు నిద్రపోతున్నారా?

**రోజంతా అలసిపోయిన** శరీరానికి రాత్రి నిద్ర కొత్త శక్తిని పుంజుకునేలా చేస్తుంది. అయితే కొంత మంది రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోయినప్పటికీ పగటిపూట కూడా ఎక్కువ నిద్రపోతున్నారని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది వారి తప్పు కాదట. ఇడియోపతిక్ హైపర్సోమ్నియా లేదా స్లీప్ అప్నియా అనే డిజార్డర్ వల్ల ఇలా జరుగుతుందట. ఈ పరిస్థితి 15 నుంచి 50 సంవత్సరాల మధ్య ఎప్పుడైనా రావచ్చు. దీనివల్ల శారీరక బలహీనతలతో పాటూ భావోద్వేగాలనూ అదుపు చేసుకోలేరట. ఏ విషయంపైనా దృష్టిసారించలేరట. క్రమంగా మెదడులో నాడీవ్యవస్థ మందగిస్తుందట. దీనివల్ల మాట్లాడటానికీ, కదలడానికీ కూడా బద్ధకంగా తోస్తుంది. ఇలా జరగడాన్ని స్లీప్‌పెరాలసిస్ అని కూడా అంటారు. ఇది కొన్ని నిమిషాలపాటు మాత్రమే ఉంటుంది. దీని కారణంగా నిద్రలేమి ఏర్పడుతుంది. రాత్రి నిద్ర సరిగా పట్టదు. ఒక్కోసారి తలతిరగడం వంటివీ జరుగుతాయి. సమస్య



ఉన్నవాళ్లు రాత్రి సమయంలో ఎక్కువసేపు మేల్కొని ఉంటారు. దీనివల్ల ఆకలి పెరిగి, వేళకానీ వేళల్లో తిని బరువూ పెరుగుతారట. దీని అదుపులో ఉంచాలంటే మాత్రం పగటిపూట నిద్రకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా మూడునెలలు ఇలా చేయగలిగితే సమస్య అదుపులోకి వస్తుంది. □

చెలి

# సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతూ..

**వ్యవసాయాన్ని వ్యాపారంగా మలుస్తోంది.. మెట్రో నగరాల్లోని రెస్టరంట్లలో ఓ చైనీస్, జపనీస్..లాంటి విదేశీ రుచులు ఎన్నో దొరుకుతుంటాయి. కానీ మా తెగ వంటలెందుకు ఇక్కడ దొరకవు.. అన్న ప్రశ్నే ఆమెను వ్యాపారవేత్తను చేసింది. ఓపెన్‌ఫీల్డ్ పేరుతో అగ్రో బిజినెస్ మొదలుపెట్టి తమ వంటలూ, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతూ ఏడాదికి రూ.50 లక్షలకు పైగా టర్నోవర్‌నూ అందుకుంటోంది 33 ఏళ్ల మనీషా ఓరాన్. ఎలా అంటే..**





ఓవైపు రకరకాల వంటల ఘుమఘుమలు.. మరోవైపు క్యాంప్‌ఫైర్ దగ్గర కాలక్షేపం చేసేవారు కొందరైతే, రాత్రిపూట నక్షత్రాలను చూస్తూ మైమరిచిపోయేవారు ఇంకొందరు.. అలాగని అదేదో పెద్ద రిసార్ట్ కాదు. రాంచీ సరిహద్దులోని ఖాళీ పొలాలు. వీటన్నింటి వెనుక ఉన్నది మనీషా. ఆమెది ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ. తను డెంటల్ సర్జన్ , గిరిజన అమ్మాయి పై చదువుల కోసం నగరానాకి వెళ్లినప్పుడు, తిందామంటే విదేశీ రుచులెన్నో దొరికాయి కానీ, వారి సంప్రదాయ వంటకాలు మాత్రం మచ్చుకైనా కనిపించలేదట. దాంతో వారి వంటలను అందరికీ పరిచయం చేయాలని 2018లో భర్త కుమార్ అబిషేక్ ఓరాన్ , స్నేహితుడు ప్రతీక్ టొప్పోతో కలిసి ఓపెన్ ఫీల్డ్ పేరుతో బిజినెస్ మొదలుపెట్టింది. అందుకు ఝార్ఖండ్ స్టేట్ ట్రైబల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సబ్సిడీని ఇచ్చింది. ఖుంటి జిల్లాలోని ఘుసిబరీ గ్రామంలో పదెకరాల పొలంలో ఫామ్‌స్టేలూ, వర్క్‌షాపులనూ ఏర్పాటుచేసి వందల మంది నరగామస్థులను ఈ వ్యాపారంలో భాగం చేసింది మార్కెంటిగ్, ఫుడ్ ప్రాసెసింగ్ చేయడానికే కాదు.. కల్చరల్ అంబాసిడర్‌లగానూ గ్రామస్థులనే నియమించుకుంది.

సంప్రదాయానికి ఆధునికత జోడిస్తూ.. బ్రౌన్ రైస్, పనసపండు కూర, రాగి రొట్టెలు, ఫుట్‌కల్ చట్నీ, జామున్ ఖుఖరీ మష్రూమ్స్, వెజ్, నాన్ వెజ్ రకాలతో కాంటెంపరరీ ట్రైబల్ తయారుచేస్తారిక్కడ. రాష్ట్రంలోనే అతి పెద్ద గులాబీల ఫామ్ కూడా ఇందులోనే ఉంది. ఫామ్‌స్టేకి వచ్చే సందర్శకులకు ఫామ్ టూర్‌నూ, స్థానిక కమ్యూనిటీను దగ్గర నుంచి చూసే అవకాశాలన్నీ కల్పిస్తారు. రాత్రి క్యాంపింగ్‌లో భోజనం, బోన్‌ఫైర్, వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. శామ్ కీ పాఠశాల పేరుతో స్థానిక పిల్లలకు ఆర్థిక అంశాలు, స్పోకెన్ ఇంగ్లీష్, సైన్సు, ఫొటోగ్రఫీ వంటి వాటితో శిక్షణ ఇస్తోంది. కమ్యూనిటీ ఉండే ప్రజలకు వర్షపు నీటిని ఆదా చేయడం, సేంద్రియ వ్యవసాయం, నర్సరీ మేనేజ్‌మెంట్, రాంచీ ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సదస్సులోనూ ప్రదర్శించింది. ప్రస్తుతం ఓపెన్‌ఫీల్డ్ వార్షికాదాయం రూ.50 లక్షలకు పైమాటే. □



## వృషభ శాపం

**అమృతం కోసం దేవతలు,** రాక్షసులు చేసిన క్షీరసాగర మథనంలో ఎన్నో వస్తువులు ఆవిర్భవించాయి. వాటన్నింటితో పాటు హాలాహల ఎగజిమ్మింది. దేవదానవులందరూ భయపడ్డారు.

అప్పుడు జగరక్షకుడైన పరమశివుడు ఆ హాలాహలాని పరమ ప్రీతితో సేవించాడు. ఆ ప్రయత్నంలో కొన్ని విషపు చుక్కలు నేలపై చిందబోతుండగా వెంటనే వాటిని నందీశ్వరుడు తాగేశాడు. అది చూసి అందరూ ఉలిక్కిపడ్డారు. నందీశ్వరుడికి ఏమవుతుందోనని ఆందోళన చెందారు. అప్పుడా మహాదేవుడు అభయమిస్తూ నంది నా నమ్మినబంటు. నన్ను శరణుజొచ్చినవాడు. అందుకే నాశక్తులన్నీ అతడికి సంక్రమించాయి. నందికి నా రక్షణ ఎన్నటికీ ఉంటుంది అన్నాడు. తనను విశ్వసించిన వారికి పరమేశ్వరుడు ఎంత శక్తినిస్తాడో ఆ సంఘటన స్పష్టం చేసింది. పరమేశ్వరుడి వాహనమైన వృషభాన్ని ధర్మానికి ప్రతిరూపంగా భావిస్తారు.

'వృష' అంటే ఉత్కృష్టమైన, 'భ' అంటే ప్రకాశం అని అర్థం. ఆ రెండూ కలిసి 'వృషభం' అనే నామం నందికి సార్థకమైంది. మహేశ్వరుణ్ణి దర్శించుకునేందుకు రావణుడు ఒకసారి కైలాసానికి వెళ్లగా నందీశ్వరుడు అతణ్ణి అడ్డగించాడు. దాంతో కోపగించిన లంకాధీశుడు నువ్వో సామాన్యమైన ఎద్దువి! నన్ను అడ్డగిస్తావా? అంటూ తూలనాడాడు. పైగా కోతిలా కనిపిస్తున్నావని వెక్కిరించాడు. దాంతో వృషభం ఆనగ్రహించి 'కోతి చేతిలో నీ సామ్రాజ్యం దహనమవుతుంది వానర మూక దాడి చేయడంతో నువ్వు పతనమవుతావు అని శపించింది. పరమేశ్వరుడు పరమాత్మకు ప్రతీక అయితే వృషభం' జీవాత్మకు ప్రతీక అని మన ధర్మగ్రంథాలు వ్యాఖ్యానించాయి. □

## వేసవి తాపానికి చెక్..



★. మనం ఎప్పుడూ వినే మాట.. రోజుకు ఆరు నుంచి ఎనిమిది గ్లాసుల నీళ్ల తాగాలనేది.కానీ తాజాగా నెబ్రాస్కాలింకన్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని బట్టి ఆ లెక్క అందరికీ ఒకలా కాకుండా మనిషి మనిషికీ మారుతుంది. వాళ్ల ఆరోగ్యస్థితి, చేసే పనులు, వాళ్లున్న వాతావరణం లాంటి అనేక అంశాలను బట్టి శరీరానికి మారుతుంది. వాళ్ల ఆరోగ్యస్థితి, చేసే పనులు, వాళ్లున్న వాతావరణం లాంటిఅనేక అంశాలను బట్టి శరీరానికి నీళ్ల అవసరమవుతాయి. తమకు ఎంత కావాలనిపిస్తే అంతే తాగాలి,

★ తగినన్ని నీళ్ల తాగకపోయినా, అతిగా తాగినా కూడా ప్రమాదమేనంటున్నారు.

★ దాహం మరీ ఎక్కువయ్యేదాకా నీళ్ల తాగకుంటే చాలా ఎక్కువ నీళ్ల తాగాల్సి వస్తుంది. అది కడుపుబ్బరం, తలనొప్పి, మైకం లాంటి సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది.

★ ఎండలో వెళ్లేట్లయితే నీళ్ల ఎక్కువ తాగాలి. లేకుంటే చెమట రూపంలో నీరు వెళ్లిపోయి డీహైడ్రేషన్ ఏర్పడు ప్రమాదం ఉంది.

★. ఎండగా ఉన్నప్పుడు కూల్‌డ్రింక్స్ సోడా, ఐస్, ఎసెన్స్ కలిపిన పండ్లరసాలు, కోల్డ్ కాఫీ లాంటి పానీయాలు తాగాలనిపిస్తుంది. నిజానికి ఇవన్నీ హాని చేసేవే. కనుక వాటికి బదులు నీళ్ల తాగడమే మంచిది. ★ మనం చాలాసార్లు నిలబడి నీళ్ల తాగుతాం. దీనివల్ల రక్తం పల్చబడుతుంది. వాపు లాంటి సమస్యలు వస్తాయి. అందువల్ల ఇక నుంచి కూర్చుని నీళ్ల తాగండి. □

## ఆరుబయట ఆడుతున్నారా !

**ఈ రోజుల్లో పిల్లలు గ్యాడ్జెట్లతోనే సమయం ఎక్కువగా గడిపేస్తున్నారు. దాంతో వాళ్లలో ఒత్తిడి, ఊబకాయం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఈ సమస్యలకు శారీరక శ్రమనిచ్చే ఆటలాడటమే పరిష్కారం.** అప్పుడే ఆరోగ్యంగా ఉంటారు. జ్ఞాపకశక్తీ మెరుగవుతుంది.

పెద్దల్లో మాత్రమే కాదు పిల్లల్లోనూ ఒత్తిడి ఎక్కువే. ఇందుకు కారణాలు అనేకం. ఆరుబయట ఆటలు వీరిలో ఆ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరానికి డి-విటమిన్ అందిస్తాయి. ఫలితంగా ఎముకలూ ఆరోగ్యంగా ఉంటాయి. రన్నింగ్, జంపింగ్ వంటివి బరువు పెరగకుండా చేస్తాయి. స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

✦ పిల్లలు ఆడటం మొదలుపెడితే ఆపడం కష్టం. అంతలా లీనమైపోతారు మరి. ఇదీ మంచిదేనట. వారు ఆటలోని ప్రతి అంశాన్నీ నిశితంగా గమనించడం అలవాటవుతుంది. పైగా సహజకాంతిలో ఆడితే కంటిచూపూ మెరుగవుతుంది.



✦. ఆరు బయట ఆడటం వల్ల తోటి పిల్లలతో కలుస్తారు. మాట్లాడతారు. దాంతో సామాజిక నైపుణ్యాలు మెరుగుపడటమే కాకుండా, సొంతంగా ఆలోచించడమూ నేర్చుకుంటారు. గాలి, వెలుతురులో ఆడటం వల్ల వారిలో మెలటోనిన్ వృద్ధి చెంది, చిన్నారులకి నిద్ర బాగా పడుతుంది.

✦. బుడతలు బయట ఆడుతున్నారంటే చుట్టూ ఉండే పరిసరాలను గమనించకుండా ఉంటారా! ఏ మూల ఏముందంటూ ప్రతి విషయాన్నీ తెలుసుకోవడానికే చూస్తారు. ఈ అలవాటు వారిలో సృజనాత్మకతను మెరుగుపరుస్తుంది. అంతేకాదు ఆందోళన, నిరాశ నిస్పృహలు దరిచేరనీయదు. ఇంకా ఏడిహెచ్‌డి లక్షణాలు ఉంటే వాటినీ తగ్గిస్తుంది. □




# అరకులో పాగా వేసేదెవరో..

(ప్రభాతవార్త / పాడేరు)
భారతదేశంలోని అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గాల్లో అరకు పార్లమెంట్ ఒకటి. అరకు పార్లమెంట్ పరిధిలో పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వాటిలో అల్లూరి జిల్లాలో పాడేరు(ఎస్టీ), అరకు(ఎస్టీ), రంపచోడవరం(ఎస్టీ), పార్వతీపురం మన్యం జిల్లా పరిదిలో కురుపాం(ఎస్టీ), సాలూరు(ఎస్టీ),పాలకొండ (ఎస్టీ) పార్వతీ పురం (ఎస్సీ) అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి.అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 15 లక్షల 54 వేల,633 మంది ఓటర్లు ఉండగా ఇందులో ఏడు లక్షల 53 వేల 709 మంది పురుష ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 8లక్షల 813 మంది ఓటర్లు ఉన్నారు.అలాగే సేవా ఓటర్లు 2,520 మంది ఉండగా వికలాంగుల ఓటర్లు 21వేల 894 మంది ఓటర్లు ఉన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో 23 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు సైతం ఉన్నారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎలాగైనా కైవశం చేసుకోవాలని బిజెపి అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీతను ఎన్నికల బరిలో దించగా, వైసిపి అరకు ఎంపి అభ్యర్థిగా డాక్టర్ గుమ్మా తనూజరాణిని ఎంపి అభ్యర్థిగా బరిలో దించగా ఇండియా కూటమి సిపిఎం అభ్యర్థిగా అప్పలనర్స పాచి పెంట తలపడుతున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో ప్రధానంగా బిజెపి-వైసిపి మధ్య తీవ్ర పోటీనెలకొని ఉంది. నువ్వా నేనా అంటూ అరకు పార్లమెంట్‌లో ఇరుపార్టీలు పోటీ పడుతున్నాయి. రాష్ట్రంలో విభజన అనంతరం అరకు పార్లమెంట్‌కు వైసిపి ఎంపి అభ్యర్థిగా మొదటి సారిగా కొత్తపల్లి గీత పోటీ చేసి సుమారు 92 వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో కొత్తపల్లి గీత పోటీ చేయలేదు. అయితే 2019 ఎన్నికల్లో అరకు వైసిపి ఎంపి అభ్యర్థిగా గొడ్డేటి మాధవి పోటీ చేసి అరకు ఎంపిగా విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో టిడిపి తరుపున సీనియర్ పార్లమెంటీరియన్ కిశోర్ చంద్రదేవ్, కాంగ్రెస్ తరుపున కిశోర్ చంద్రదేవ్ తన కుమార్తె శృతి దేవి వైరిచర్ల పోటీ చేసారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం అరకు పార్లమెంట్‌కు జరిగిన రెండు ఎన్నికల్లో వైసిపి ఎంపి అభ్యర్థులే ఎంపిలుగా విజయం సాధించారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు గా గతంలో ఎంపిగా పనిచేసిన అనుభవం కలిగిన మాజీ ఎంపి కొత్తపల్లి గీత అభ్యర్తిత్వాన్ని ఖరారు చేస్తూ అరకు పార్లమెంట్ ఎన్డీఎ కూటమి ఎంపి అభ్యర్ధిగా బరి లో దించారు. ఎన్డీఎ అభ్యర్థి కొత్తపల్లి గీత అరకు పార్ల మెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవార్గల్లో విస్తృతం గా పర్యటిస్తూ రోడ్ షోలు, సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా అరకు పార్లమెంట్ నియోజక వర్గాన్ని కైవశం చేసుకుని బిజెపి సత్తా చాటాలని ఎంపి గీత ప్రతిష్టాత్మకంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. వైసిపిలో ఉంటూ బిజెపిలోకి చేరిన గీతకు వైసిపిలో ఉన్న నాయకులతో కార్యకర్తలతో ఉన్న పరిచయాలు ఉండటంతో గీతకు కలిసి వస్తుందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. కొత్తపల్లి గీత నామి నేషన్‌కు భారీ ఎత్తున జనసమీకరణ చేపట్టడమే కాకుండా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఫగన్ సింగ్ హాజరు కావడం అలాగే అరకులోయలో సినీనటి ఖుష్బూ చేత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో ఎన్డీఎ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి వర్గంలో కూడా గీత కు స్థానం ఉంటుందనే ప్రచారం కూడా జోరుగా సాగు తుంది. వైసిపి ధీటైన అభ్యర్థి కొత్తపల్లి గీత కావడంతో



పాటు ఎన్నికల ప్రచారంలో ముందుండటంతో ప్రత్యర్థుల్లో అందోళన గుబులు పట్టుకుంది. అయితే వైసిపికి ఓటు బ్యాంక్ ఉండటంతో అరకు ఎంపికి బిజెపి-వైసిపి అభ్య ర్థుల మద్యే పోటీ ఉండనుంది.వైసిపి అభ్యర్థి డా.గుమ్మ తనూజరాణి అరకు పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్నారు. ఈమె అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు కోడలు. అరకు పార్లమెంట్ పరిధిలో 2014, 2019ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలే విజయం సాధించి ఉన్నారు. పార్లమెంట్ పరిధిలో ఏడు నయోజకవర్గాల్లో కూడా వైసిపి ఎమ్మెల్యేలు ఉన్నారు.అరకు పార్లమెంట్ ఎన్నికల్లో తనూజరాణి ఎన్నికల బరిలో ఉంటూ ప్రత్యేకంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. అభ్యర్థి తనూజరాణి గెలిపించాలంటూ స్టార్ క్యాంపేయిన్‌గా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జిల్లా చైర్‌పర్సన్ సుభద్ర, పరిశీలకులు శోభా హైమావతి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.అరకు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు,రోడ్‌షోలు,బహిరంగ సభల్లో ఎంపి అభ్యర్థిగా పాల్గ్ ంటూ వారితో కలిసి ఎన్నికల ప్రచారంలో ఎంపి అభ్యర్థి తనూజరాణి పాల్గొన్నారు.
అరకు పార్లమెంట్ నియోజక వర్గంలో వైసిపికి పట్టు ఉండటంతో నియోజక వర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులను ఫాలో అవుతూ వారితో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కేవలం పార్లమెంట్ పరిధిలో వైసిపికి గిరిజన ప్రజల్లో ఆధరణ ఉండటంతో ఈ ఎన్నికల్లో కూడా వైసిపికే ప్రజలు పట్టం కడతారనే నమ్మకంతో ప్రచారంలో పాల్గొంటున్నారు. క్రాస్ ఓటింగ్ ఉండదనే నమ్మకంతో ఆయా ఎమ్మెల్యే అభ్యర్థులతో ప్రచారంలో పాల్గొంటూ ముందుకు సాగుతున్నారు. అయితే పోటీ మాత్రం బిజెపి-వైసిపి మధ్య ఉంటుంది, ఆ దిశగా వైసిపి ఎంపి అభ్యర్థి తనూజరాణి ఎన్నికల ప్రచారంలో ముందుకు వెళుతున్నారు. ఇండియా కూటమి సిపిఎం-సిపిఐ వామపక్ష పార్టీలు అరకు పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా అప్పలనర్స పాచిపెంట ను ఎన్నికల బరిలో దించారు.అయితే ఎంపి అభ్యర్థి అప్పలనర్స గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జిఒ నెంబర్3 సాధన కమిటీ అధ్యక్షులుగా,వివిద గిరిజన విద్యార్థి సంఘాలకు నాయకులుగా ఉంటూ గిరిజన హక్కులు, చట్టాలుపై పోరాటాలు చేస్తూ అరకు పార్లమెంట్‌లో అన్ని వర్గాలకు సుపరిచితులు కావడంతో ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి ఎంపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు.అయితే ఓటింగ్ శాతం ఎలా ఉంటుందో తెలియదు గానీ అధికార వైసిపికి బిజెపికి సిపిఎం ఎంపి అభ్యర్థి అప్పలనర్స గట్టి పోటీ ఇచ్చేఅవకాశాలు ఉన్నాయి. ఏదిఏమైనా ఈ ఎన్నికల్లో అరకు పార్లమెంట్ స్థానాన్ని ఎలాగైనా కైవశం చేసుకోవాలని ఎన్డీఎ కూటమి ఎంపి కొత్తపల్లి గీత,మూడవ సారి అరకు ఎంపి స్థానంపై వైసిపి జెండా ఎగురవేయాలని అధికార పార్టీ వైసిపి పోటాపోటీగా హోరా హోరీగా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు.ఈ ఎన్నికల్లో గిరిజన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాబట్టీ గెలుపు బిజెపిదే నంటూ ఎంపి అభ్యర్థి గీత ధీమా వ్యక్తం చేస్తుండగా మూడవ సారి అరకు ఎంపి పీఠం వైసిపిదే నంటూ ఆ పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తుండగా..రెండు పార్టీలను కాదని ఈ సారి ఇండియా కూటమికే గిరిజన ప్రజలు పట్టం కట్టనున్నారని సిపిఎం పార్టీ అబిప్రాయం వ్యక్తం చేస్తుంది.

# ఎండవేడిమికి మారిన ప్రచార శైలి

## ఉదయం సాయంత్రం ప్రచారం - మధ్యాహ్నం మంతనాలు

(ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్) ఎండల వేడిమి రికార్డు స్థాయికి చేరడంతో అభ్యర్థులు ప్రచారం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం పది గంటల నుంచి తీక్షణమైన ఎండ ప్రభావం ఉంటోంది. సాయంత్రం నాలుగైదు గంటల వరకు వడగాలులు వీస్తూనే ఉన్నాయి. దీనితో ప్రచార శైలిలో మార్పులు చేసుకున్నారు. ఉదయం ఆరున్నర, ఏడు గంటల సమయంలోనే ఎన్నికల ప్రచారానికి అభ్యర్థులు, పార్టీనేతలు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం పదిన్నర, పదకొండు గంటల వరకు ప్రచారం కొనసాగించి తిరిగి ఎన్నికల శిబిరాలకు, ఇళ్లకు చేరుకుంటున్నారు. కుల సంఘాల ప్రతినిధులు. వర్గాలు, ఇతర నేతలతో చర్చించడానికి మధ్యాహ్నం సమయం కేటాయిస్తున్నారు. భోజనం తరువాత కొంత విరామం తీసుకుని మూడున్నర నాలుగు గంటలకు మళ్లీ ప్రచారానికి బయలుదేరుతున్నారు. సాయంత్రం ఆరుగంటల వరకు ప్రచారం నిర్వహించి ఆ తరువాత రోడ్‌షోలు. సభలకు హాజరుఅవుతున్నారు. పార్టీలో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి నేతల పర్యటన సమయంలో మాత్రమే ప్రచారంలో మార్పులు చేసుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌లో నాల్గవ దశలో పోలింగ్ ఉండటంతో ఎన్నికల వేడి సమస్య ఎదురౌతోంది. ఎండ ప్రభావం అధికంగా ఉండటంతో కార్యకర్తలు కూడా నాయకుల వద్దకు వెళ్లడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. జనసమీకరణ మరో సమస్యగా మారింది. సాధారణంగా సభలు విజయవంతం కావడానికి కొందరికి డబ్బు ఇచ్చి తీసుకువస్తుంటారు. సాధారణంగా ఒక్కొక్కరికి 5 వందల రూపాయలు ఇచ్చి బిర్యానీ ప్యాకెట్లను అందించే వారు. అయితే ఈసారి ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో డబ్బు తీసుకుని సహలకు హాజరయ్యేవారు తమ రేటును కూడా అదనంగా వంద నుంచి రెండు వందలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. సభలకు ప్రజలు హాజరుకాకుండా వెలవెలబోతే ఆయా అభ్యర్థులకు ప్రజల ఆదరణ ఉండటం లేదన్న భావన కలిగే ప్రమాదం ఉంటుంది. దీనితో డబ్బు ఖర్చుకు వెనుకాడకుండా అభ్యర్థుల జనసమీకరణపై దృష్టి పెడుతున్నారు. ముఖ్యంగా కీలక నేతల సభలు, రోడ్‌షోలో మిట్టమధ్యాహ్నం జరిగే పరిస్థితి ఉంటే అభ్యర్థులు జనసమీకరణ విష యంలో మరింత ఎక్కువఖర్చు పెట్టవలసివస్తోంది.






# ఒంగోలు పార్లమెంటులో ఢీ అంటే ఢీ!

(ప్రభాతవార్త / ఒంగోలు)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద రాజకీయ చర్చకు చెరదించింది. రెండు నెలలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవ్వరు అనే విషయంలోఉత్కంఠత నెలకొంది. ఆఖరి జాబితాలో చంద్రబాబు నాయుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరును ఖరారుచేస్తూ ఉత్కంఠతకు తెరదించారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి 2019 లో వైసీపీ నుండి ఒంగోలు ఎంపీగా ఎన్నికయ్యారు. తిరిగి తనకు టికెట్ దక్కుతుందని ఆశించిన వైసీపీ అధినేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు 2024లో టికెట్ ఇవ్వలేదు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నో ప్రయత్నాలు చేసిన ఫలితం దక్కలేదు. విధిలేని పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరారు. చంద్రబాబు హామీ మేరకు ఒంగోలు పార్లమెంటు టీడీపీ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ఇప్పటికే నాలుగుసార్లు ఎంపీగా మాగుంట గెలిచారు. ఒక సారి ఎమ్మెల్సీ అయ్యారు. తిరిగి ఎంపీగా పోటీలోకి దిగారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన మాగుంట ఆయన సోదరుడు దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి వారసత్వంగా రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. నెల్లూరుకు చెందిన పలువురు రాజకీయ నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా రాణించారు. వారందరిలో ప్రత్యేక స్థానంలో నిలిచే వ్యక్తి దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి, ఆయన ఎంపీగా పనిచేసేంది ఒక్కసారి అయినా తన సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన సోదరుడే మాగుంట శ్రీనివాసులురెడ్డి. ఆయన మరణానంతరం మాగుంట శ్రీనివాసులురెడ్డి రాజకీయ అరంగేట్రం చేశారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి 1953 అక్టోబరు 15న నెల్లూరు జన్మించారు. ఆయన వ్యక్తిగత జీవితాన్ని పరిశీలిస్తే ఆయన భార్య పేరు మాగుంట గీతాలత, వారికి ఇద్దరు సంతానం. ఒంగోలు ఎంపీగా 1996, 2004, 2009, 2019 ఎన్నికల్లో గెలుపొందారు. 2014 ఎన్నికల సమయంలో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి టీడీపీలో చేరారు. 2014 ఒంగోలు ఎంపీగా టీడీపీ తరుపున పోటీ చేసి ఆయన ఓటమి పాల య్యారు. 2015లో ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల తరుపున శాసనమండలి సభ్యునిగా తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కానీ పార్టీలో తలెత్తిన అంతర్గత కారణాల వల్ల ఆయన 2019 మార్చి 16న టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఒంగోలు లోకసభ స్థానం నుండి వైసీపీ తరుపున పోటీ చేసి భారీ విజయాన్ని సాధించారు. 2024 ఫిబ్రవరి 28న పలు కారణాలతో వైఎస్సార్ సీపీకి రాజీనామా చేసి మార్చి 16న తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ ఎన్నిక ల్లో తన కుమారుడు రాఘవరెడ్డిని ఎంపీగా బరిలోకి దింపాలని భావించారు. కానీ ఈసారిఎన్నికల్లో మాత్రం ఆయనే పోటీ చేయాలని చంద్రబాబు కోరినట్లు సమాచారం. తాజాగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు టీడీపీ టికెట్ కేటాయించారు. ఒంగోలు పార్లమెంటుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రంగంలోకి దించారు. సీఎం జగన్ కావాలనే చెవిరెడ్డిని ఒంగోలు నుంచి రంగంలోకి దింపారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



### మాగుంట బలమేమిటి?

ఒంగోలు కేంద్రంగా రాజకీయ జీవితం ప్రారంభించడం, వ్యాపారాలను కూడా ఒంగోలు నుంచే మానిటరింగ్ చేసే కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం, దేశంలో ఎక్కడ పర్యటించిన నెలలో కనీసం రెండు సార్లు ఒంగోలులో బస చేయడం, ఆయన ఉన్నప్పుడు వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం కల్పించడం, ప్రత్యేకించి పర్యవేక్షించడానికి ఒక కార్యాలయం, సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఎంపీ ఎక్కడున్నారు, ఎప్పుడువస్తారు, ఆ రోజు కార్యక్రమాలేంటి అనే విషయాలను క్రమం తప్పకుండా విడుదల చేయడం, ఎవరైనా వృద్ధులు, పేదవారు వచ్చి సాయం చేయాలని కోరితే సొంత నిధుల నుంచి ఆర్థిక సాయం అందించడం ఒక్కో సారి వివిధ నియోజకవర్గాల్లో నుంచి వచ్చిన ముఖ్య నాయకులకు ఉచితంగా దారి ఖర్చు అందజేయడం, ఒంగోలు వచ్చిన ప్రతి సారి మీడియాతో మమేకం అవడం, చేస్తున్న కార్యక్ర మాల గురించి వివరించడం, నెలలో కనీసం ఒకటి రెండు నియోజకవర్గాల్లో పర్యటించడం, అక్కడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది. స్థానికులు ఇచ్చినఅర్జీలను రాష్ట్ర, దేశ స్థాయిల్లో అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ సమాచారాన్ని నేరుగా మాగుంట కార్యాలయం ద్వారా అర్జీ దారులకు తెలియజేయడం జరుగుతుంది. జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఎస్పీల వద్దకు నేరుగా వెళ్ళి నియోజకవర్గాల్లో ఉంటే సమస్యలను వివరించి స్థానిక నాయకులను, అధికారులను పరిచయం చేసి ఎప్పుడైనా వివిధ సమస్యలు నిమిత్తం వస్తే సాయం చేయాలని చెప్పడం కార్యాలయంలో ఉన్నంత సేపు చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు చెప్పేవి కూలంకుషంగా విని నోట్ చేయించి ఆ మేరకు వారికి తిరిగి సమాచారాన్ని అందించి సమస్యలు పరిష్కరిస్తుంటారు.

### చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బలం




వైఎస్సార్‌సీపీ బలమే చెవిరెడ్డి బలం. ప్రస్తుతం ఒక నియోజకవర్గం మినహా తక్కిన వాటిల్లో వైసీపీ ఎమ్మెల్యేలు ఉండటం, జగన్ ఫొటోతో ప్రచారంలో దిగడం, వేరే మార్గం లేకపోవడం, ఎన్నికల ఖర్చుల కింద ఎంత డబ్బు అయిన ఖర్చుపెట్టేందుకు వెనుకాడకపోవడం, రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ జగన్ దగ్గర ఏ పనినైనా పట్టుపట్టి సాధించుకోవడం చెవిరెడ్డి దిట్ట. తిరుపతి డెవలప్‌మెంట్ అధారిటి బోర్డు సభ్యునిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికి వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యం కల్పించడం, ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యేలందరూ నాకు తప్పకుండా సహకరిస్తారనే నమ్మకాన్ని కలిగి ఉండటం చెవిరెడ్డి నమ్ముకున్నారు. తాను గెలిస్తే జిల్లాను సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా మేనిఫెస్టోను రూపొందిస్తామని వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొనడం విశేషం. మాగుంట, చెవిరెడ్డి ఇద్దరు పశ్చిమ ప్రాంతంపైన ఎక్కువ దృష్టి పెట్టడం విశేషం. ఎక్కువగా రెడ్డిసామాజిక ఓట్లు ఎవరికి పడతాయో, ఇరు పార్టీల అభ్యర్థులు యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలపై కేంద్రీకృతం చేసుకోవడం పరిపాటిగా మారింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అయితే పొదిలి కేంద్రంగా అద్దె ఇల్లు తీసుకొని నిత్యం పశ్చిమ ప్రాంతంలో పర్యటించడం జరుగుతుంది. మాగుంట శ్రీనివాసులురెడ్డి కూడా మార్కాపురంలో అద్దె ఇల్లు తీసుకుని విస్తృతంగా పశ్చిమ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. వీరి గెలుపోటములు పశ్చిమ ప్రాంతంలో ఎవరి వైపు మొగ్గుచూపుతారో వారే ఈ ఎన్నికల్లో గెలుపొందుతారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు.
చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# ప్రతీకారాల నందికొట్కూరులో బ్యాలట్ యుద్ధం

(ప్రభాతవార్త / నందికొట్కూరుటౌన్)
నందికొట్కూరు ఒకప్పుడు కక్షలు కార్పణ్యాలు, హత్యలు, ప్రతీకార హత్యలతో అట్టుడికింది. కానీ నేడు నేటి తరాలు ఒకటే అయినా ఈ రాజకీయ యుద్ధ సమీకరణలో తన, మన, బంధువర్గం అంటూ ఏదీ లేదు. ఎన్నికల కారుమేఘాలు కమ్ముకున్నాయి. గెలుపు తమదేనంటున్న వైసీపీ, మెజారిటీపైనే మా దృష్టి అంటున్న తెలుగుదేశం. ఇలా నువ్వా..నేనా.. సై అంటే సై.. అంటూ విమర్శనాస్త్రాలకు పదును పెడుతున్నారు. అందరూవారే. వేరేవారెవరూలేరు. అంతా ఒకప్పుడు కలిసి ఉన్నవారే. ఒక నాయకుడువేసిన రాజకీయ బీజం వల్ల నందికొట్కూరులో రాజకీయం రావణకాష్టంలా రగులుతూనే ఉంది. నందికొట్కూరు నియోజకవర్గం ఒకప్పుడు మాజీ మంత్రి బైరెడ్డి శేషశయనారెడ్డి, మాజీ ఎంపీ మద్దూరు సుబ్బారెడ్డి వర్గాలు రాజకీయాలు వారి కనుసన్నల్లో నడిపారు. అప్పట్లో బైరెడ్డి శేషశయనారెడ్డికి అత్యంత సన్నిహితంగా కలిసి వున్న వ్యక్తి గౌరు జనార్ధనరెడ్డి. వీరిరువురు ఒక వర్గం, మద్దూరు సుబ్బారెడ్డి మరో వర్గంగా పోటీ పడేవారు. అయితే గౌరు జనార్దనరెడ్డి మరణానంతరం అనూహ్యంగా ఎవరూ ఊహించనివిధంగా రాజకీయ ఆగర్భ శత్రువులుగా ఉన్న బైరెడ్డి శేషశయనారెడ్డి వర్గంలోని జనార్దనరెడ్డి కుమారుడు గౌరు వెంకట రెడ్డిని రాజకీయ ఆరంగేట్రానికి మద్దూరు సుబ్బారెడ్డి శ్రీకారం చుట్టి సఫలీకృతమయ్యాడు. దీంతో అత్యంత సన్నిహితంగా కలిసి ఉన్న బైరెడ్డి, గౌరువర్గాలు రాజకీయంగా ఢీఅంటేఢీ అంటూ పోటీపడ్డారు. అనూహ్యంగా బైరెడ్డి శేషశయనారెడ్డి కుమారుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డి రాజకీయంగా తెరపైకి రావడంతో అతనికి పోటీగా మద్దూరు సుబ్బారెడ్డి గౌరువెంకటరెడ్డిని ఎన్నికల బరిలోకి దించారు. ఈ ఎన్నికల్లో బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాడు. అనంతరం జంట హత్యల కేసులో గౌరు వెంకటరెడ్డికి జీవితఖైదు పడింది. మరోసారి 2004లో ఎన్నికలు రాగా బైరెడ్డి రాజశేఖరరెడ్డిపై గౌరువెంకటరెడ్డి భార్య గౌరు చరితారెడ్డి ఎన్నికల్లో బరిలో నిలవగా గౌరు చరితారెడ్డి విజయం సాధించారు. అయితే మరోసారిఎన్నికల సమయానికి 2009లో నందికొట్కూరును ఎస్‌సి రిజర్వేషన్‌ను కేటాయించడంతో బైరెడ్డి రాజశేఖరరెడ్డి, గౌరు చరితారెడ్డిలు ఇరువురూ పాణ్యం నియోజకవర్గానికి వలస వెళ్లారు. అనంతరం వీరిమద్దతుతో రాజకీయాలు జరిగాయి. అనంతరం గౌరు వెంకట రెడ్డి బావ మాజీ ఐపిఎస్అధికారి మాండ్ర శివానందరెడ్డి రాజకీయఅరంగేట్రం చేసి 2014 సంవత్సరంలో వైసీపీపార్టీ తరుపునతాను బలపరచిన ఐజయ్యను నందికొట్కూరు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. కాగా అపుడు తెదేపా అధికారంలోకి రావడంతో మాండ్ర శివానందరెడ్డి తెదేపాలో చేరి, ఇప్పటి వరకు అదే పార్టీలో కొనసాగుతున్నాడు. ఈ తరుణంలో ఎవరూ ఊహించనివిధంగా బైరెడ్డిశేషశయనారెడ్డి మరో కుమారుడు అయిన బైరెడ్డి మల్లికార్జునరెడ్డి చిన్న కుమారుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి నంది కొట్కూరు రాజకీయంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి వారసుడిగా రాజకీయ ఆరంగేట్రం చేశారు. కాగా కొద్ది రోజులకే తన పెద్దనాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డికి, సిద్దార్థరెడ్డిల మధ్య దూరం పెరిగింది. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడంతో తెలుగుదేశం పార్టీ తరుపున బండి జయరాజును మాండ్ర శివానందరెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయించగా, పోటీగా వైసీపీ పార్టీ తరుపున తోగూరు ఆర్థర్‌ను బైరెడ్డి సిద్దార్థరెడ్డి మద్దతుతో రంగంలోకి దించారు. ఈ ఎన్నికల్లో ఆర్థర్ విజయం సాధించారు. కానీ వారి మధ్య కొద్ది రోజులకే అభిప్రాయ బేధాలు పొడచూపడంతో చివరిదాకా కొనసాగాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో నంది కొట్కూరుతో పాటు పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో సార్వత్రిక ఎన్నికల్లో 77 సర్పంచ్‌లకుగానూ దాదాపు 68 సర్పంచ్ స్థానాలు ఏపీ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ మద్దతుదారులు విజయం సాధించగా, తెలుగుదేశంమద్దతుదారులు 9మంది, బిజెపి మద్దతుదారులు ఒక్కరు విజయం సాధించారు. అదేవిధంగా 65 ఎంపీటీసీస్థానాలు ఉండగా 57ఎంపీ టీసీలు వైసీపీ మద్దతు దారులు విజయం సాధించగా, టీడీపీ తరుపున ఐదు, బిజెపితరుపున ఒక్కరు విజయం సాధించారు. అదేవిధంగా ఎంపీపీలు ఆరుమంది వుండగా వైసీపీ మద్దతుదారులు ఆరుగురు, జెడ్‌పిటీసీలు ఆరుగురుకుగానూ వైసీపీ అభ్యర్థులే విజయం సాధించారు.ప్రస్తుతం సింగిల్‌విండో చైర్మన్లు ఎనిమిదిమంది సిద్దార్థ మద్దుతుదారులుపదవుల్లో కొనసాగుతున్నారు. అదేవిధంగా నంది కొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులకు 29 మంది కౌన్సిలర్లు వుండగా ఎమ్మెల్యే ఆర్థర్ మద్దతుదారులు నలుగురు, సిద్దార్థ మద్దతుదారులు 24 మంది, టీడీపీ నుంచి ఒక్కరు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. అయితే పై కౌన్సిలర్లలో సిద్దార్థరెడ్డి ఆరుగురు తన మద్దతుదారులను కౌన్సిలర్‌గా పోటీచేయించి విజయం సాధించేందుకు కృషిచేశారు. 2024అసెంబ్లీఎన్నికలు సమీపించడంతో నందికొట్కూరు రాజకీయ చిత్రపటం రూపురేఖలు ఆనూహ్యంగా మారిపోయాయి. అందులో మొదటిది అధికార పార్టీ ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు మరోసారి ఎమ్మెల్యే టికెట్ ఆపార్టీ నుంచి రాకపోవడం, సిద్దార్థ రెడ్డి చెప్పిన వ్యక్తి ధారసుధీర్‌కు రావడం, అదేవిధంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డితో పాటు ఆయన కూతురు బైరెడ్డి శబరిలు టీడీపీ పార్టీ కండువా కప్పుకున్నారు. మరోవైపు అప్పటిదాకా నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మాండ్ర శివానందరెడ్డిబరిలో ఉన్నాడనే విషయంపై నీలినీడలు కమ్ముకున్నాయి. కారణం నంద్యాల పార్లమెంట్ తెదేపా అభ్యర్థిగా బైరెడ్డి శబరి రంగంలోకి దిగుతున్నట్లు పుకార్లు షికార్లుచేశాయి. దీంతో మాండ్ర, బైరెడ్డిలు ఒకేపార్టీలో ఉన్నా రాజకీయవైరం తప్పని పరిస్థితిగా మారింది. ఏదైతేనేమీ చంద్రబాబు నాయుడు మాండ్ర శివానంద రెడ్డికి నచ్చజెప్పి బైరెడ్డి శబరికి నంద్యాల పార్లమెంట్ టికెట్ కేటాయించేలా నిర్ణయంతీసుకోవడం జరిగింది. అదేసమయంలో ఎమ్మెల్యేతోగూరు ఆర్థర్ టీడీపీ టికెట్ ఆశిస్తున్నాడనే సమాచారం ఉన్నా, మాండ్ర శివానందరెడ్డి మద్దతుదారుడు గిత్తాజయసూర్యకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. దీంతో తోగూరుఆర్థర్ కాంగ్రెస్ ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిళ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతోపార్టీల బలాబలాల అంచనాల మార్పులు,చేర్పులు కనపడే పరిస్థితి నెలకొందనే చర్చమొదలైంది. నందికొట్కూరు నియోజకవర్గంలో అధికారపార్టీకి చెందిన బైరెడ్డిసిద్దార్థరెడ్డి బలమైన అనుచరవర్గం, ప్రజాప్రతినిధుల క్యాడర్‌ఉంది. దీంతో గెలుపు తమదేననే ధీమా ఆపార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం కూడా గ్రామగ్రామాన మరోవైపు తోగూరుఆర్థర్ తనదైనశైలిలోతనకుపట్టు ఉన్నమండలాలు,గ్రామాల్లో పర్యటిస్తూ ఓట్లు చీల్చడమే ధ్యేయంగా పావులు కదుపుతున్నారు.







# పంజాబ్‌పై చెన్నై ప్రతీకార విజయం



## 28 పరుగుల తేడాతో 6వ గెలుపు

**న్యూఢిల్లీ:** డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్రతీకార విజయం సాధించింది. ఐపిఎల్ 17వ సీజన్‌లో తమపై ఆధిపత్యం చెలాయిస్తున్న పంజాబ్ కింగ్స్‌కు ఎట్టకేలకు చెక్ పెట్టింది. ఐపిఎల్‌లో చెన్నైను రఫ్ఫాడించే ప్రయత్నం చేసిన పంజాబ్ కింగ్స్ ఎట్టకేలకు భంగపడింది. చెన్నై నిర్దేశించిన 167 పరుగుల లక్ష్యాన్ని ఛేదించ లేక పంజాబ్ 9 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసి చతికిలపడింది. దీంతో 28 పరుగుల తేడాతో గెలుపొందిన చెన్నై 6వ విజయంతో 12 పాయింట్లను చెన్నై సూపర్ కింగ్స్ తన ఖాతాలో వేసుకుంది. బౌండరీలతో జోరు మీదున్న ప్రభ్ సిమ్రాన్‌ను జడేజా బోల్తా కొట్టించగా, శశాంక్‌ను శాంట్నరన పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత మరోసారి తన మ్యాజిక్ చూపించిన జడేజా ఒకే ఓవర్లో సామ్ కరణ్ (3), అశుతోష్ శర్మ (7)లను ఔట్ చేసి పంజాబ్‌ను ఓటమి అంచుల్లోకి నెట్టాడు. 78 పరుగలకే టాప్ బ్యాటర్లంతా డగౌట్‌కు చేరిన వేళ టెయిలెండర్లు హర్షల్ పటేల్ (12), రాహుల్ చాహర్ (16), హర్‌ప్రీత్‌బ్రార్ (17)లు కాసేపు ప్రతిఘటించారు.

ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆది నుండి వరుస షాక్‌లు తగిలినా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా (43) పోరాటంతో జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. రాహుల్ చాహర్ 3/23), హర్షల్ పటేల్ (3/24)ల విజృంభణతో డిఫెండింగ్ చాంపియన్ పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే ఆపద్బాంధవుడిగా జడేజా మారగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (32), డారిల్ మిచెల్ (30)లు ఫర్వాలేదనిపించారు. పవర్ ప్లేలో ఓపెనర్ అజింక్యా రహానే (9) వికెట్ కోల్పోయిన చెన్నై ఆ తర్వాత మరింత కష్టాల్లో పడింది. స్పిన్నర్ రాహుల్ చాహర్ ఒకే ఓవర్లో కెప్టెన్ రుతురాజ్, డేంజరస్ శివం దూబే (0)ను గోల్డెన్ డక్‌గా వెనక్కి పంపాడు. దాంతో అప్పగి వరకూ పటిష్ట స్థితిలో ఉన్న చెన్నై 69 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది.

డారిల్ మిచెల్, మోయిన్‌అలీ ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యత తీసుకున్నారు. అయితే కాసేపటికే మిచెల్‌ను హర్షల్ పటేల్ ఎల్బీగా ఔట్ చేయడంతో చెన్నై మరింత ఒత్తిడిలో పడింది. ఆ దశలో మొయిన్ అలీ (17), మిచెల్ సాంట్నర్ (11) జతగా జడేజా (43) జట్టు స్కోర్ 100 దాటించారు. శార్దూర్ ఠాకూర్ (11) ఉన్నంత సేపు ధనాధన్ ఆడాడు. జడేజా ఏడో వికెట్‌కు 28 రన్స్ జోడించాడు. ఈ సీజన్‌లో ఆఖరి ఓవర్లలో బౌండరీలతో చెలరేగుతున్న ఎంఎస్ ధోనీ (0)ని హర్షల్ లో యార్కర్‌తో బౌల్డ్ చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన 20వ ఓవర్లో జడేజా సిక్సర్ బాది తర్వాతి బంతికే ఔట య్యాడు. దాంతో 167 పరుగులు చేసి పంజాబ్ ముందు 167 లక్ష్యాన్ని ఉంచింది.





## అక్టోబరు 6న భారత్-పాక్ మహిళా క్రికెట్ మ్యాచ్


### మహిళల టీ 20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల చేసిన బంగ్లా ప్రధాని హసీనా

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక మహిళల టీ 20 వరల్డ్ కప్-2024 షెడ్యూల్ విడుదలైంది. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా చీఫ్ గెస్ట్‌గా హాజరై ఈ టీ 20 మహిళా టోర్నీ లాంఛ్ ఈవెంట్ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ఆదివారం విడుదల చేశారు. అక్టోబరు 3 నుండి 20వ తేదీ వరకూ మహిళల టీ 20 ప్రంచ కప్ టోర్నీ జరగనుంది. 17, 18 తేదీల్లో సెమీస్, 20న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇక సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉన్నట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. ఈ టోర్నీలో 10 జట్లు పాల్గొనున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్లు నేరుగా టోర్నీకి అర్హత సాధించగా, మరో రెండు స్థానాల కోసం క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా ఈ 10 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కోజట్టు తమ గ్రూపులోని మిగిలిన నాలుగు టీమ్స్‌తో ఒక్కో మ్యాచ్‌ను ఆడతాయి. అక్టోబరు 3న ఇంగ్లాండ్-దక్షిణాఫ్రికా మధ్య మ్యాచ్‌తో ఈ టోర్నీ ప్రారంభమవుతుంది. అక్టోబరు 6న భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు సిల్‌హెట్ వేదిక కానుంది.. ఇక 19 రోజుల పాటు సాగే ఈ టోర్నీలో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. లీగ్ స్టేజ్ మ్యాచ్‌ల అనంతరం రెండు గ్రూపుల్లో టాప్-2లో ఉన్న జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. ఈ ఈవెంట్‌లో ప్రధానితో పాటు, బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ టీమ్ కెప్టెన్ నిగర్ సుల్తానా, టీమిండియా మహిళా క్రికెట్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఢాకా, సిల్‌హెట్ స్టేడియంలలో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి.

## టి- 20 వరల్డ్ కప్ టోర్నీకి 26 మంది అఫీషియల్స్



**న్యూఢిల్లీ:** ఐసిసి టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీ కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ 26 మంది మ్యాచ్ అఫీషియల్స్‌ను ప్రకటించింది. అమెరికా, వెస్టిండీస్‌లో కలిపి 9 వేదికల్లో జరిగే 55 మ్యాచ్ లకు 20 మంది అంపైర్లను ఎంపిక చేసింది. ఇందులో నలుగురు భారత్‌కు చెందిన వారు ఉన్నారు. ఇండియా నుండి రిఫరీ జవగళ్ శ్రీనాథ్‌తో పాటు, అంపైర్లు నితిన్ మేనన్, జయ రామన్ మదన్‌గోపాల్ ఈ 26 మంది అఫీషియల్స్‌లో ఉన్నారు. అలాగే ఇందులో ధర్మసేన, ఇల్లింగ్‌వర్త్, కెటిల్ బరో, మదన్ గోపాల్, నితిన్ తదితరులు అంపైర్లుగా పని చేయనున్నారు. ఇక శ్రీనాథ్, డేవిడ్ బూన్, మధుగలే తదితరులు రిఫరీలుగా వ్యవహరించనున్నారు. జూన్ 1 నుండి ప్రారంభమయ్యే ఈ వరల్డ్‌కప్ మెగాటోర్నీలో వీళ్ల ఫస్ట్‌రౌండ్స్ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేయనున్నారు.



## ఆసియా బాక్సింగ్‌లో భారత్‌కు 43 మెడల్స్ ఖాయం

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్-22, యూత్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఇండియా బాక్సర్లు పంచ్‌ల మీద పంచ్‌లతో అదరుగొడుతున్నారు. ఇప్పటి వరకూ 43 మెడల్స్ ఖాయం చేసుకున్నారు. మెన్స్ 60 కిలోల సెమీస్‌లో సీనియర్ నేషనల్ చాంపియన్ ఆకాశ్ గోర్ఖా 5-0తో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఇలసోవ్ సూయత్‌పై గెలిచి ఫైనల్స్‌లోకి అడుగుపెట్టాడు. యూత్ వరల్డ్ చాంపియన్ విశ్వనాధ్ సురేశ్ 48 కిలోల విభాగంలో ఊడా 5-2తో ఫిలిప్పీన్స్ బాక్సర్ బరికుట్రో బ్రయాన్‌ను ఓడించి టైటిల్ ఫైట్‌కు అర్హత సాధించాడు. ఇక నిఖిల్ 57 కిలోల విభాగంలోను, ప్రీత్ మాలిక్ 67 కిలో విభాగంలోను 5-2 తేడాతో వరుసగా మంగోలియాకు చెందిన డోరియాంబు గన బోల్డ్‌పై, అలాగే కిర్గిస్తాన్‌కు చెందిన అల్మాజ్ ఒర్జాబెకోవ్‌పై నెగ్గి గోల్డ్ ఫైట్‌లోకి ప్రవేశించారు.

## జూన్ 9న భారత్, పాక్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్




### న్యూయార్క్ వేదికగా తలపడనున్న జట్లు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగే ఈ మ్యాచ్‌పైనే యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ ఏడాది జూన్ 9న రెండు దేశాల క్రికెట్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇందుకు న్యూయార్క్ వేదికగా తలపడనున్నాయి. దీనికి తగినట్లుగా ఈ గ్రౌండ్‌కు మరింత ప్రత్యేకత సంతరించుకుంది. క్రికెట్ గ్రౌండ్ యొక్క ప్రామాణిక పరిమాణం మార నుంది. అయితే ఇదుకు కొన్ని సాధారణ మార్గదర్శకాలు విధిగా అమలు చేయాల్సి ఉంటుంది. భారత్, పాకిస్థాన్ జట్లు ఢీ అంటే ఢీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో న్యూయార్క్‌లోని నసావు క్రికెట్ స్టేడియంలో సాధారణం కంటే తక్కువ దూరంలో బౌండరీలు ఉండనున్నాయి. ఇందుకు అనుగుణంగా నసావు క్రికెట్ మైదానంలో ప్రస్తుతం పిచ్ పనులు జరుగుతున్నాయి. అయితే సాధారణ స్టేడియంల కంటే ఈ నసావు గ్రౌండ్‌లో బౌండరీ లైన్ చాలా దగ్గరా ఉండేలా ఏర్పాటు చేయడం విశేషం. పిచ్ నుండి నలువైపులా 65-70 మీటర్లకు కొంచెం అటు ఇటుగా బౌండరీ లైన్ ఉండేలా పగడ్బందీగా పిచ్‌ను రూపొందిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా పిచ్, దాని చుట్టు పక్కల మైదానాంతో సహా ఆట స్థలం యొక్క పరిమాణం 450 అడుగులు (137 మీటర్లు) వ్యాసం కలిగి ఉంటుంది. క్రికెట్ మైదానం పరిమాణం, కొలతలు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్దేశించిన నియమాలు, నిబంధనలు ప్రకారం ఇక్కడ పిచ్‌ను ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రధానంగా ఇక్కడ డ్రాప్ ఇన్ వికెట్ పిచ్‌లు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ రకమైన పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలిస్తాయి. దాదాపు 10 పిచ్‌లను తాజాగా ఫ్లోరిడా నుండి న్యూయార్క్‌కు 20 ట్రక్కుల ద్వారా తీసుకొచ్చారు. ఈ స్టేడియం మధ్యలో నాలుగు పిచ్‌లు ఉండేలా చూస్తు న్నారు. ఈ పిచ్‌ల పైనే భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరగనుంది. మిగిలిన 6 పిచ్‌లను స్టేడియంలోనే ప్రాక్టీస్ కోసం ఉపయో గించుకునేలా అక్కడక్కడా ఉంచనున్నారు. హగ్, పిచ్‌లన్నీ మంచి కండి షన్‌లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

స్టేడియం నిర్మాణంలో ఈ కీలక ఘట్టం పనులన్నీ ఆడిలైడ్ ఓవర్ పిచ్ క్యూరేటర్ డామైన్ హగ్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. 34 వేల సీటింగ్ కెపాసిటీతో, అంతర్జాతీయ మ్యాచ్‌లకు అనుగుణంగా ఈ స్టేడియం నిర్మాణం జరుగుతోంది. ఈ లెక్కన చూస్తే భారత్‌లోని బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం కంటే ఇది మరింత తక్కువ దూరం. దీంతో ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌లో భారీ స్కోర్లు ఖాయమనే ప్రచారం క్రికెట్ వర్గాల్లో వ్యక్త మవుతోంది.

# డిఐఎస్ స్లిప్‌లతో సులువుగా డీమ్యాట్ షేర్ల బదలీ

**ముంబై, మే 5:** డీమ్యాట్ ఖాతాలు స్టాక్‌మార్కెట్లో ట్రేడింగ్ కోసం ఉపయోగించే ఖాతా. డీమెటీరియలైజ్డ్ అకౌంట్ అని పిలువబడే ఈ ఖాతాలో షేర్లు ఎలక్ట్రానిక్ రూపంలో నిల్వ ఉంటాయి. అంతకుముందు షేర్ హోల్డర్లకు షేర్ సర్టిఫికెట్లు ఇచ్చేవారు. ఇప్పుడు వీటిని ఎలక్ట్రానిక్ రూపంలో అందిస్తున్నారు. అలాంటి వాటిని నిర్వహించడానికి డీమ్యాట్ ఖాతా ఉపయోగించ బడుతుంది. ఇప్పుడు ఆన్‌లైన్‌లో డీమ్యాట్‌ఖాతా తెరవడం చాలా సులభం. ప్రతి బ్రోకర్‌తో ప్రత్యే కంగా డీమ్యాట్ ఖాతాను తెరవాలి. అందువల్ల మనకు ఒకటి కంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలు ఉండే అవకాశం ఉంది. ఈడీమ్యాట్ ఖాతాలలో మనం అరుదుగా ఉపయోగించే ఖాతాలు కూడా ఉండ వచ్చు. ప్రతి డీమ్యాట్ ఖాతాకు క్రెడిట్ కార్డు సేవ వంటి వార్షిక రుసుము ఉంటుంది. అందువల్ల, ఒకటి కంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలు కలిగి ఉంటే ఎక్కువ వార్షిక రుసుము చెల్లించబడు తుంది. ఎక్కువగా ఉపయోగించని డీమ్యాట్ ఖాతా కోసం వార్షిక రుసుము చెల్లిం చడం అనవసరం. అటువంటి నిష్క్రియడీమ్యాట్ ఖాతాను మూసివేయవచ్చు. వాడుకలో లేని డీమ్యాట్‌ఖాతాను మూసివేయడానికి ముందు, మీ షేర్లను మరొక డీమ్యాట్ ఖాతాకు బదిలీ చేయండి.




ఇది ఆఫ్ మార్కెట్ షేర్ బదిలీ పద్ధతి ద్వారా జరుగుతుంది. మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ లేదా డిపి నుంచి డిఐఎస్ లేదా డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ అనే ఫారమ్‌ను పూరించండి. ఈ ఫారమ్‌లో మీరు షేర్లను బదిలీ చేయాలనుకుంటున్న డీమ్యాట్ ఖాతా, మీరు వాటిని బదిలీ చేయాలనుకుంటు న్న డీమ్యాట్ ఖాతా వివరాలను ఇవ్వాలి. డిపి ఐడి, ఐఎస్ఐఎన్ మొదలైన సమాచారం కూడా ఉండాలి. ఇక్కడ డిపాజిటరీ పార్టిసిపెంట్ అంటే మీకు డీమ్యాట్ ఖాతాను అందించిన షేర్ లావాదేవీల కోసం ఏజెంట్‌గా వ్యవహ రించే సంస్థ. షేర్‌ఖాన్, జెరోధా, ఏంజెల్ బ్రోకింగ్, మోతీ లాల్ ఓస్వాల్, పేటిఎం మనీ మొదలైన కంపెనీలు డిపిలు. ఈ డిఐఎస్ స్లిప్‌ను సమర్పించిన తర్వాత, డిపాజిట రీ పార్టిసిపెంట్ ఇన్‌స్టిట్యూషన్ ధృవీకరించి, మీరుపేర్కొన్న డీమ్యాట్ ఖాతాకు షేర్‌లను బదిలీ చేస్తుంది. ఈ షేర్‌బదిలీపై ఎలాంటి పన్ను లేదు. ఇంకో విషయం ఏంటం టే, మీరు షేర్లను బయటకు తరలించిన డీమ్యాట్ ఖాతాలో బ్రోకర్ లేదా డిపితో ఏదైనా బ్యాలెన్స్ ఉంటే షేర్ బదిలీ జరగదు. మీ డిపాజిటరీ పార్టిసి పెంట్ నుంచి క్లోజర్ ఫారమ్‌ను పొం దాలి. తర్వాత ఫార్మ్‌ను నింపి సమర్పించాలి. దీనిద్వారా డీమ్యాట్ ఖాతా ను మూసివేయవచ్చు. ఇక్కడ కూడా మీరు బ్రోకర్‌కు ఎలాంటి డబ్బు చెల్లించలేదని నిర్ధారిం చుకోవాలి. మీరు అందులో మీ షేర్ల న్నింటినీ రీడీమ్ చేసుకున్నా రని నిర్ధారించు కోవాలి.

## తగ్గిన దేశీయ ప్లాస్టిక్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, మే 5:** ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు ఉండడం వల్ల భారతదేశ ప్లాస్టిక్‌ఎగుమతులు క్షీణించాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, దేశ ప్లాస్టిక్ ఎగుమతులు 2023 ఆర్థిక సంవత్సరంలో 11.96 బిలియన్ డాలర్ల నుంచి 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 3.5 శాతం తగ్గి 11.55 బిలియన్ డాలర్లకు పడి పోయాయి. ప్రపంచ ఆర్థిక పరిస్థి తులు, నిర్బంధ వాణిజ్య విధానాలు, అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రభావితం చేసే భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఎగుమతులు తగ్గినట్లు సంబంధిత వర్గాలు పేర్కొ న్నాయి. కానీ ఒక్క 2024 మార్చి నెలలో ఎగుమతుల వృద్ధి గత యేడాది ఇదే నెలతో పోలిస్తే 5.6శాతం పెరిగింది. ముఖ్యంగా ఫిల్మ్‌లు, షీట్‌లు, ఎఫ్ఐబిసి, నేసిన సాక్స్, నేసిన బట్టలు, టార్పాలిన్ వంటి చాలా ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఫ్లోర్‌కవరింగ్‌లు, లెదర్‌క్లాత్, ప్లాస్టిక్ పైపులు అండ్ ఫిట్టింగ్‌లు మొదలగు ప్లాస్టిక్ ఉత్పత్తులు అధిక ఎగుమతులు హెచ్చుతగ్గులకు లోనవుతున్నప్ప టికీ, భారతదేశ ప్లాస్టిక్ పరిశ్రమ డిసెంబర్ 2023 నుంచి మార్చి 2024 వరకు ఎగుమతుల్లో గణనీ యమైన పెరుగుదలను చవిచూసిందని ప్లాస్టిక్ ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నారు.

# ఐపిఒకు టిబిఒ టెక్ లిమిటెడ్

**వాణిజ్యం**




**ముంబై, మే 5:** టిబిఒ కంపెనీ ఐపిఒ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.1,550.81 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఇందుకోసం తాజాగా ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.875-920గా నిర్ణయిం చింది. వాస్తవానికి ఈ ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం మే 8న ప్రారంభమైన మే 10న ముగుస్తుంది. ఇన్వెస్టర్ల కోసం లాట్ పరిమాణాన్ని కంపెనీ 16గా నిర్ణయించింది. ఈ లెక్కన ఎవరైనా రిటైల్ ఇన్వెస్టర్ కంపెనీ ఐపిఒలో పాల్గొని బెట్టింగ్ వేయాలనుకుంటే అందుకోసం కనీసం ఒకలాట్ కొనేందుకు రూ.14,720 వెచ్చించాల్సి ఉంటుం ది. ఐపిఒద్వారా కంపెనీ 43లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయి స్తోంది. ఇదే సమయంలో కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ కింద 1.25 కోట్ల షేర్లను కూడా విక్రయిస్తోంది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇతో పాటు బిఎస్ఇలో ఏకకాలంలో అరంగేట్రం ఒక్కొక్కటి రూ.395 ప్రీమియం వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. అంటే ఈ లెక్కన ఎవరైనా ఇన్వెస్టర్ షేర్లను పొందినట్లయితే లిస్టింగ్ రోజున కంపెనీ షేర్లు రూ.1,315 రేటుకు జాబితా అవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన లిస్టింగ్ నమోదైతే తొలిరోజే ఇన్వెస్టర్లు ఏకంగా షేరుకు 42 శాతం రాబడిని అందుకుంటారని తెలుస్తోంది. ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్ల డీమ్యాట్ ఖాతాల్లోకి షేర్లజమ మే 14న ఉంటుండగా, మే 15న మార్కెట్లో షేర్లు జాబితా అవనున్నాయి. ప్రస్తుతం కంపెనీ ప్రమోటర్లైన అంకుష్ నిజవాన్, గౌరవ్ భట్నాగర్, మనీష్ ధింగ్రా, అర్జున్ నిజవాన్ ఐపిఒకి ముందర కంపెనీలో 51.26శాతం వాటాను హోల్డ్ చేస్తున్నారు.

## సైబర్ దాడుల్లో భారత్‌కు మూడో ర్యాంకు

**న్యూఢిల్లీ, మే 5:** భారత్‌లో సైబర్ దాడులు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా యుఎస్, యుకె తర్వాత సైబర్ దాడులకు గురవుతున్న మూడో అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో దాదాపు 33 శాతంతో ఎక్కువ ప్రభావితమవుతు న్న పరిశ్రమగా నిలిచిందని ఓ నివేదిక తెలిపిం ది. ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ జీస్కే లర్ తాజా నివేదికప్రకారం, గతేడాది కాలం లో గ్లోబల్ సైబర్ దాడులు 60శాతం పెరి గాయి. 2023లో దేశీయంగా టెక్నాలజీ రంగం ఎక్కువ సైబర్‌దాడులకు గురవ గా, ఆ తర్వాత ఫైనాన్స్, బీమా రంగాలు ఎక్కువ ఇబ్బందులు ఎదు ర్కొన్నాయి. అంతేకాకుండా ఫైనాన్స్, బీమా రంగాల్లో అత్య ధిక సైబర్‌దాడి ప్రయ త్నాలు జరిగాయని, ఇది మునుపటి యేడాది తో పోలిస్తే 393 శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. దేశంలో డిజిటల్ ఫైనాన్స్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగం పెరుగుతున్న నేపథ్యం లో ఇటువంటి సైబర్ దాడి యత్నాలకు అవకాశాలు పెరుగుతున్నా యి. వీటి తర్వాత తయారీ పరిశ్రమలో సైబర్ దాడులు 2022 నుంచి 2023 నాటికి 31శాతం పెరిగాయి. ఈ రంగంలో ఏఐ టెక్నాలజీ వినియోగం వృద్ధి చెందడంతో సైబర్ నేరగాళ్లు సులభ లక్ష్యాలుగా ఎంచు కుంటున్నారని నివేదిక అభిప్రాయపడింది. నివేదిక ప్రకారం 2023లో సైబర్ స్కామ్‌లు ఎక్కువగా యుఎస్ 55.9శాతం, యుకె 5.6శాతం, ఇండియా 3.9శాతం లక్ష్యంగా ఉన్నాయి. భారత్ మొత్తం 7.9 కోట్ల సైబర్ దాడులను ఎదుర్కొన్నదని నివేదిక స్పష్టం చేసింది. వినియోగదారుల డేటాను దొంగిలించేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాలను కనుగొన్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు డిజిటల్ పర్సనల్ డేటా రక్షణ చట్టం అమలు వంటి చర్యలను భారత ప్రభుత్వం చేపడు తోందని జీస్కేలర్ ఆసియా పసిఫిక్, జపాన్ సిటిఒ తెలిపారు. ఇక అత్యధికంగా సైబర్ దాడులను ఎదుర్కొన్న వాటిలో టెలిగ్రామ్ 7.93 లక్షలతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత ఫేస్‌బుక్ 5.32లక్షలు, వాట్సాప్ 3.79 లక్షలుగా ఉన్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.